Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 36 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం 01-02-2025 పేజీలు : 12 వెల : 2/-



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9959479375


- వేతన జీవులకు వరం.. చిన్న పరిశ్రమలకు ఊతం.. రైతన్నలకు అండ
- పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
- 2025-26 వార్షిక బడ్జెట్ రూ.50,65,345 కోట్లు అని ప్రకటన
- నిర్మలా సీతారామన్ రెండో అతిచిన్న బడ్జెట్ ప్రసంగమిదే...
- పలు రికార్డులు నమోదు
- 75 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్
- 2024లో ఎన్నికలకు ముందు 56 నిమిషాల బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్
- 8 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళగా రికార్డు
- సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం రికార్డు కూడా నిర్మలా సీతారామన్దే

# నిర్మలమ్మ పద్దు.. దేశమంతా నిమ్మళం..

ఢిల్లీ : 'దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్..' అంటూ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో నేటి ఉదయం 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి మందగించినా భారత్ మెరుగైన పనితీరు కనబరిచిందని మంత్రి పేర్కొన్నారు. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ, త్వరిత, సమ్మిళిత అభివృద్ధి పెట్టుబడుల సాధన లక్ష్యంగా బడ్జెట్ ను రూపొందించామని నిర్మలా సీతారామన్ తెలిపారు. గత పదేళ్లలో సాధించిన అభివృద్ధే మాకు స్ఫూర్తిదాయకం, మార్గదర్శకమని వెల్లడించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈరోజు పార్లమెంట్లో బడ్జెట్ను ప్రవేశపెట్టారు.



నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. నిర్మలా సీతారామన్ ఈసారి కేవలం 75 నిమిషాల బడ్జెట్ ప్రసంగం మాత్రమే చేశారు. గతంలో సుదీర్ఘమైన బడ్జెట్ ప్రసంగాలు చేసిన వారి జాబితాలో నిర్మలా సీతారామన్ కూడా ఉన్నారు. కానీ ఈసారి ఒక గంటా 15 నిమిషాలు మాత్రమే బడ్జెట్ ప్రసంగం చేశారు.నిర్మలా సీతారామన్కు ఇది రెండో అతిచిన్న బడ్జెట్ ప్రసంగం. ఇంతకుముందు, 2024 లోక్ సభ ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్లో 56 నిమిషాల బడ్జెట్ ప్రసంగం చేశారు. ఇక, నేటి బడ్జెట్ ప్రసంగం ద్వారా నిర్మలా సీతారామన్ పలు రికార్డులను సొంతం చేసుకున్నారు. అత్యధికసార్లు పార్లమెంట్లో బడ్జెట్ను ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా, అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించారు. 2020లో నిర్మలా సీతారామన్ 2 గంటల 40 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేశారు. బడ్జెట్ చరిత్రలో ఇది సుదీర్ఘ ప్రసంగం.

2



## బడ్జెట్ పై కాంగ్రెస్ పెదవి విరుపు

- బడ్జెట్ పట్టాలు తప్పిందంటూ విమర్శ
- ఎన్నికల లబ్దికోసమే బీహార్ ప్యాకేజ్
- ఎపికి ఈ బడ్జెట్ తీరని అన్యాయం
- సీనియర్ నేత జైరాం రమేష్ విమర్శ

న్యూఢిల్లీ : ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్పై విపక్ష కాంగ్రెస్ పెదవి విరిచింది. నాలుగు కీలక రంగాలను అభివృద్ధికి శక్తి ఇంజిన్లుగా పేర్కొనడంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్ రైలుకు అనేక ఇంజిన్లు ఉన్నాయని.. దీంతో ఇది కాస్త పట్టాలు తప్పిందని పేర్కొన్నారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, పెట్టుబడులు, ఎగుమతులు.. అనేక నాలుగు ఇంజిన్ల గురించి ఆర్థికశాఖ మంత్రి మాట్లాడారన్నారు. అభివృద్ధికి ఇది శక్తి యంత్రాలుగా పనిచేస్తాయన్నారు. కానీ చాలా ఇంజిన్లు ఉన్న ఈ బడ్జెట్ పూర్తిగా పట్టాలు తప్పిందన్నారు. ఇక త్వరలో బీహార్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తమ ప్రయోజనాల కోసమే కేంద్రం ఆ రాష్ట్రంలో బొనాంజా ప్రకటించిందని, జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ను ఎందుకు ఇంత దారుణంగా విస్మరించారని దుయ్యబట్టారు. ఈ బడ్జెట్లో

మిగతా 2లో

## బడ్జెట్లో తెలంగాణకు మరోసారి అన్యాయం - రేవంత్ రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్ : కేంద్ర బడ్జెట్పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మేం ఏం అడిగాం.. మీరు ఇచ్చింది ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.. మరోసారి కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు..కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులు కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమావేశమయ్యారు..ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్పై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారని సమాచారం. రాష్ట్రంలో అనుసరించాల్సిన ఆర్థికపరమైన విధానాలు, పథకాల ప్రాధాన్యతపై వారు చర్చించారు. మేం అడిగింది ఒక్కటైనా ఇచ్చారా - మంత్రి

మిగతా 2లో







సత్యమేవ జయతే



# నిర్మలమ్మ పద్దు.. దేశమంతా నిమ్మళం..

నిర్మలా సీతారామన్ 2019లో 137 నిమిషాలు, 2020లో 160 నిమిషాలు, 2021లో 110 నిమిషాలు, 2022లో 93 నిమిషాలు, 2023లో 87 నిమిషాలు, 2024 మధ్యంతర బడ్జెట్ సందర్భంగా 56 నిమిషాలు, 2024 పూర్తిస్థాయి బడ్జెట్ సందర్భంగా 85 నిమిషాలు, ప్రస్తుత 2025 బడ్జెట్ సందర్భంగా 75 నిమిషాల పాటు ప్రసంగం చేశారు.దేశంలో వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టిసారించి నట్లు మంత్రి పేర్కొన్నారు. రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని 3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయంతో 7.7 కోట్ల రైతులకు ప్రయోజనం కలగనుందని చెప్పారు.

పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ప్రవేశ పెడుతున్నట్లు పేర్కొన్నారు. 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'ను దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో ప్రారంభించనున్న ట్లు తెలిపారు. ఇక ఉద్యోగులకు నిర్మల వరం ప్రకటించారు. ఆదాయపన్ను మినహాయింపును ఏకంగా రూ.12 లక్షలకు పెంచారు.. అలాగే పన్న శ్లాబ్ లను తగ్గించారు.

**బడ్జెట్‌లోని ముఖ్యంశాలు ..**

రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు
బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు
కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు
రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు
పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు
మధ్య, చిన్న పరిశ్రమలకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత
ప్రధానమంత్రి ధన్‌ధాన్య యోజన ప్రకటించిన నిర్మల
ధన్‌ధాన్య యోజనతో 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి
దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం
గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పన
పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం
కంది, మినుములు, మసూర్ పప్పు కొనుగోలుకు నిర్ణయం

**పండ్లు, కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం..**

ప్రధాన మంత్రి ధన్ ధాన్య యోజన కార్యక్రమాన్ని ప్రకటించిన నిర్మలా సీతారామన్.. దేశంలో వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం..

గోదాములు, నీటిపారుదల, రుణ సౌకర్యాల కల్పన1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి.బీహార్‌కు 3 పథకాల వరాలు.. సోలార్ సెల్స్, ఈవీ బ్యాటరీలు, విండ్ టర్బయిన్స్‌కు ఊతం.. పెట్టుబడులు మా థర్డ్ ఇంజిన్ :

ఈవీ బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం క్లీన్‌టెక్ మిషన్.

**మరో 120 రూట్లలో ఉడాన్ పథకం...**

పర్వత ప్రాంతాల్లో హెలిప్యాడ్స్ ఏర్పాటుకు చర్యలు
పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు.
రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి 22 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి.
120 కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు.
50 ప్రధాన టూరిస్ట్ డెస్టినేషన్లలో రాష్ట్రాల భాగస్వామ్యంతో సౌకర్యాలు.ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం ఎఫ్ ఇ ఐ లకు అనుమతి. ప్రీమియం మొత్తాన్ని దేశంలోనే పెట్టుబడి పెట్టే విదేశీ సంస్థలకు అనుమతిఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు.
వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు.
అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు.
కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా.
బీహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ...
బీహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్.. రూ. లక్ష కోట్లతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్. అసోంలో 12.7 లక్షల టన్నుల యూరియా ప్లాంట్.
రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు..

**బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం : నిర్మలా సీతారామన్.**

మధ్య ,చిన్న తరహా పరిశ్రమలకు ఇచ్చే రుణాలు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంపు.
స్టార్టప్‌లకు ఇచ్చే రుణాలు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంపు. ఇక గ్రామీణ ఎకానమీలో లక్షన్నర గ్రామీణ పోస్టాఫీసుల పాత్రఆరు రంగాల్లో మార్పులు తెచ్చే సంస్కరణలు.

**టాక్సేషన్, విద్యుత్, అర్బన్ డెవలప్‌మెంట్, మైనింగ్, ఫైనాన్స్, రెగ్యులేటరీ సంస్కరణలు:**

50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్.
అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు.
సంస్కరణలుఅమలు చేసేరాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు.
50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు
మూలధన వ్యయాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.1.5 లక్షల కోట్ల రుణాలు.
2028 వరకు జల్‌జీవన్ మిషన్ పొడిగింపు.



కొత్త ఆదాయపు పన్ను బిల్లు వచ్చే వారం రాబోతోంది
నగరాలకు గ్రోత్ హబ్స్‌గా మార్చేందుకు నిధులు.
రూ.25 వేల కోట్లతో మేరీటైమ్ అభివృద్ధి ఫండ్.
విద్యుత్ రంగంలో సంస్కరణలకు పెద్దపీట.
విద్యుత్ సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు.
సంస్కరణలు అమలు చేస్తే జిఎస్డిపి లో 0.5 శాతం అదనపు రుణాలు
క్లీన్ ఎనర్జీ దిశగా అణుశక్తి మిషన్.. 2047 నాటికి 100 గేగా వాట్స్ ల అణు విద్యుత్ ఉత్పాదనే లక్ష్యం.

**క్లీన్ టెక్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్‌కు ఊతం...**

ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక.
పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక..
ప్రయోగాత్మకంగా 10 జిల్లాల్లో పీఎం ధన్‌ధాన్య యోజన
కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి పెంపు. కెసిసిల ద్వారా ఇచ్చే లోన్లు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు.

**రక్షణ రంగానికి అత్యధికంగా రూ.4.91 లక్షల కోట్లు..**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎన్డీయే కూటమి సభ్యుల హర్షధ్వనాల మధ్య పార్లమెంటులో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. రూ.50,65,345 కోట్లతో రికార్డు స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈసారి రక్షణ రంగానికి రూ.4.91 లక్షల కోట్లతో అత్యధిక కేటాయింపులు చేశారు. మారుతున్న ప్రపంచ సమీకరణాలు, సరిహద్దు దేశాలతో వ్యూహాత్మక వైఖరి అవలంబించడం, సరికొత్త ఆయుధాల అభివృద్ధి, సైన్యాన్ని పటిష్టం చేయడం వంటి కారణాల రీత్యా రక్షణ రంగానికి భారీగా కేటాయింపులు చేశారు.

**కేటాయింపుల వివరాలు ఇవిగో...**

రక్షణ రంగం- రూ.4,91,732 కోట్లు
గ్రామీణాభివృద్ధి- రూ.2,66,817 కోట్లు
హెూంశాఖ- రూ.2,33,211 కోట్లు
వ్యవసాయం, అనుబంధ రంగాలు- రూ.1,71,437 కోట్లు
విద్యా రంగం- రూ.1,28,650 కోట్లు
ఆరోగ్య రంగం- రూ.98,311 కోట్లు
పట్టణాభివృద్ధి- రూ.96,777 కోట్లు
ఐటీ, టెలికాం రంగం- రూ.95,298 కోట్లు
ఇంధన రంగం- రూ.81,174 కోట్లు
పారిశ్రామిక, వాణిజ్య రంగాలు- రూ.65,553 కోట్లు
సామాజిక సంక్షేమ రంగం- రూ.60,052 కోట్లు
శాస్త్ర సాంకేతిక రంగం- రూ.55,679 కోట్లు

దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. లోక్‌సభలో ఎనిమిదోసారి కేంద్ర బడ్జెట్ 2025-26ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు.

ఈ సందర్భంగా ఆమె ప్రసంగించారు. దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్ అని బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు.

పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇలకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు.

మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్‌కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు.

**వాటి ధరలు పెరిగితే.. వీటి ధరలు తగ్గుతాయి**

ఈ బడ్జెట్ లో కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ప్రభుత్వం ప్రకటించిన పన్ను మినహాయింపులు అలాగే ఎగుమతి, దిగుమతులపై సుంకాల మార్పులు పలు వస్తువుల ధరలను ప్రభావితం చేస్తాయి. ఈ నేపథ్యంలో పలు వస్తువుల ధరలు పెరుగుతాయి. మరికొన్ని వాటి ధరలు తగ్గుతాయి.

**ధరలు తగ్గేవి:**

క్యాన్సర్, అరుదైన వ్యాధుల మందులు
ప్రాణాలను రక్షించే మందులు
ఫ్రోజెన్ చేపలు
ఎలక్ట్రిక్ వాహనాలు
చేపల పేస్ట్
లెదర్ ఉత్పత్తులు
క్యారియర్-గ్రేడ్ ఈథర్నెట్ స్విచ్‌లు
12 కీలకమైన ఖనిజాలు
ఓపెన్ సెల్
భారతదేశంలో తయారైన దుస్తులు
మొబైల్ ఫోన్లు
తోలు వస్తువులు
వైద్య పరికరాలు
ఎల్‌సీడీ, ఎల్ఈడీ టీవీలు

**ధరలు పెరిగేవి..**

ఫ్లాట్ ప్యానెల్ డిస్ ప్లే
సిగరెట్లు

# తొక్కిసలాట జరగలేదు.. మహా కుంభమేళాలో ప్రమాదానికి కారణం ఇదే..



పవిత్ర సంగమం ఘాట్ దగ్గర విపరీతమైన రద్దీతో క్యూలైన్‌లో ఒక్కసారిగా తోపులాట జరిగింది. బారికేడ్ విరగడంతో పక్కనే నిద్రిస్తున్నవారిపై జనం పడిపోవడంతో అపశృతి చోటుచేసుకుంది. ఈ తొక్కిసలాట, హాహాకారాలతో మహాకుంభమేళాలో భయానక పరిస్థితులు ఏర్పడ్డాయి. సెక్టార్-4లో అర్థరాత్రి ఒంటి గంట 30 నిమిషాలకు తొక్కిసలాట జరిగింది.

మౌని అమావాస్య సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న మహాకుంభ్‌లో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో 20 మందికి పైగా మరణించారు. ప్రమాదంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. మరోవైపు సీఎం యోగి ఆదిత్యనాథ్ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నారు. అయితే వీటన్నింటి మధ్య కుంభమేళా ఎస్ఎస్పీ రాజేష్ ద్వివేది షాకింగ్ స్టేట్‌మెంట్ వెలుగులోకి వచ్చింది. తొక్కిసలాట జరగలేదని ఆయన చెప్పారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో కొందరు భక్తులు గాయపడ్డారని, ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందన్నారు. ఎలాంటి తొక్కిసలాట జరగలేదని రాజేష్ ద్వివేది తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో కొందరు భక్తుల మధ్య తోపులాట జరిగి గాయపడ్డారన్నారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందన్నారు. ఎలాంటి పుకార్లను పట్టించుకోవద్దన్న ఆయన, ఇంకా అనేక ఘాట్‌లను అభివృద్ధి చేశామని, ఆ ఘాట్‌లలో ప్రజలు సులువుగా స్నానాలు చేస్తున్నారన్నారు. ప్రాణనష్టం లేదా గాయపడిన వారి సంఖ్య ప్రస్తుతానికి లేదన్నారు.

అదే సమయంలో మహాకుంభ్ డీఐజీ వైభవ్ కృష్ణ మాట్లాడుతూ.. 10 కోట్ల మందికి పైగా భక్తులు పుణ్య స్నానానికి ఒక్కసారిగా రావడం వల్లే ప్రమాదం జరిగిందని తెలిపారు. అఘోరాల సాంప్రదాయ ఊరేగింపులకు పోలీసులు, అధికారులు సహాయం అందిస్తుందన్నారని ఆయన అన్నారు. పరిస్థితి అదుపులో ఉందన్న ఆయన, ఈరోజు ఉదయం జరిగిన ఘటనకు గల కారణాలపై విచారణ జరుపుతున్నామన్నారు. ఇదిలావుంటే మౌని అమావాస్య సందర్భంగా దాదాపు 10 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారనే అంచనాతో ఇలా జరిగింది.

ఈ ఘటన తర్వాత ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లక్నోలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. బారికేడ్లు దాటే ప్రయత్నంలో కొందరు భక్తులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. రాజధాని లక్నోలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) ఇతర సీనియర్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

భక్తులు తెల్లవారుజాము నుంచే స్నానాలు చేసేందుకు వీలుగా ఇక్కడ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని ఆదిత్యనాథ్ తెలిపారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉందని ఆయన చెప్పారు. రాత్రి ఒంటి గంట నుంచి రెండు గంటల మధ్య అమృత స్నానానికి బారికేడ్లు ఏర్పాటు చేసిన బారికేడ్లపై నుంచి దూకి కొందరు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేశారు. వీరిలో కొంతమంది భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రకారం, మౌని అమావాస్యకు ఎనిమిది నుండి 10 కోట్ల మంది భక్తులు స్నానాలు చేసే అవకాశం ఉంది. అమృత్ స్నాన్ అనేది మహా కుంభమేళాలో అత్యంత పవిత్రమైనది. అతి పెద్ద స్నానోత్సవం, ఇందులో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు త్రివేణి సంగమంలో స్నానం చేయడానికి వస్తారు. అమృత్ స్నాన్ ప్రధాన ఆకర్షణ వివిధ అఘోరాలకు చెందిన సాధువులు స్నానం అచరిస్తారు.

# బడ్జెట్ పై కాంగ్రెస్ పెదవి విరుపు

ఏపీకి ఒక్క పైసా కేటాయించకపోవడం ఏమిటని నిలదీశారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ హయాంలో అంతర్జాతీయ కంపెనీలు కోరుకున్న 2010 నాటి న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌ను నాడు అరుణ్ జైట్లీ సూచనల మేరకు బీజేపీ దెబ్బతీసిందని మరో పోస్టులో జైరాం రమేశ్ అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను బుజ్జగించడానికి.. తాజాగా ఆర్థిక మంత్రి డ్యూటీ చట్టాన్ని సవరించనున్నట్లు ప్రకటించారని ఆరోపించారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి అన్యాయం - రేవంత్ రెడ్డి ఆగ్రహం

దుద్దిళ్ల .. దేశ జీడీపీలో ఎక్కువ భాగం తెలంగాణదే అయినప్పటికీ, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన నిధుల వాటా తప్పనిసరిగా రావాలని ఆయన అన్నారు. పక్క రాష్ట్రానికి, ఇతర రాష్ట్రాలకు నిధులు ఎందుకు ఇచ్చారనే ఆలోచన తెలంగాణ ప్రజల్లో కలగకుండా ఉండాలంటే, ఇక్కడి బీజేపీ నాయకులు నిధులు తీసుకురావాలని ఆయన అన్నారు.

**ఇంత అన్యాయమా.. మంత్రి కొండా సురేఖ**

2025-26 కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ మంత్రి కొండా సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆమె ఆవేదన చెందారు. కేంద్ర బడ్జెట్ తీవ్ర నిరాశకు గురిచేసిందని అన్నారు. దేశంలోని చిన్న రాష్ట్రమైన తెలంగాణకు నిర్మలా సీతారామన్ తగినన్ని నిధులు కేటాయించకపోవడం బాధాకరమని, ఈ విషయంలో మాట్లాడటానికి తనకు మాటలు కూడా రావడం లేదని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల అభ్యర్థనలను కేంద్రం పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రం విస్మరించిందని విమర్శించారు.

**తెలుగింటి కోడలు అయినా...**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని, రాజకీయంగా రాష్ట్రాన్ని దెబ్బతీయాలని చూస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడుతూ, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించింది శూన్యమన్నారు. తెలుగు కోడలు అయి ఉండి కూడా నిర్మలా సీతారామన్ తెలంగాణపై అభిమానం చూపించలేకపోయారని విమర్శించారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రంలో రాజకీయ లబ్ధి కోసం భారీగా కేటాయింపులు చేశారని ఆరోపించారు. తెలంగాణ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇతర బీజేపీ నేతలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు కేంద్రమంత్రులను, ప్రధానమంత్రిని కలిసి తెలంగాణకు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన అన్నారు. తెలంగాణకు అవసరమైన అంశాల్లో కేంద్రం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# కుంభమేళాకు హాజరైన 77 దేశాల దౌత్యవేత్తలు




**ప్రయాగ్‌రాజ్ :** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాకు 77 దేశాల దౌత్యవేత్తలు హాజరై త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రష్యా, ఉక్రెయిన్, అమెరికా, జపాన్, జర్మనీ, నెదర్లాండ్ , కామెరూన్, కెనడా, స్విట్జర్లాండ్, స్వీడన్, పోలాండ్, బొలీవీయా, తదితర 77 దేశాల దౌత్యవేత్తలు తొలిసారి ఇక్కడికి వచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కుంభమేళాను సందర్శించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆయనకు స్వాగతం పలికారు. లిథువేనియా రాయబారి డయానా మికెవిసీన్ మాట్లాడుతూ తనకు భారత్‌తో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉందని అన్నారు. అయితే కుంభమేళాలకు వెళ్లే అవకాశం ఎప్పుడూ రాలేదని , ఇప్పుడు ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. నేపాల్ రాయబారి మాట్లాడుతూ కుంభమేళా కేవలం మతపరమైన కార్యక్రమం మాత్రమే కాదని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని అన్నారు. దక్షిణాఫ్రికా హైకమిషనర్ అనిల్ సూక్లాల్ మాట్లాడుతూ కుంభమేళాలో తాము పాల్గొనడానికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అనుమతిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది తనకు జీవితాంతం గుర్తుండి పోతుందని ఆనందం వ్యక్తం చేశారు. కేవలం హిందువులే కాకుండా ప్రపంచ దేశాల ప్రజలు ఇందులో పాల్గొనడం భారత సంస్కృతి గొప్పదనాన్ని తెలియజేస్తుందన్నారు. తొక్కిసలాట సంఘటనతో అప్రమత్తమైన యోగి సర్కారు , భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు పలు చర్యలు చేపట్టింది. కుంభ్ ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా ప్రకటించింది. వీవీఐపీ, స్పెషల్ పాస్‌లను కూడా రద్దు చేస్తున్నట్టు ఆదేశాలు జారీ చేసింది.

# దేశ గతిని మార్చే బడ్జెట్ - కేంద్ర మంత్రి బండి సంజయ్



**న్యూఢిల్లీ :** దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవనుందని తెలిపారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని వెల్లడించారు.

**ప్రధాని, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు...**

2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేశారన్నారు. పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది అని అన్నారు. ఇది సంక్షేమ బడ్జెట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ అని కొనియాడారు. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జెట్‌పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

**ఉపాధి అవకాశాలు మరింత మెరుగు..**

ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్‌లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామమన్నారు. ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచడంతో పాటు స్టార్టప్‌లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్‌లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోందన్నారు. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందన్నారు.

# రక్తదానం చేసిన దామర్ గిద్ద ముద్దుబిడ్డ పట్లోళ వెంకట్ రెడ్డి

## అన్ని దానాల కన్న రక్తదానం మిన్న



**సత్యమేవ జయతే నగల్గిద్ద** చిదం శ్రీకాంత్ కార్ లో బీదర్ నుండి జహీరాబాద్ వెళుతుండగా మార్గమర్గ రోడ్డు మధ్యలో యాక్సిడెంట్ కావడంతో తలకు తీవ్రగాయమై సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ చికిత్స పొందుతున్నారు.శ్రీకాంత్ కు రక్తం అవసరమని డాక్టర్ సూచించడంతో సామాజిక సేవ కార్యకర్త ఓం ప్రకాష్ రక్తం అవసరమని నేను సైతం గ్రూప్ లో పెట్టినారు దానిని చూసి స్పందించి వెను వెంటనే పట్లోళ వెంకట్ రెడ్డి రక్తదానం చేసినారు.శిరచుక్క రక్తదానం చేసి ఆపద్బాంధవుడిగా ఆపదలోవున్న ఓ నిండు ప్రాణాన్ని బ్రతికించవచ్చు అన్నారురక్తదానం చేసిన పట్లోళ వెంకట్ రెడ్డి కి సామాజిక సేవ కార్యకర్త ఓం ప్రకాష్ వందనాలు తెలియ చేసినారు.రక్తదానం చేసి ఓ నిండు ప్రాణాన్ని కాపాడిన పట్లోళ వెంకట్ రెడ్డి కి దామర్ గిద్ద గ్రామస్తులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు

## తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో సంగారెడ్డి జిల్లా నుండి" తైక్వాండ "లో సిల్వర్ మేడల్ సాధించిన ఐ. టీ. కోర్ టీం " గంగేరి సంతోష్ కుమార్"





**సత్యమేవ జయతే - సంగారెడ్డి బ్యూరో** :తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్ 2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు కరీంనగర్ లో నిర్వహించిన పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో సంగారెడ్డి జిల్లా ఐ.టి. కోర్ గంగేరి సంతోష్ కుమార్ తైక్వావండో లో సిల్వర్ మేడల్ సాధించి ప్రతిభ చాటిండు..సిల్వర్ మేడల్ సాధించిన గంగేరి సంతోష్ కుమార్ కు కోచ్ ప్రశంస పత్రం సిల్వర్ మేడల్ అందజేసి అభినందించారు.. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## నియంత పాలనకు నిదర్శనం : ఆర్ఎస్పీ



**సత్యమేవ జయతే - వికారాబాద్** వికారాబాద్ : వికారాబాద్ జిల్లా పరిగి దాస్యా నాయక్తండాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేదర్ విగ్రహావిషరణ కార్యక్రమానికి మైక్ పర్మిషన్ నిరాకరించడం దారుణమని ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ మండిపడ్డారు. ఇది ఉగాండాలో నియంత 'ఈదీ అమీన్' పాలనను గుర్తుకు తెస్తున్నదని ఎక్స్వేదికగా విమర్శించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 భావ ప్రకటన స్వేచ్ఛను ప్రతీ పౌరునికి ఇచ్చిందన్న కనీస అవగాహన లేని అజ్ఞానుల చేతిలో తెలంగాణ బందీ కావడం దురదృష్టమని పేర్కొన్నారు.

- కాంగ్రెస్ అడ్డంకులు దారుణం: బాల్క సుమన్ :

కేటీఆర్ హాజరయ్యే అంబేదర్ విగ్రహావిషరణ కార్యక్రమంలో మైక్కు అనుమతి నిరాకరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడం దారుణమని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. 'ప్రజాపాలన అని ఊదరగొట్టే కాంగ్రెస్ ప్రభుత్వం.. హైదరాబాద్లోని అత్యంత ఎత్తైన అంబేదర్ విగ్రహ నిర్వహణలో వివక్ష చూపుతున్నది. పరిగిలో అంబేదర్ విగ్రహావిష్కరణలో అడ్డంకులు సృష్టిస్తున్నది' అని ఎక్స్ వేదికగా విమర్శించారు.

# యూనియన్ బడ్జెట్ 2025 మూడేళ్లలో అన్ని జిల్లా ఆసుపత్రుల్లో.. డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు

**సత్యమేవ జయతే - న్యూ ఢిల్లీ** న్యూ ఢిల్లీ : దేశవ్యాప్తంగా క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతున్నది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో క్యాన్సర్పై ప్రత్యేకంగా దృష్టిసారించింది. రాబోయే మూడేళ్లలో అన్ని జిల్లా ఆసుపత్రులలో డే కేర్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.2025-26లో 200 డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. కాగా, కేంద్ర బడ్జెట్లో 36 రకాల ఔషధాలపై వంద శాతం పన్ను మినహాయింపునిచ్చారు. దాంతో రోగులపై ఆర్థిక భారం తగ్గనున్నది. అత్యవసరమైన చికిత్సల ఖర్చును తగ్గించే లక్ష్యంతో 36 రకాల ఔషధాలపై వంద శాతం కస్టమ్ డ్యూటీ మినహాయింపును ఇస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ కస్టమ్ డ్యూటీ మినహాయింపుతో క్యాన్సర్ రోగులకు అధిక ప్రయోజనం కలుగుతుందని అన్నారు.

మరోవైపు గత ఏడాది ఫిబ్రవరిలో కూడా ప్రభుత్వం మూడు రకాల క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీని రద్దు చేసింది. జీఎస్టీ రద్దయిన ఔషధాల్లో ఉన్నాయి. తాజాగా 36 రకాల ఔషధాలపై వంద శాతం కస్టమ్ డ్యూటీ మినహాయింపుతోపాటు మరో ఆరు రకాల వ్యాధులకు సంబంధించిన ఔషధాలపై రాయితీ కల్పిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వీటిలో క్యాన్సర్ వ్యాధి చికిత్సకు వినియోగించే ఔషధాలు, అరుదైన వ్యాధులకు అవసరమయ్యే ఔషధాలు, తీవ్ర అనారోగ్యాలకు సంబంధించిన ఔషధాలు ఁ.

కొత్త ఉడాన్ పథకం.. 4 కోట్ల మందికి విమాన ప్రయాణం.. ఫలితానిచ్చేనా..?



తాజా బడ్జెట్లో కేంద్ర మంత్రి నిర్మల కొత్త ఉడాన్ పథకం ప్రకటించారు. మరో 120 రూట్లలో విమాన ప్రయాణాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. వచ్చే 10 ఏళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణం సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. బీహార్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్టులు ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా విమానమెక్కాలనుకుంటారు. ఆకాశ మార్గాన విహరించాలని కోరుకుంటారు. అయితే ఈ సంకల్పంతో ప్రారంభించిందే ఉడాన్ పథకం. 2016లోనే ఈ పథకాన్ని ప్రారంభించింది కేంద్రం. ఆర్భాటంతో ప్రారంభించిన ఈ పథకం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఉడాన్ పథకం అమలు.. ఆశించిన స్థాయిలో లేదంటూ కేంద్ర ప్రభుత్వానికి కాగ్ అక్షింతలేసింది కూడా. ఈ మేరకు గతేడాది ఓ నివేదిక విడుదల చేసింది. ఈ పథకం కింద అనుకున్న లక్ష్యం ప్రకారం సగం కంటే ఎక్కువ మార్గాలలో కూడా విమాన సర్వీసులు నడిపించలేకపోయారని తప్పుబట్టింది.774 రూట్లలో విమాన సర్వీసులు నడిపించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నది. కానీ అందులో 48 శాతం రూట్లలో (371 రూట్లలో) మాత్రమే విమాన సేవలు అందించగలిగారని, 52 శాతం రూట్లలో (403 మార్గాలలో) విమాన సేవలు అందించలేకపోయినట్టు కాగ్ (కంట్రోలర్ ఆడిటర్ జనరల్) తన నివేదికలో పేర్కొంది. విమానాల్లో ప్రయాణించేవారి సంఖ్య 10రెట్లు పెరిగినా, ఆ స్థాయిలో విమాన సేవలు మాత్రం పెరగలేదని మొట్టికాయలేసింది. ప్రజల నుంచి ఈ పథకానికి సానుకూలంగా స్పందన వచ్చినప్పటికీ లక్ష్యాలను సాధించటంలో విఫలమయ్యారన్నది. ఈ పథకం మెరుగుపర్చడానికి, మరిన్ని విమాన సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కాగ్ ఈ సందర్భంగా 16 సిఫార్సులను కూడా చేసింది. సామాన్యులకు తక్కువ చార్జీకే సురక్షిత, వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి తెచ్చిన ఉడాన్ స్కీం మంచిదే అయినా.. దీని అమలు తీరును మెరుగు పర్చాలని కేంద్రానికి కాగ్ హితవు తెలిపింది. ఈ నేపథ్యంతో ఇప్పుడు మరోసారి బడ్జెట్లో ఉడాన్ ప్రస్తావన తెచ్చింది కేంద్రం. ఇదైనా ఫలితాన్నిస్తుందో లేదో చూడాలి.

# కాంగ్రెస్‌లో కుంపటి.. ఒక మంత్రి వసూళ్ల దందాపై ఎమ్మెల్యేల తిరుగుబాటు

## కాంగ్రెస్‌లో కుంపటి.. ఒక మంత్రి వసూళ్ల దందాపై ఎమ్మెల్యేల తిరుగుబాటు

- 10 మంది ఎమ్మెల్యేల రహస్య సమావేశం
- ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నట్టు సమాచారం
- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సీక్రెట్ డిన్నర్ భేటీపై సర్వత్రా అనుమానాలు
- సొంత ప్రభుత్వ పనితీరుపై ఎమ్మెల్యేల అసంతృప్తి
- కొందరు మంత్రుల వ్యవహారశైలిపైనా ఆగ్రహం
- పోరాటంలో ఇతర అసంతృప్త ఎమ్మెల్యేలను కూడా కలుపుకొని ముందుకెళ్లాలని నిర్ణయం



**సత్యమేవ జయతే - హైదరాబాద్** - ఎమ్మెల్యేల భేటీ వెనుక ఓ కీలక నేత ప్రోద్బలం?

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన పూర్తయిన నేపథ్యంలో తమ రాజకీయ భవిష్యత్తు మీద ప్రధానంగా అసంతృప్త ఎమ్మెల్యేలు చర్చించినట్టు తెలిసింది.

తెలంగాణలో పలువురు కాంగ్రెస్ అసంతృప్త ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశమైనట్టు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. పక్కా పథకం ప్రకారం.. శుక్రవారం రాత్రి హైదరాబాద్ నగర శివారులోని ఒక యువ ఎమ్మెల్యేకు చెందిన ఫాంహౌస్‌లో జరిగిన సీక్రెట్ డిన్నర్‌లో వీరంతా కలిసినట్టు తెలుస్తున్నది. ఉమ్మడి నల్లగొండ, పాలమూరు జిల్లాలకు చెందిన పది మంది ఎమ్మెల్యేలు ఈ భేటీకి హాజరైనట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.త్వరలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ భేటీ జరగడం రాజకీయ వర్గాల దృష్టిని ఆకర్షించింది. ఇంతటి కీలక సమయంలో జరిగిన ఈ భేటీ వెనుక కాంగ్రెస్ పార్టీకే చెందిన ఒక కీలక నేత ప్రోద్బలం ఉండవచ్చుననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన పూర్తయిన నేపథ్యంలో తమ రాజకీయ భవిష్యత్తు మీద ప్రధానంగా అసంతృప్త ఎమ్మెల్యేలు చర్చించినట్టు తెలిసింది. అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందడం లేదని, ఎమ్మెల్యేల వ్యాపార లావాదేవీల్లోనూ ముఖ్యనేత సోదరులతోపాటు కీలక మంత్రులు వాటాల కోసం వేధిస్తున్నారని, కాంట్రాక్టు బిల్లుల చెల్లింపుల్లో 14% కమీషన్లు లేకుండా ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదనే అంశాలు ఎమ్మెల్యేల మధ్య చర్చకు వచ్చినట్టు తెలిసింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అసంతృప్త ఎమ్మెల్యేలు అనుసరించాల్సిన వ్యూహం మీద కూడా చర్చించినట్టు సమాచారం. ఇటీవల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తన వద్దకు వచ్చిన ఎమ్మెల్యేలను ఉద్దేశించి 25 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని, రిపోర్టులు తమ వద్ద ఉన్నాయని సీఎం రేవంత్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఒక వర్గం ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని సమాచారం. వారితో సాన్నిహిత్యం ఉన్న ఎమ్మెల్యేలు వీలును బట్టి వారిని కలుస్తూ అభిప్రాయాలు తీసుకోవాలని, కలిసి వచ్చే వారిని కలుపుకొని పోవాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్టు తెలిసింది.

40% వాటాలు,14% కమీషన్లు

ఇటీవల ప్రైమ్ ప్రాంతంలో ఉన్న భూ వివాదం కేసు విషయంలో రికార్డుల పరమైన పరిష్కారాల కోసం నంబర్-2గా చెప్పుకుంటున్న దక్షిణ తెలంగాణ ప్రాంతానికి చెందిన మంత్రిని కలవగా, సద రు మంత్రి 40% వాటా అడిగారని ఒక ఎమ్మెల్యే వాపోయినట్టు తెలిసింది. తాను ఇవ్వడానికి నిరాకరించడంతో ఇంత భూమిని నువ్వొక్కనివే ఏం చేసుకుంటావంటూ ఎదురు ప్రశ్నించారని, ఆ మంత్రి తమ వ్యాపార లావాదేవీల్లో కూడా 40% వాటా అడుగుతున్నారనే విషయాన్ని ముఖ్యనేత దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన కూడా ఎంతోకొంత చూసి ఇవ్వుపోరాదా? అని చెప్పారంటూ ఆ ఎమ్మె ల్యే తన అనుభవాన్ని సహచరులకు వివరించినట్టు తెలిసింది. మరో మంత్రి అయితే ఎమ్మెల్యే అని కూడా చూడకుండా కమీషన్లు వసూలు చేస్తున్నారని, తాము సిఫారసు చేసిన కాంట్రాక్టు బిల్లులకు కూడా 14% కమీషన్ తీసుకుంటున్నారని చర్చించినట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌లో నిర్వహించిన ఆన్‌లైన్ పోలింగ్‌లో తెలంగాణ ప్రజలు కేసీఆర్ పాలననే తిరిగి కోరుకోవడం, ఆ మరుసటి దినమే పది మంది అసంతృప్త కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భేటీ కావడం వంటి పరిణామాలు ఎటువైపు దారితీస్తాయోనన్న ఆసక్తి సర్వత్రా నెలకొన్నది.

వెంటాడిన నిఘా వర్గాలు

దక్షిణ తెలంగాణకు చెందిన 14 మంది ఎమ్మెల్యేలు భేటీ కావాలని మూడు రోజుల కిందటే నిర్ణయించుకున్నారని, హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో వారి సమావేశం కావొచ్చునని ఇంటెలిజెన్స్ వర్గాలకు ఉప్పందినట్టు విశ్వసనీయంగా తె లిసింది. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెంది న ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ పనితీరు మీద స్వరం పెంచి మాట్లాడుతున్నట్టు నిఘా వర్గాలు గుర్తించాయని సమాచారం. దీంతో హైరానా పడ్డ ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారి ఒకరు నిఘా పెట్టినట్టు తెలిసింది. భేటీ కాబోయే అసంతృప్త ఎమ్మెల్యేలను గుర్తించి, వారి ని బుజ్జగించే ప్రయత్నాలు కూడా చేసినట్టు తెలిసింది. నిఘా వర్గాలకు విషయం తెలియడంతో నలుగురు ఎమ్మెల్యేలు వెనుకడుగు వేసినట్టు స మాచారం. మిగిలిన పది మంది ఎమ్మెల్యేలు మాత్రం భేటీ వేదికను హోటల్‌లో కాకుండా పారిశ్రామికవేత్త, యువ ఎమ్మెల్యే ఫాంహౌజ్‌కు మార్చినట్టు తెలిసింది.

# రేవంత్ రెడ్డి 420 రోజుల పాలనపై రెఫరెండం ఏంటి.. సెల్ఫ్‌గోల్ పోలింగ్‌పై సీఎం సీరియస్

## రేవంత్ రెడ్డి 420 రోజుల పాలనపై రెఫరెండం ఏంటి.. సెల్ఫ్‌గోల్ పోలింగ్‌పై సీఎం సీరియస్

**సత్యమేవ జయతే - హైదరాబాద్**హైదరాబాద్ : కాంగ్రెస్ నిర్వహించిన ఆన్‌లైన్ పోలింగ్‌పై సీఎం రేవంత్ సీరియస్ అయినట్టు తెలిసింది. సోషల్ మీడియాలో బలహీనంగా ఉన్నామని తెలిసినా కూడా ఏ ధైర్యంతో ఆన్‌లైన్ పోలింగ్ నిర్వహించారని ఆయన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. కాంగ్రెస్ నిర్వహించిన ఆన్‌లైన్ పోలింగ్‌పై సీఎం రేవంత్ సీరియస్ అయినట్టు తెలిసింది. సోషల్ మీడియాలో బలహీనంగా ఉన్నామని తెలిసినా కూడా ఏ ధైర్యంతో ఆన్‌లైన్ పోలింగ్ నిర్వహించారని ఆయన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. తాను ఏడాది కాలంగా పడిన కష్టాన్ని ఒక్క రోజులో గంగపాలు చేశారని, అసలు ఈ పోల్ ఇప్పుడు అవసరమా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసినట్టు తెలిసింది. కనీస ఆలోచన లేకుండా చేసిన పనికి దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం పరువు పోయిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేసినట్టు గాంధీభవన్ వర్గాలు పేర్కొన్నాయి. ప్రజల వద్దకు పాలన కావాలా..? ఫాంహౌజ్ పాలన కావాలా..? అంటూ కాంగ్రెస్ అధికారిక హ్యాండిల్ ఐఎన్‌సీ తెలంగాణలో నిర్వహించిన 24 గంటల ఆన్‌లైన్ పోల్ సెల్ఫ్‌గోల్ అయిన విషయం తెలిసిందే. ఈ పోలింగ్‌లో పాల్గొన్న 67 శాతం మంది తమకు కేసీఆర్ పాలనే మళ్లీ కావాలని తెలిపారు.

**పార్టీ నడిపే తీరు ఇదేనా: రేవంత్ ఫైర్**



సీఎం రేవంత్‌రెడ్డి మన్నె సతీశ్‌కు ఫోన్ చేసి.. తమది 420 పాలన అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయని, అటువంటి ఆరోపణల ట్రాప్‌లో మీరు (సోషల్ మీడియా విభాగం) పడిపోయి ఏకంగా పోలింగ్ నిర్వహించటం ఏమిటని మండిపడ్డట్టు తెలిసింది. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు కూడా ఫోన్ చేసి ఇదేనా మీరు పార్టీని నడిపే తీరు అని, పార్టీ అనుబంధ విభాగాల్లో ఏం జరుగుతున్నదో చూసుకోరా? అని నిలదీసినట్టు తెలిసింది .ఈ నేపథ్యంలోనే మీడియా ముందుకు వచ్చిన మన్నె సతీశ్ ఆన్‌లైన్ పోలింగ్ మీద వివరణ ఇచ్చారు. ప్రజల వద్దకు పాలన కావాలా..? ఫాంహౌజ్ పాలన కావాలా..? అని చాలా క్లుప్తంగా పోల్ పెట్టామని, ఇది పార్టీ గురించో.. ఏ నాయకుడి గురించో పెట్టలేదని.. వివరణ ఇచ్చారు.

# ఉస్మానియా దవాఖాన ఇక్కడొద్దు.. గోషామహల్ వాసుల

### ఉస్మానియా దవాఖాన ఇక్కడొద్దు.. గోషామహల్ వాసుల ఆందోళన

### - ఇప్పుడున్న చోటే నిర్మించాలని డిమాండ్

### - పోలీసుల బందోబస్తు నడుమ ఉస్మానియా దవాఖాన భవనానికి సీఎం భూమిపూజ



**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : ఉస్మానియా దవాఖాన కొత్త భవన నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో భూమిపూజ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉస్మానియా దవాఖానను గోషామహల్ పోలీస్ స్టేడియంలో నిర్మించవద్దని ఆ ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు. గోషామహల్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేస్తున్న స్థానికులను అరెస్టు చేస్తున్న పోలీసులు. ఉస్మానియా దవాఖానను గోషామహల్ పోలీస్ స్టేడియంలో నిర్మించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఆ ప్రాంత వాసులు వ్యతిరేకిస్తున్నారు. పాతబస్తీలో భౌగోళికంగా ఇరుకుగా ఉండే ప్రాంతంలో భారీ దవాఖాన నిర్మించడం వల్ల ప్రజాజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని చెప్తున్నారు. ప్రస్తుతం ఉస్మానియా దవాఖాన ఆవరణలోనే విశాలమైన స్థలం ఉన్నదని, అక్కడే కొత్త భవనాలను నిర్మించాలని కోరుతున్నారు. ఇండ్ల మధ్యలో 2000 వేల పడకల దవాఖాన ఏర్పాటు చేస్తే వాహనాల రాకపోకలు, రద్దీ ఎక్కువవుతుందని వివరిస్తున్నారు.

- ఆందోళనలు.. అరెస్టులు

ఉస్మానియా దవాఖాన శంకుస్థాపన సందర్భంగా గోషామహల్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానికులు ఆందోళనకు దిగారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. స్టేడియం ఎదుట బీఆర్ఎస్ నియోజకవర్గ నేతలు ఆనంద్‌కుమార్‌గౌడ్, ఆశిష్‌కుమార్‌యాదవ్, సురేశ్‌ముదిరాజ్, కార్పొరేటర్ లాల్‌సింగ్ నిరసన తెలిపారు. దవాఖాన ఏర్పాటుకు మద్దతు తెలిపేందుకు వచ్చిన సీపీఎం నేతలను కూడా పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. మద్దతు తెలిపేందుకు వచ్చామని చెప్పినా వినిపించుకోలేదు. కాంగ్రెస్ నేతలు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు కట్టడి చేశారు. రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ పోలీసులకు నచ్చజెప్పి వారిని లోపలికి తీసుకెళ్లారు. ఆఖరికి శంకుస్థాపనలో పాల్గొనేందుకు వచ్చిన దవాఖాన సిబ్బందిని కూడా పోలీసులు అడ్డుకున్నారు. ఎంట్రీ పాస్‌లు చూపించినా పట్టించుకోలేదు. ఇలా అడుగడుగునా పోలీసులు స్టేడియంను దిగ్బంధించగా సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసి వెళ్లారు.

## అదృష్టం వరిస్తే లక్ష రూపాయలకే కోటి రూపాయల ఇల్లు మీ సొంతం

### లక్ష కట్టు - కోటి రూపాయల ఇల్లు పట్టు

### ప్రస్తుతం ఖమ్మంలో వినిపిస్తున్న హాట్ టాపిక్ ఇదే...





**సత్యమేవ జయతే- ఖమ్మం**ఓ సామాన్యుడు కోటి రూపాయల ఇల్లు కొనుగోలు చేయడం అనేది దాదాపు అసాధ్యం.అటువంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్నారు ఖమ్మం లో ఉన్న శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు.కేవలం లక్ష కే ఆ అదృష్టం వరించనుంది.లాటరీ పద్ధతిలో లక్ష కట్టిన వారికి కోటి రూపాయల ఇల్లు సొంతం కాబోతుంది. ఇంతటి సువర్ణ అవకాశాన్ని అందించబోతోంది శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్.రియల్ ఎస్టేట్ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్.డాక్టర్ కుంచపు రాంబాబు గారి ఆలోచనలో నుంచి జాలువారిన ఈ నినాదంతో ఎంతోమంది సామాన్యులకు కోటీ రూపాయల %+%o1 ఇల్లు సొంతం కానుంది.అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను ప్రతి సామాన్యుడు తన కలల భవనము ను సొంతం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశాడు.దానికి కేవలం లక్ష రూపాయలతో కూపన్ కొనడం మాత్రమే.ఇంటి నిర్మాణం జరిగిన ప్రాంతంలో ఉన్న రేటును బట్టి కోటి రూపాయల ఇంటికి లక్ష రూపాయలతో కూపన్ కొని 100 కూపన్ లు కాగానే లైవ్ లో ప్రజలు,ప్రముఖుల సమక్షంలో లాటరీ పద్ధతుల్లో గెలిచిన వారికి సన్మానం చేసి మరీ ఆ కలల ఇంటిని బహూకరిస్తామని తెలిపారు.వినియోగదారుల విజ్ఞప్తుల మేరకు 70 లక్షల పైన కూడా ఇల్లు నిర్మించి,ఇదే పద్ధతిలో బహుకరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.ఖమ్మం నగరానికి అతి చేరువలో ఉన్న రఘునాధపాలెం మండలం పోలీస్ స్టేషన్ ఎదురుగా సకల సౌకర్యాలతో ఈ వెంచర్ ఉంటుందని,ఈ సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ఈ వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఈ స్కీమ్ లో రాయితీ కూడా ఉంటుందని తెలిపారు.నేటి మీ తెలివైన నిర్ణయమే రేపటి మీ పిల్లల బంగారు భవిష్యత్తులి అని అన్నారు.

# యస్.ఎచ్.ఈ.యస్. సింగూర్ లో ఆర్.టి.యస్. విజయోత్సవ సంబురాలు

### యస్.ఎచ్.ఈ.యస్. సింగూర్ లో ఆర్.టి.యస్. విజయోత్సవ సంబురాలు




**సత్యమేవజయతేఃన్యూస్. 1.ఫిబ్రవరి.పుల్కల్ మండలప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూర్ ప్రాజెక్ట్ టీజీ జెన్కో పరిధిలోఆర్.టి.యస్. థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వానికి మరియు జెన్కో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొనియస్.ఎచ్.ఈ.యస్. సింగూర్ పవర్ ప్లాంట్ ఆవరణలో 1104 యూనియన్ ఆధ్వర్యంలోలి టి.జి.పి.ఈ.జె.ఎ.సి. లోని సంఘాలను మరియు అసోసియేషన్ లను కలుపుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1104 యూనియన్ జెన్కో రాష్ట్ర కార్యదర్శి, యం.ఎచ్.యస్.జాక్ చైర్మన్ దుర్గా అశో క్ వాతాడి మరియు టి.జి.ఎ.పి ఎగ్జిక్యూటివ్ మెంబర్ మరియు యం.ఎచ్.యస్. జాక్ కన్వీనర్ కుర్మి పాండయ్య సంయుక్తంగా కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా అశోక్ వాతాడి మరియు. పాండయ్య లు మాట్లాడుతూ" జన్కో పరిధిలో నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగిన పరిణామం అని ఆనందం వ్యక్తం చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్న విద్యుత్ శాఖ మాత్యులు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు. ఎనర్జీ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియాకు మరియు ఇతర జన్కో ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం రావడానికి విశేషంగా కృషి చేసినటి.జి.పి.ఈ.జె.ఎసి. నాయకత్వానికి, ఈ సందర్భంగా జరిగిన ఉద్యమంలో కీలక భూమిక పోషించిన టి.జి.పి.ఈ.జె.ఎ.సి. చైర్మన్ సాయిబాబుకు. మరియు కన్వీనర్ రత్నాకర్ రావుకు మరియు జాక్ నాయకులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి రంగాన్ని, పంపిణీ మరియు సరఫరా రంగాలను కాపాడుకునేందుకు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, ఐక్య ఉద్యమాలు విజయాలు సాధిస్తాయి అనటానికి ఇది నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ మరాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు యం.ఎచ్.యస్. రీజినల్ అధ్యక్షులు కే.చంద్రయ్య, ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు నాగరాజు, తెలుగు శ్రీనివాస్ నాగేందర్, భరత్, ఆనంద్, సురేష్. తదితరులతో పాటు 1104 సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, రీజినల్ నాయకులు చంద్రశేఖర్, హుస్సేన్ ఖాన్, డివిజన్ సెక్రటరీ ఎండి. ఇక్బాల్, డివిజన్ నాయకులు అనంతరాములు లక్ష్మణ్, ఆంజనేయులు, రాజమణి లక్ష్మమ్మ, శివయ్య, దస్తగిరి, కాంట్రాక్ట్ కార్మికులు, హయ్యర్ వెహికల్ డ్రైవర్లు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు: జిల్లా యస్.పి. సిహెచ్. రూపేష్



**సత్యమేవ జయతే -సంగారెడ్డి** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి. చెన్నూరి రూపేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా,కార్మిక, రైతు వ్యతిరేక యూనియన్ బడ్జెట్ 2025ను వ్యతిరేకిస్తూ నిరసన





**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఈరోజు ప్రవేశపెట్టిన 2025 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ నర్సాపూర్ చౌరస్తా సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం, కడారి నాగరాజు మాట్లాడుతూ

దేశ అభివృద్ధిని బలహీనపరిచే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం సరైనది కాదన్నారు. దేశంలో 77 కోట్ల మంది రైతులు వ్యవసాయ రంగంలో ఉన్నప్పటికీ కనీస మద్దతు ధర హామీ పదేళ్లుగా అమలు చేయలేదన్నారు. ఈ బడ్జెట్ లో కేటాయింపులు పెంచలేదని ఆరోపించారు. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుపై సబ్సిడీలో భారీగా కోతలు విధించారు. 60 వేల కోట్ల కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయం ద్వారా ఆదాయం సమర్పించుకోవడం ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయడమే అని అన్నారు. కార్పొరేట్ కంపెనీలు పెట్టుబడిదారులకు 2లక్షల 14 వేల కోట్ల బకాయిలను మాఫీ చేసి ప్రభుత్వ రంగం బ్యాంకులను బలహీనపరుస్తున్నదని దుయ్యబట్టారు. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ స్కీమ్ పేరుతో భూములతో సహా అమ్మకానికి పెట్టి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు మరింత బలహీన పరుస్తున్నది. ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఇటీవల వాటాలను అమ్మకాలతో ప్రభుత్వ భీమ రంగాన్ని ధ్వంసం చేస్తూ, బిఎస్ఎన్ఎల్ కార్పొరేట్ కంపెనీల ఒత్తిడితో టిఆర్ఎస్ తీసుకోవాలని చెప్పేసి కార్మికులను బలవంతంగా రుద్దుతున్నదన్నారు. పాలక పార్టీలో కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు బడ్జెట్ లో సమతుల్యాన్ని లోపించడం వల్ల అనేక నష్టాలు సంభవిస్తున్నాయి. ఈ కారణాల వల్లనే నిరుద్యోగ శాతం బాగా పెరుగుతుందని వాపోయారు. శ్రామికుల నిజ వేతనాలు 20% తగ్గిపోతున్నాయి. నిత్యవసరకుల ధరలు 30% నుండి 50% వరకు పెరుగుతున్నాయన్నారు. పేదల వాస్తవ ఆదాయం 11 శాతానికి పడిపోగా బడా కార్పొరేట్ల ఆదాయం ఘనంగా 30% కంటే ఎక్కువ పెరిగింది. దీన్ని ముక్త కంఠంతో కార్మిక వర్గం బడ్జెట్ ని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీహార్ కి వరాలు తెలంగాణకి మొండి చేయి చూపెట్టిన పరిస్థితి ఈ బడ్జెట్ లో తేటతెల్లమయిందని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ లో వాటా పెంచాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందన్నారు. అదేవిధంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేల రూపాయలు పెంచాలని, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు షకూర్, గోపాల్, రవి, నగేష్, మల్లయ్య, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర బడ్జెట్ తూర్పు రాష్ట్రాలకు వెళ్లింది దక్షిణాది రాష్ట్రాల వైపు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చూడలేదు

### కేంద్ర బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణ ప్రభుత్వంపై పక్షపాతం చూపుతుంది...

**సత్యమేవ జయతే- సంగారెడ్డి** రాష్ట్రానికి బడ్జెట్ లో నిధులు కేటాయించకపోతే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుంది... తెలంగాణ ఎంపీలు ఏం చేస్తున్నారు ... తెలంగాణ ప్రజలకు బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు సమాధానం చెప్పాలి...తెలంగాణ లోని ఒక్క ప్రాజెక్టులకు బడ్జెట్ లో కేటాయింపులు లేవు ... పబ్లిక్ సెక్టార్ స్థానంలో ఉపాధి కల్పన కోసం చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం లేదు. ..ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యం ఇవ్వలేదు....విద్యా, ఉపాధి అవకాశాలతోనే పేదరికాన్ని రూపు మాపవచ్చు.... కానీ వాటికి బడ్జెట్ లో ప్రాధాన్యం లేదు...

అలంపూర్ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఆహ్వానించినఅష్టాదశ మహా శక్తి పీఠాలలో ఒకటైన ఆలంపూర్ జోగులాంబ ఆలయ అర్చకులు

సత్యమేవ జయతే -జోగులాంబ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారిని ఆహ్వానించారు. జోగులాంబ ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి గారిని కలిసి ఈ మేరకు ఆహ్వాన పత్రికను, ఆశీర్వచనాలను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ గారు కూడా ఉన్నారు.

సత్యమేవ జయతే



## ఈ నెల 7, న చలోహైదరాబాద్‌విజయవంతం చేయండి మండల ఇంచార్జ్ మొగులయ్య



**సత్యమేవ జయతే న్యూస్/హత్నూర. 1 ఫిబ్రవరి** ఎస్సీ వర్గీకరణ అమలుకై హైదరాబాదులో జరిగే వేల గొంతుల లక్ష డప్పుల మాదిగల భారీ సంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయుటకై సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ ఆదివారం వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి గందగళ్ళ ప్రసాద్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఈ మహా ప్రదర్శన ర్యాలీ ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ వరకు కొనసాగుతుందని అన్నారు. ప్రతి మాదిగ బిడ్డ సంకన డప్పు వేసుకొని వేల సంఖ్యలో బయలుదేరాలని పిలుపునిచ్చారు. ప్రపంచమే మాదిగల వైపు చూసే విధంగా మన డప్పు మన ఆట మన పాట మన సంస్కృతిని ప్రపంచానికి తెలిసే విధంగా ప్రపంచ చరిత్రలో మేము మాదిగలము అనే విధంగా మన ప్రదర్శన ఉండాలని అన్నారు. ప్రదర్శన ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనువిప్పు కలిగే విధంగా మాదిగల డప్పులు మారుమోగాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం వేల గొంతుల నినాదం ఏకమవ్వాలి అన్నారు. అప్పుడే రేవంత్ రెడ్డి సర్కార్ దిగివచ్చి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సానుకూలంగా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు ,వీరయ్య మాదిగ, చిలిపిచేడ్ మండల ఇంచార్జ్ దుర్గ దాస్ మాదిగ, ఎల్లయ్య మాదిగ, నవీన్ మాదిగ, కృష్ణ, నాగేష్, శంకర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రాన్నికి అన్యాయం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి అజీజ్



హత్నూర: పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు మరోసారి తీవ్ర అన్యాయమే జరిగిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు యం.డి అజీజ్ మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ లో శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్స్ ఇవ్వాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉన్నప్పటికీ పార్లమెంట్ బడ్జెట్లో సమావేశాల్లో వాటి ప్రస్తావనే లేవనెత్తకపోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణలో బీజేపీ పార్టీ నుంచి 8 మంది, ఎంపీలున్నా రాష్ట్రా బడ్జెట్ విషయంలో ఒక మాట అయినా మాట్లాడకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు.

త్వరలో ఎన్నికలు జరిగే బిహార్ రాష్ట్రానికి మాత్రం వరాలు జల్లు ప్రకటించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు ఆయన అన్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలుంటే ఆ రాష్ట్రాలలో ఓట్లు అర్జించుకోవడం కోసం నిధులు ప్రకటించడం దుర్మార్గమైన చర్యని ఆయన మండిపడ్డారు. పదేళ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి చేసింది శూన్యమని అజీజ్ ఎద్దేవ చేశారు.

## సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్** నర్సాపూర్ పట్టణంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్లో నేడు నర్సాపూర్ %చీ+టా% వర్సెస్ %మీూ% అకాడమీ సంగారెడ్డి మ్యాచ్ కి ముఖ్య అతిథిగా పాల్గొని ట్రస్ వేసి మ్యాచ్ ప్రారంభించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ గారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, రషిద్, ఆంజనేయులు, నాయకులు తదితరులు పాల్గొనారు

## రెండు రోజుల క్రితం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి



**సత్యమేవ జయతే న్యూస్/నర్సాపూర్** రెండు రోజుల క్రితం నర్సాపూర్ రాయరావ్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి నర్సాపూర్ పట్టణానికి చెందిన రాకేష్ నర్సాపూర్ రాయరావు చెరువులో రెండు రోజుల నుండి నర్సాపూర్ ఫైర్ సిబ్బంది పోలీసులు కృషిచేసిన లాభం లేకుండా పోయింది ఈరోజు నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ గారు చెరువు వద్ద చేరుకొని ప్రాంతాన్ని పరిశీలించి జిల్లా అధికారులతో చర్చించి గజ ఈతగాళ్లను పిలిపించి శవం తీయడం జరిగింది మరియు ఫైర్ సిబ్బంది పోలీసుల సహకారం దీంతో వారి కుటుంబ సభ్యులు నర్సాపూర్ పట్టణ ప్రజలు అశోక్ గౌడ్ చేసిన కృషిని అభినందనీయమని తెలిపారు..

# జగద్గిరిగుట్ట లో మాదిగ డప్పుల మహా ప్రదర్శన



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్** తెలంగాణ రాష్టంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా ఫిబ్రవరి 7న ఎల్బీస్టేడియం వద్ద జరిగే "లక్ష డప్పులు వేల గొంతులు" ప్రదర్శన లో మాదిగలు.. వర్గీకరణకు అనుకూలంగా ఉన్న యావత్ ప్రజానీకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేలా కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు,ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ వద్ద మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఎంజెఎఫ్ నాయకులు కొలెపాక వెంకట్ మాదిగ ప్రదర్శనకు తరలి వెళ్లేందుకు తన వంతుగా కొన్ని డప్పులను అందజేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... న్యాయమైన ఎస్సీ వర్గీకరణపై 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్ కు కొంత మంది వర్గీకరణ వ్యతిరేక శక్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఫిబ్రవరి 7న నగరంలో జరిగే మహా పదర్శనకు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు.

అంతకు ముందు జరిగిన ర్యాలీ లో చాలా మంది నియోజకవర్గ ముఖ్యులుపాల్గొన్నారుఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం భరిగల ( డప్పు ) రామస్వామి, ఎం జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, జాతీయ నాయకులు ముక్కర్ల లాలయ్య, నియోజకవర్గ సీనియర్ జర్నలిస్ట్ కొలెపాక వెంకట్, మేడ్చల్ జిల్లా కన్వీనర్ , జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పి.గణేష్, %శ్రీ%నాగేశ్వర్ రావు, శ్రీశైలం, రాగాల ఆనంద్, డి.రమేష్, ఎన్ రవీందర్, నత్తి స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు దేశపాక లింగయ్య, బి. యాదగిరి,అల్వాల భాస్కర్, దౌపాటి మల్లేష్, అనిల్, చెవిటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ -XI విజయవంతం.

- జిల్లాలో 31 మంది పిల్లలను రెస్క్యూ చేసి సిడబ్ల్యూసి ముందు హాజరుపరచగా వారు తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించడం జరిగింది.

- 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 08 కేసులు నమోదు.




- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.,

**సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల : ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆపరేషన్ స్మైల్-%శ×% విజయవంతం కోసం ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ రాజన్న సిరిసిల్ల జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటుఅధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 31 మంది.

# శనివారం రోజు సంగారెడ్డి జిల్లా పరిషత్ హాల్లో నిర్వహించిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జిల్లా నాయకుల ఆత్మీయ సమ్మేళనం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నరు....

**సత్యమేవ జయతే - సంగారెడ్డి** సంగారెడ్డి : శనివారం రోజు సంగారెడ్డి జిల్లా పరిషత్ హాల్లో నిర్వహించిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జిల్లా నాయకుల ఆత్మీయ సమ్మేళనం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నగౌరవ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు రాములు నాయక్ గారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ గార్లు మాట్లాడుతూ బంజారా ల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ చెప్పిన మార్గంలో ఏ విధంగా నడుచుకుంటున్నారో అదే విధంగా ఐక్యతతో అన్ని వర్గాలను కలుపుకొని అంబేద్కర్ ఆశయ సాధనలో




ముందుకు నడవాలని, భారత రాజ్యాంగం కల్పించిన ఫలాలను అన్ని వర్గాలకు అందే విధంగా ప్రజలను చైతన్యం చేసి బహుజన రాజాధికారం దిశగా అడుగులు వేసే అవకాశం ఉందన్నారు,భవిష్యత్తులో అన్ని వర్గాలను కలుపుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంగా పెద్ద ఎత్తున సభ నిర్వహించాల్సిన అవకాశాలు ఉందని ఈ సందర్భంగా తెలుపడం జరిగింది. ఈ సమావేశంలో సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రనాయక్ రాష్ట్ర నాయకులు అమర్ సింగ్ పవర్, ప్రకాష్ రాథోడ్,పూల్ సింగ్,రాజేందర్ నాయక్,రాజు రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయరంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**వ్యవసాయరంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**అన్నదాతకు చేయూతనివ్వడంలో కాంగ్రెస్ సర్కారు విఫలం...**

**వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిన ఘనత కెసిఆర్ గారిది...**

**మాజీ మంత్రి,బీఆర్ఎస్ రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ చైర్మన్ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్

జోగులాంబ గద్వాల్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని,వ్యవసాయరంగాన్ని పూర్తిగా విస్మరించి అన్నదాతల మనోఒధైర్యాన్ని దెబ్బతీస్తోందని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు గారితో జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు వేరుశెనగ డంపింగ్ ను పరిశీలించి,అక్కడే ఉన్న రైతులను కలిసి,వారి బాధ ను అడిగి తెలుసుకున్నారు...అనంతరం, బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు....
లి ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ....
గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండదండగా నిలిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వారిని విస్మరిస్తూ కాలయాపన చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ అసమర్థత కారణంగానే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,విధిలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గంత 423 రోజుల్లో 412 పైచిలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల నీటిని అందించేలా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం రైతులపై వారికున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అలాగే రైతుబంధులోనూ కోత పెడుతున్నారని, పథకాల అమలుపై కాలయాపన తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు....ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తామని వారు అన్నారు. గద్వాల్ మార్కెట్ లో వేరుశెనగకు (యంఎస్పి) కనీస మద్దతు ధర 6783 గా ఉంటే మార్కెట్లో మాత్రం అతి తక్కువ అంటే యంఎస్పి కంటే తక్కువ ధరకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు....బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు యంఎస్పి కంటే ఎక్కువ ధరలను ఇచ్చి, రైతులను ఆదుకునిందని ఆయన గుర్తు చేశారు...ఎన్నికల వేళ రైతాంగానికి ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చేవరకు తమ పార్టీ రైతులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు....

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,పటేల్ జనార్దన్ రెడ్డి,మోనేష్, మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,శ్రీ రాములు,బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లయ్య,శ్రీనివాస్,ఎస్.రాము నాయుడు,తిరుమలేష్,రాజు నాయుడు,రాయపురం వీరేష్,కొళాయి భాస్కర్,బీచుపల్లి,కంగారు తిమ్మప్ప,ముని మౌర్య,నరసింహులు,తిమ్మప్ప గౌడ్,బీఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు ఎండి.మాజ్,పరశురాముడు,వీరేష్ గౌడ్, ఆటో ముక్బాల్,సుధాకర్,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## మోడీ ప్రభుత్వ బడ్జెట్ పై బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు %శ%-వేదికగా మండిపాటు.

**సత్యమేవ జయతే - ఉత్తరప్రదేశ్**

**-ఇది బడా పెట్టుబడిదారులకు,సంపన్నులకు అనుకూల బడ్జెట్ అంటూ వాక్యాలు**



ఉత్తరప్రదేశ్ : ఉపశమనాన్ని మరియు ఆశను వదిలేయండి, దేశంలో భారీ ద్రవ్యోల్బణం, పేదరికం, నిరుద్యోగం, జిఎస్‌టి పన్ను భారం, దేశీయ పొదుపు లేకపోవడం మొదలైన వాటితో బాధపడుతున్న కోట్లాది మంది పేద, శ్రామిక మరియు మధ్యతరగతి బహుజనులకు ఓదార్పు లేదు. బడా పెట్టుబడిదారులు, సంపన్నుల సంఖ్యను పెంచి, వారికి అన్ని రకాల ప్రయోజనాలు కల్పించే బదులు, పేదలు, కూలీలు, రైతులు, మధ్యతరగతి తదితరుల కష్టాలను రూపుమాపడంపై కేంద్రం దృష్టి సారించాలి. ప్రజా సంక్షేమం సాధ్యమవుతుంది. 'సర్వజన్ హితాయ మరియు సుఖాయ్' లేకుండా దేశ ప్రయోజనం అసంపూర్ణం.

## విందు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ మండలం జుజాల్ పూర్ గ్రామానికి చెంన చోటు మియా కుమారుడి వివాహ విందు హెచ్ఆర్ పంక్షన్ హాల్ జరుగగా హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి అలాగే వీరితోపాటు మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులు గోవిందరావు,విశ్రాంత ఉద్యోగులు సంజీవరెడ్డి,మాధవరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అంజిరెడ్డి,నర్సింహరెడ్డి,బషీర్ సాబ్,మస్తాన్ సాబ్,సుభాష్ రెడ్డి,గోపాల్ రెడ్డి,బిరాదర్ సంగమేష్,రాంరెడ్డి,శంకర్,లక్ష్మారెడ్డిసంగన్న ఇతర గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత తీసుకోవాలి

## సంగారెడ్డి జిల్లా ఎస్పి చెన్నూరి రూపేష్

**~లలను కార్మికులుగా పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని**

**ఆపరేషన్ స్మైల్ - XI లో 57 మంది బాలకార్మికులకు విముక్తి**

**ఆపరేషన్ స్మైల్ - XIటీం ను అభినందించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్**




**సత్యమేవజయతే సంగారెడ్డి జిల్లా**
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ %శ×% లో భాగంగా గత నెల రోజులుగా అనగా తేది:01.01.2025 నుండి 31.01.2025 వరకు జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందితో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి చేపట్టిన ఒక మహోత్తర కార్యక్రమమే ఆపరేషన్ స్మైల్ అని జిల్లా ఎస్పీ గారు అన్నారు. ఇప్పటికీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో బాలకార్మిక వ్యవస్థ ఒకటని, కార్మికులుగా పనిచేసే 5 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లల్ని బాలకార్మికులుగా పరిగణిస్తారని అన్నారు. పిల్లలు ఎవరైనా బాలకార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లేనని, పరిశ్రమలు, వ్యవసాయం, తయారీ, మైనింగ్, నిర్మాణ రంగం, కర్మాగారాలలో, హెూటల్స్ లో, రైల్వే, బస్ స్టేషన్‌లలో, బిక్షాటన మొదలైన రంగాలలో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. బాలలు కార్మికులుగా కొనసాగినట్లైతే వారి భవిష్యత్‌లో ఉన్నతమైన జీవితాన్ని గడిపేందుకు అవకాశాలు సన్నగిల్లుతాయని, వీరికి సరైన విద్య లేకపోవడం ద్వారా ఉపాధి అవకాశాలను కోల్పోతారన్నారు. పోటీతత్వంతో నిండిన ప్రస్తుత సమాజంలో అన్ని రంగాలలో రాణించాలంటే విద్యతో పాటు సరైన పౌష్టిక ఆహారం, ఆటలలో రాణించడం, తోటి విధ్యార్థులతో పోటీపడేతత్వం తప్పనిసరి అన్నారు. కానీ బాల కార్మికులుగా నిలిచిపోవడం వలన పెద్దవారయ్యాక సరైన ఉపాధి దొరకని కారణంగా పలువురు నేరాలకు పాల్పడుతున్నారని, ఉపాధి మార్గాలు వెతుక్కునేందుకు సరైన మార్గదర్శనం, నైపుణ్యలేమి, ఆర్థిక తోడ్పాటు లేకపోవడం, వంటి కారణాల వలననే బాల నేరస్తులుగా మిగిలిపోతున్నారని, నేటి బాలలే రేపటి పౌరులని..! చిన్నారులే దేశ ప్రగతికి సోపానాలని..! కానీ అభివృద్ధిలో పరుగులు పెడుతున్న నేటి హైటెక్ యుగంలోనూ ఇంకా వెట్టిచాకిరి వ్యవస్థ చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తోందిని..! బాలకార్మిక వ్యవస్థ.. చిట్టి చేతులను చిత్ర హింసలు పెడుతోందన్నారు.

బాల్యం ఎంతో అందమైనదని అలాంటి బాల్యం బాల కార్మిక వ్యవస్థతో వారి జీవితాంతం మానని గాయం చేస్తోందని, ఏ దేశంలోనైతే బాల కార్మికులు లేని, ఆరోగ్యవంతమైన బాలలుంటారో.. ఆ దేశం అభివృద్ధిలో ముందుంటుందని, బాల కార్మికులుగా మారడానికి ముఖ్యంగా పిల్లలు అనాథలు కావడం, కుటుంబ పేదరికం, నిరక్షరాస్యత తదితర కారణాలవల్ల బాలలు కార్మికులుగా మారుతున్నారని, కనీస అవసరాలకు సరిపడా ఆదాయం దొరకని అనేక కుటుంబాలు తమ పిల్లల్ని పనుల్లో చేర్పిస్తున్నారని, చిట్టి, చిట్టి చేతులతో పనులు చేస్తూ బతుకు బండిని లాగుతున్నారని, వారు పని చేసే చోట సరైన సమయానికి తిండి దొరకక పస్తులు ఉంటూ రోగాలపాలవుతున్నారని, బాలకార్మిక రక్కసి కబంధ హస్తాల నుంచి చిన్నారులకు విముక్తి కల్పించే లక్ష్యంతో 2014 నుండి ప్రతి ఏటా జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ ను, జులై నెలలో ఆపరేషన్ ముస్కాన్ పేర్లతో బృహత్తర కార్యక్రమాలను వివిధ శాఖల సమన్వయంతో పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోందిని అన్నారు. బాల కార్మికులను పనిస్థలాల నుంచి తీసుకొచ్చి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నామని, మిస్సింగ్ కేసులను చేధించి తల్లిదండ్రుల చెంతకు చేరుస్తూ.. బాధిత చిన్నారులకు బాసటగా నిలిస్తూ.., పలువిధాలుగా బాలలకు అండగా ఉంటున్నాం అన్నారు.

బాలకార్మికులు ఎవరైనా కనిపించిన, ఎక్కడైనా పని చేస్తున్నట్లు సమాచారం ఉన్నా నేరుగా చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 112 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చుని అన్నారు. 18 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలను ఎవరైనా వెట్టిచాకిరికి గురి చేసిన, బలవంతంగా బిక్షాటన చేయించిన, పశువుల కాపరులుగా, కిరాణం దుకాణాలు, మెకానిక్ షాపులు, హెూటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫామ్ లు ఇతర ప్రదేశాలలోనూ పని చేయించడం, చట్టరీత్యా నేరం, ఎవరైనా పై చర్యలకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్టరిత్య క్రిమినల్ కేసులు నమోదుచేయడం జరుగుతుందన్నారు.

ఈ సంవత్సరం ఆపరేషన్ స్మైల్ %– శ×% లో భాగంగా బాలలను కార్మికులుగా పెట్టుకున్న యాజమానులపై 20 కేసులను నమోదు చేసి, 50 మంది బాలలకు, 07 మంది బాలికలకు మొత్తం = 57 మందికి, బాల కార్మికులను రెస్క్యూ చేసి విముక్తి కల్పించడం జరిగిందని అందుకు కృషి చేసిన ప్రతి ఒక్క అధికారిని, సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.

# కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ.. , కేటీఆర్

**సత్యమేవ జయతే – వికారాబాద్**
వికారాబాద్ : కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు రేవంత్ రెడ్డి. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు.. ఇక ఆగుతలేడు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పరిగి నియోజకవర్గంలోని దాస్యా నాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం కేటీఆర్ మాట్లాడారు. మా భూములు మాకే కావాలని ఇవాళ లగచర్లలో గిరిజన రైతులు కొట్లాడుతున్నాం అంటే మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. ఇంకో నాలుగేండ్లకు ఎన్నికలు వచ్చినప్పుడు మీ దయ ఎవరికి ఉంటే వాళ్లు గెలుస్తారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు కామన్. ఇవాళ రాష్ట్రం ఏర్పడ్డాక 10 ఏండ్లు పాలించం. కేసీఆర్ చంటి పిల్లను సాదుకున్నట్లు తెలంగాణను సాదుకున్నాం.. అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపాం. తండాలను గ్రామపంచాయతీలు చేశాం. కొత్త మండలాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. పరిపాలన ఫలాలు మీ ముంగిటకు రావాలని వికేంద్రీకరణ చేసుకున్నాం అని కేటీఆర్ తెలిపారు.

– ఆఖరికి సఫాయి సిబ్బందికి కూడా పైసలు పడట్లేదు

పదేండ్ల పాటు అద్భుతంగా అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా ముందుకు తీసుకెళ్లాం. రైతుబంధు లాంటి కార్యక్రమం దేశంలో ఎవరూ అమలు చయలేదు. ఓట్ల కోసం మేనిఫెస్టోలో పెట్టకపోయినప్పటికీ.. రూ. 73 వేల కోట్లు రైతు బంధురూపంలో, రూ. 28 వేల కోట్లు రుణమాఫీ రెండు దఫాలుగా చేశాం. నాట్లేసే సమయంలో రైతుబంధు నిధులు వేసేటోళ్లం. అప్పుడు టింగ్ టింగ్ మని చప్పుడు వచ్చేది.. ఇప్పుడు టకీటకీ అని వస్తాయని రేవంత్ రెడ్డి అంటున్నడు. కానీ పైసలు ఎవరికీ పడలేదు. తులం బంగారం, రూ. 2500, స్కూటీలు, స్కాలర్ షిప్స్, రైతుబంధు, ఆఖరికి సఫాయి సిబ్బందికి పైసలు పడట్లేదు అని కేటీఆర్ తెలిపారు.

– రేవంత్ రెడ్డికి తిట్ల పురాణం తప్ప ఏం రాదు

రేవంత్ రెడ్డికి తిట్ల పురాణం తప్ప ఏం రాదు. కానీ మనకు సంస్కారం ఉంది కాబట్టి ఆయనలా మాట్లాడం. కేసీఆర్ నువ్వు



కొట్టుడు కాదు.. కట్టె లేకుండా నిలబడు అంటున్నడు. సంస్కారం లేకుండా మాట్లాడుతున్నాడు. కేసీఆర్ నిలబడడం కాదు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దేశం ముందు సమున్నంగా నిలబెట్టిండు.. కేసీఆర్ కట్టె లేకుండా నిలబడుతడు.. రేవంత్ రెడ్డి కమిషన్ తీసుకోకుండా ప్రభుత్వాన్ని నడుపు దమ్ముంటే అని కేటీఆర్ సవాల్ విసిరారు.

– కేసీఆర్‌కు, రేవంత్‌కు పోలికనే లేదు..

కేసీఆర్ కొడితే ఎట్ల ఉంటదో.. నీ పాత గురువు, ఇప్పుడు నీ గురువు తల్లిని అడుగు. కేసీఆర్‌కు, రేవంత్‌కు పోలికనే లేదు. కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ.. టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయితే ఆగతలేడు. నీ కంటే ముందు చాలా మంది సీఎంలుగా చేశారు. కేసీఆర్ పేరును నీవు కాదు కదా.. కాంగ్రెస్ తాత జేజమ్మలు దిగివచ్చినా మరిపించలేరు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం ఈ రాష్ట్రం ఎవరు తెచ్చారంటే కేసీఆర్ అంటరు. తిట్ల పురాణం బంద్ చేయ్.. హనీమూన్ పీరియడ్ కూడా అయిపోయింది. కొత్తగా రేవంత్ రెడ్డి సీఎం అయిండు కాబట్టి ఏమన్న చేస్తడోమే అనుకున్నాం.. కానీ ఏం చేయలేదు. ఇక సినిమా ఉన్నది ముంగిట. కేసీఆర్ అసెంబ్లీకి రా అంటున్నడు రేవంత్ రెడ్డి. నీకు దమ్ముంటే లగచర్లకు రా.. నీ సంగతి ఏంటో చెప్తరు.. సెక్యూరిటీ లేకుండా రా.. నీవు వస్తవో రావో తెలియదు కానీ త్వరలోనే పక్కా కొడంగల్‌కు దండయాత్రలా వస్తాం. భాజప్తా పోయి కొడంగల్‌లో మీటింగ్ పెడుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

– అంబేద్కర్ ఒక వర్గానికో, ఒక కులానికో సంబంధించిన వ్యక్తి కాదు : కేటీఆర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక వర్గానికో, ఒక కులానికో సంబంధించిన వ్యక్తి కాదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. పరిగి నియోజకవర్గంలోని దాస్యానాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బోధించు.. సమీకరించు.. పోరాడు.. అని చెప్పిన అంబేద్కర్ పోరాట స్ఫూర్తిని పూర్తిస్థాయిలో ఆచరణలో పెట్టింది కేసీఆర్ మాత్రమే. ఏ విధంగా అంటే 2001లో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, తెలంగాణ వస్తే వచ్చే లాభం ఏంటో బోధిస్తూ, ఆనాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడుతూ.. 14 ఏండ్లు పోరాడి పోరాడి చివరకు అహింసాయుతమైన పద్ధతుల్లో చావు నోట్లో తలపెట్టి మీ అందరి దయతో అంబేద్కర్ రాసిన ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ సాధించుకున్నాం. ఆ మహానీయుడికి చప్పట్లతో ధన్యవాదాలు, నివాళులు చెప్పాలి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకపోతే ఇవాళ తెలంగాణ లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.ప్రపంచ మేధావుల్లో ఒకరిగా అంబేద్కర్‌ను ప్రపంచ దేశాలు గుర్తించాయి. హార్వర్డ్, ఆక్స్ ఫర్డ్ లాంటి యూనివర్సిటీలు పిలిచి.. 75 ఏండ్ల కిందట వారితో ఉపన్యాసాలు ఇప్పించుకున్నాయి. మన దేశంలో మాత్రం దళితులకు మాత్రమే ఆయనను ఆరాధ్య దైవంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అంబేద్కర్ ఒకళ్లకు పరిమితం కాదు. గాంధీ, నెహ్రూ కంటే ఎక్కువ మేధస్సు కలిగిన వ్యక్తి అంబేద్కర్ అని గుర్తించి, దాస్యానాయక్ తండాలో ఆయన విగ్రహం ఏర్పాటు చేసి, ఆవిష్కరించేందుకు నన్ను పిలవడం ఆనందంగా ఉంది. దాస్యానాయక్ తండా ప్రజలకు రుణపడి ఉంటాను. దళితులకు, గిరిజనులకు మాత్రమే రిజర్వేషన్లు ఇవ్వలేదు. మన దేశంలో అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కావడం వల్ల 1952 ఎన్నికల్లోనే ఆడబిడ్డలందరికి ఓటు హక్కు కల్పించారు. భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19 వల్లే ఈ దేశంలో స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నామని కేటీఆర్ తెలిపారు.

# వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు : డీఈ హన్మంతరెడ్డి

**సత్యమేవ జయతే – హైదరాబాద్**
హైదరాబాద్ : ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో నగరంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్నది. మార్చి నెలకు ముందే విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నది. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌తో వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జూబ్లీహిల్స్, యూసుఫ్‌గూడ, ఎల్లారెడ్డిగూడ, శ్రీకృష్ణానగర్, కళ్యాణ్‌నగర్, బోరబండతో పాటు 24 సబ్‌స్టేషన్‌లతో సేవలు అందిస్తున్న అధికారులు లో-వోల్టేజీ సమస్యలకు పూర్తిగా చెక్ పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.
బంజారాహిల్స్ డివిజన్‌లోని 1.80లక్షల మంది వినియోగదారులకు ఇప్పటికే 9971 విద్యుత్ నియంత్రిక లతో విద్యుత్ సరఫరా చేస్తున్న అధికారులు.. ఈ ఏడాది 42 అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేస్తున్నారు. సరఫరాలో అంతరాయం, లో వోల్టేజీ సమస్యను పూర్తిగా అధిగమించేందుకు 160 కేవీ కెపాసిటీలో 37 విద్యుత్ నియంత్రికలు.. 100 కేవీ కెపాసిటిలో ఐదు ట్రాన్స్‌ఫార్మర్లు కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే సత్వరమే అక్కడికి చేరుకుని సేవలందించేందుకు సెంట్రల్ బ్రేక్‌డౌన్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వేసవిలో డిమాండ్‌కు తగ్గట్లుగా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు.

పది మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులోకి..

వేసవిలో పెరిగే విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని సీబీడీ అధికారులు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వేసవిలో ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో పది మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. వేసవి వినియోగం ఒక్కసారిగా పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే ఆయా ట్రాన్స్‌ఫారాల వద్దకు అప్పటికప్పుడు మొబైల్



ట్రాన్స్‌ఫార్మర్లు తరలించి విద్యుత్ సరఫరా గావించనున్నారు. విద్యుత్ నియంత్రికల సామర్థ్యం పెంచడంతో పాటు ఇప్పటికే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లకు మరమ్మతులు చేపడుతున్నారు. వేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఈడీ హన్మంతరెడ్డి తెలిపారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న లైన్లలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు చేశామని.. లో వోల్టేజీ సమస్యను పూర్తిగా అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# పరేషన్ స్మైల్ ద్వారా 161 చిన్నారులకు విముక్తి , అంబర్ కిషోర్ ఝూ



**సత్యమేవ జయతే – వరంగల్** వరంగల్ : ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. గత నెల జనవరి మొదటి తారీఖు నుంచి నెలాఖరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలు నిర్వహించారు. ఇందులో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించామన్నారు. ఇందులో 137 మంది బాలలు, 24మంది బాలికలు ఉన్నారని తెలిపారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన 92, ఇతర రాష్ట్రాలకు 69మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించామన్నారు. ఈ తనిఖీల్లో చిన్నారులచే పనులు చేయించుకుంటున్నా ఏడుగురు షాపు యజమానులపై కేసులు నమోదు చేసినట్లు వివరాలను వెల్లడించారు. అలాగే ఈ తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ చెందిన బాలికను దర్పణ్ యాప్ ద్వారా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని, ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అధ్యాపకులు, తల్లిదండ్రులు మూలమన్న ఎమ్మెల్యే





**సత్యమేవ జయతే** **కుత్బుల్లాపూర్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎస్.ఎన్.ఆర్ గార్డెన్స్ లో జరిగిన "శ్రీ వేదంతా పబ్లిక్ స్కూల్" వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, శ్రీధర్ , ఆర్.కె.సింగ్ , సురేష్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.....విద్యార్థులు విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. అంతేకాక విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ తక్షణ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్వేతాసింగ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో మొదలైన ఎన్నికల హడావిడి



**సత్యమేవ జయతే** కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల హడావిడి మొదలైంది. కులాలవారీగా సమీక్షించుకుంటున్న అభ్యర్థులు. మండలంలోని పెద్ద గ్రామాలు మాల్కాపూర్, మల్లేపల్లి, గొల్లపల్లి, తోగర్పల్లి, కొండాపూర్, మరేపల్లి, అనంతసాగర్, ఇప్పటికే ఓటర్ లిస్టులో తమ స్వాధీనంలోకి తీసుకొని సమీక్షిస్తున్న అభ్యర్థులు, ప్రధాన పార్టీలైనటువంటి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో మధ్య తీవ్ర పోటీ ఉంటుందని గుసగుస లు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున ఆరు గ్యరంటీల మీద ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ అభ్యర్థులు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే మమ్మల్ని విజయం వైపు నడిపిస్తాయని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల వాదన, జోరు మీద పొంచుకుంటున్న బిజెపి అభ్యర్థులు రానున్న రోజుల్లో మరింత హడావిడి పెరిగే అవకాశం ఉంది.

# తెలంగాణ ఉద్యమ పునాది రాయి..
# తెలంగాణ ఉద్యమ రథ సారధి గద్దర్..

**- కోట్లాది ప్రజల అభిమానాన్ని గెలుచుకున్న గద్దర్ ని భారత దేశ ఆశాజ్యోతి రాహుల్ గాంధీ గుర్తించి గుండెలకు అద్దుకున్నారు.. ఇంతటి ప్రజా అభిమానం ముందు పద్మ అవార్డు గొప్పదేమి కాదు. - జంగా రాఘవ రెడ్డి**



**సత్యమేవ జయతే -జనగామ :** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ నుండి గద్దర్ తో పాటుగా ఐదుగురికి పద్మ అవార్డులు ఇవ్వాలని పద్మ కమిటీకి సిఫారసు చేయగా ,బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇందులో ఏ ఒక్కరికి ఇవ్వకపోగా మంద కృష్ణ కి ఇచ్చి కులాల కొట్లాట పెట్టింది.
-మంద కృష్ణ కి పద్మ అవార్డు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ వ్యతికేకం కాదు.. మంద కృష్ణ కు అభినందనలు కూడా తెలిపాము.
-ఈ సందర్బంగా బిజెపి కుటిల నీతి.. కులాల.. మతాల మధ్య విడదీసి పాలించే మంటలు రేపి ఓట్ల కోసం రాజ్యాంగం పై దాడి చేస్తున్నది.
-రాజకీయంగా.. కలిసి ఉండాల్సిన కులాల మధ్య మంటలు రేపే వివక్ష ను పెంచుతున్నది మతోన్మాద బిజెపి పార్టీ.
-బిజెపి కేంద్ర మంత్రి బిజెపి నాయకుడు బండి సంజయ్ గద్దర్ వామపక్ష వాది అని అనేకమందిని చంపడానికి కారకుడు అంటూ కేంద్ర మంత్రి భాద్యత ను మరచి తప్పుడు కూతలు కుసాడు..
-అణగారిన కులాల కోసం .. అంటరాని తనం కు వ్యతిరేకం గా.. ప్రజల పై దోపిడీకి వ్యతిరేకంగా గద్దర్ 50 సంవత్సరాల పైగా ప్రజలను చైతన్యవంతం చేసిన ఈ తెలంగాణ భూమి పుత్రుడు అందుకే కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ గుర్తించి గద్దర్ సూచించినరాజ్యాంగం ను కాపాడేందుకు దేశాన్ని సమైక్యంగా నిలబెట్టేందుకు భారత్ జోడో యాత్ర చేపట్టి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సెక్యులరీజం కాపాడేందు బిజెపి విద్వేషా. రాజకీయాలకు వ్యతిరేకంగా భారత జాతిని ఐక్యంగా నిలిపెందుకు చేసిన.. చేస్తున్న గొప్ప కార్యానికి స్ఫూర్తి గద్దర్ కాబట్టే కాంగ్రెస్ పార్టీ గద్దర్ ని పద్మ విభూషణ్ వంటి అవార్డు ఇచ్చి భారత ప్రజాస్వామ్య పరిణతి వున్నతి పెంచాలని కేంద్రం లో వున్న నరేంద్ర మోడీ.. బిజెపి ప్రభుత్వం కు రాష్ట్ర ప్రభుత్వం సూచిస్తే కదాని అవమాన పరచడాన్నీ ప్రజాస్వామిక, సెక్యులర్ వాదులు గమనించాలి..
-మత తత్వ పార్టీ.. కులాల మధ్య కొట్లాట.. మాతాల మధ్య మంటలు పెట్టే బీజేపీ కి దూరం గా ఉండాల్సిన అవసరం ఉన్నదా.. లేదా గమనించండి.

# పేరుకే నవాబ్ పేట్ మండలం

- మండల కేంద్రంలో అభివృద్ధి శూన్యం
- మండల కేంద్రంలో పూర్తిగా దెబ్బ తిన్న ప్రధాన రహదారి
- ఎక్కడైనా ఫంక్షన్ కి వెళ్దామని కొత్త బట్టలు వేసుకొని బస్టాండ్ కాడికి వస్తే, వెంటనే రోడ్డుపై నుంచి వాహనాలు వెళితే ఆ కొత్త బట్టలు ఎర్ర బట్టలు గా మారుతాయి.
- ఇప్పటికైనా వికారాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందించి నవాబ్పేట మండల అభివృద్ధికి సహకరించాలని కోరుతున్న మండల అధికారులు వాహనదారులు ప్రజలు





**సత్యమేవ జయతే -నవబ్‌పేట్:** దినదిన అభివృద్ధి చెందుతున్నటు వంటి వికారాబాద్ నియోజకవర్గంలో నవాబ్ పేట్ మండలం మాత్రం అభివృద్ధికి నోచుకోక మండల కేంద్రంలో రోడ్ అంతా గుంతల మయంగా మారి వాహనాలు వెళ్లినప్పుడల్లా రోడ్ అంతా దుమ్ము లేచి రోడ్డు పక్కన ఉన్న షాపులలోకి స్వీట్ హౌస్ లోకి అంతా ఆ దుమ్ము వెళ్లి ఉన్న వస్తువులు పాడైపోతున్నాయి. ఎక్కడి నుంచో వచ్చి నవాబ్ పేట్ మండలంలో ఎందుకు బిజినెస్ చేస్తున్నామని వారు తమ దృష్టిలో ప్రశ్నించుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయంలో ఈ రోడ్డు పూర్తిగా కంప్లీట్ అయి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పూర్తిగా స్వచ్ఛందంగా మారి మండల కేంద్రంలోని ప్రజలకు మరియు మండలంలో ఉన్నటువంటి పలు గ్రామస్తులకు మేలు జరుగుతుం దని ఆశించిన ఆశావాపులకు నిరాశే ఎదురయింది. అందుకుగాను వారు నిరాశ వ్యక్తం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ మండలం అభివృద్ధి చెంది రోడ్డు బాగు చేస్తారని దీని ద్వారా అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. కానీ ఇక్కడ సీన్ మొత్తం రివర్స్ అయింది.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 13 నెలలు గడుస్తున్న ఈ రోడ్డు మాత్రం ఇంకా పూర్తి కావడం లేక మండల కేంద్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా మండల కేంద్రం నుంచి గ్రామాలలోకి వెళ్లే రోడ్డు కూడా పూర్తిగా ధ్వంసమై గుంతలు గుంతలు గా మారి వాహన దారులు తీవ్ర ఇబ్బందులు తమ నియోజకవర్గానికి గడ్డం ప్రసాద్ గారు ఎమ్మెల్యేగా గెలిస్తే తమ సమస్యలు తీరుతాయని అందరు భావించి గడ్డం ప్రసాద్ గారికి ఓటు వేసి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఫలితం మాత్రం శూన్యంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా నవాబ్ పేట్ మండలం మోమిన్పేట్ మండలం ఇలా చెప్పుకుంటూ వెళ్తే చాలా మండలాల లోని గ్రామాలు రోడ్లు ఆ గ్రామాల్లో ఉన్నటువంటి సిసి రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
వెంటనే తమ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ స్పందించి నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడి ప్రత్యేక నిధులు కేటాయించి వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడి వికారాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని వికారాబాద్ నియోజకవర్గ ప్రజలు మండలాలలోని ప్రజలు గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు.

# హైదరాబాద్ కార్వాన్‌లోని కుస్తీ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన మాదిరి పృథ్వీరాజ్










**సత్యమేవ జయతే -పటాన్చెరువు :** కార్వాన్‌లో 3వ శ్రీ శివ మార్కండేయ కేసరి రెస్లింగ్ ఛాంపియన్‌షిప్ - 2025లో బాల కేసరి ఫైనల్ కుస్తీలో విజయం సాధించిన వారికి పటాన్‌చెరు హనుమాన్ వ్యాయామశాల తరపున మాదిరి ప్రిథ్వీరాజ్ గారు హాజరై ₹10,000 నగదు బహుమతి అందజేశారు. మార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా తెలంగాణ హిందూ యువసేన ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కార్వాన్ రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో 3వ శ్రీ శివ మార్కండేయ కేసరి రెస్లింగ్ ఛాంపియన్‌షిప్ - 2025 నిర్వహించబడింది. పటాన్‌చెరు బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ స్థానిక స్థాయి రెస్లింగ్ పోటీలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన రెస్లర్లు తమ ప్రతిభను ప్రదర్శించి, ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పోటీల అనంతరం నిర్వాహకులు మాదిరి ప్రిథ్వీరాజ్ గారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ గారు, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే ఇలాంటి పోటీల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. బాల కేసరి ఫైనల్ కుస్తీలో విజయం సాధించిన వారికి పటాన్‌చెరు హనుమాన్ వ్యాయామశాల తరపున ₹10,000 నగదు బహుమతి అందజేశారు.

# రేపు కలెక్టరేట్లో నిర్వహించే.
# ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ



**సత్యమేవ జయతే- మెదక్ :** ఎమ్మెల్సీ ఎన్నికల విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. రేపు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు .
ప్రజావాణి కార్యక్రమం పై కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు విధుల్లో నిమగ్నమై ఉన్నందున. అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు ప్రజలందరూ రేపు కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.
ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలన్నారు

## డిన్నర్‌లో పాల్గొన్న మనూర్ మండల బి. ఆర్. యస్. పార్టీ అధ్యక్షులు



మనూర్ మండలం లోని ఏల్గోయి గ్రామానికి చెందిన ఖలీల్ మియా గారి కుమారుడు అస్లాం గారి డిన్నర్ వేడుకకు హాజరై వరుడు ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ చేసిన పార్టీ అధ్యక్షుడు విఠల్ రావు పాటిల్ . వారి వెంట పవన్ కుమార్, జంశీథ్ మియా,ఎం డి . సమి, సయ్యద్ అజీమ్ మియా, సయ్యద్ మౌలానా,సయ్యద్ వాజీద్,ఎం డి షరీఫ్, ఎం డి రఫీ, ఎం డి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# నెత్తి లేని బత్తాయిలు..



**సత్యమేవ జయతే తెలంగాణ :** ఆ లిక్కర్ కేసులో మొదటి ముద్దాయి ఉన్నది మీ బీజేపీ పార్టీలోనే.. అది తెలియక తెగ ఎగురుతున్నారు. లిక్కర్ కేసులో మాగుంట శ్రీనివాసులు రెడ్డి మొదటి ముద్దాయి.. ఈ లెక్కన లిక్కర్ స్కాం చేసింది మీ బీజేపీ పార్టీనే కదా రా ఎడ్డీ గొర్రెలు. అయిన కాంగ్రెస్ కు మీకు పడదు కదరా.. వాళ్ళు చెప్పింది మీరెలా నమ్ముతున్నారురా ?
కాంగ్రెస్ వాళ్ళతో అరవింద్ కేజ్రీవాల్ ఉన్నపుడు అసలు ఏం తప్పు చేయలేదని మాట్లాడిన కాంగ్రెస్ వాళ్ళు.. ఇప్పుడు కాంగ్రెస్ తో లేకపోయేసరికి నిందితుడు అని ఎలా మాట్లాడుతారు రా అసలు ? మీతో ఉంటే ఎన్ని తప్పులు చేసిన మంచి వారు.. మీతో లేకుంటే తప్పు చేయని వారు కూడా కి లబ్ది చేయడానికే కదా కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా.

# జిల్లాకు మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్

**- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



**సత్యమేవ జయతే -సంగారెడ్డి :** కేంద్ర బడ్జెట్లో సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం మరోసారి మొండి చేయి చూపిందని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన రూ:50,65,345 లక్షల కోట్ల బడ్జెట్లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించలేదని విమర్శించారు. జిల్లా అభివృద్ధి పట్ల కేంద్రంలోని బిజెపి పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవు తోందని అన్నారు.బీహార్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు ఆ రాష్ట్రానికే కేటాయించారన్నారు. జిల్లాలో పరిశ్రమలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రైల్వేలకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం. ప్రతిష్టత్మకమైన యూనివర్సిటీలు ఉన్న నిధులు లేవని అన్నారు. నిరుద్యోగులు కోసం బడ్జెట్ ఎదనీ ప్రశ్నించారు. ధరల నియంత్రణ కు ఎలాంటి నిర్దిష్ట చర్యలు లేవన్నారు. .మధ్యతరగతి జీవులకు ఉపశమనం కలిగించే ఇన్కమ్ టాక్స్ లిమిట్స్ ని 15 లక్షలకు పెంచాల్సి ఉండిందని అన్నారు. కార్మికుల కనీస వేతనం ఊసే లేదని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న బిజెపి పాలిత రాష్ట్రాలు, దాని కూటమి రాష్ట్రాల అభివృద్ధి చూడటం సరికాదన్నారు. జిల్లా బిజెపి పార్టీ నాయకత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

## మల్యాల వేణుమోహన్ గుప్తా, పుష్పలత వివాహ దినోత్సవం సందర్భంగా పాఠశాలకు, గ్రామ పంచాయతీకి కుర్చీల వితరణ




**సత్యమేవ జయతే- చర్యాల :** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో మల్యాల వేణుమోహన్ పుష్పలత వివాహ దినోత్సవం సందర్భంగా పాఠశాలకు 50,గ్రామపంచాయతీ కార్యాలయానికి 50 కుర్చీలను వితరణ చేశారు.ఈ సందర్భంగా కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...మల్యాల వేణుమోహన్ గుప్తా,పుష్పలత సేవలు మరువలేనివేని,వెలకట్టలేనివని అని అన్నారు.పాఠశాలకు,గ్రామపంచాయతీని కలుపుకొని 100 కుర్చీలను ఇచ్చి సహాయం చేసినందుకు పాఠశాల తరపున అలాగే గ్రామ పంచాయతీ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి కిషన్,పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత,మల్యాల భద్రయ్య గుప్తా మాణిక్య లక్ష్మి,మల్యాల వెంకటేశం గుప్తా వాసవి,మల్యాల మణికంఠ గుప్తా,ఉపాధ్యాయులు ఆయిల్ రెడ్డి,కే విజయ్ కుమార్,ఈ ఆంజనేయులు,ఆర్ సంధ్యారాణి,గ్రామస్తులు జినుకల మోహన్,కోట వెంకటస్వామి,బోకూరి మల్లారెడ్డి,కత్తుల మాధవరెడ్డి,చేలుకల కమలాకర్ రెడ్డి,తాళ్లపల్లి పరశురాములు,పొద్దుటూరి విట్టలయ్య గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి భవన్ వేదికగా కమాండెంట్ పూనమ్ గుప్తా పెళ్లి!




**సత్యమేవ జయతే-న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో పెళ్లి భాజాలు మ్రోగనున్నాయి, రాష్ట్రపతి భవన్ లో సిఎస్ఓగా సేవలందిస్తున్న సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, పూనం గుప్తా వివాహానికి, ఈ అత్యున్నత స్థాయి భవనం వేదికగా నిలవనుంది, రాష్ట్రపతి భవన్ చరిత్రలో తొలిసారి ఓ అరుదైన ఘటన చోటు చేసుకోబోతుంది. గతంలో ఎప్పుడూలేని విధంగా ఓ మహిళా ఉద్యో గి వివాహానికి రాష్ట్రపతి భవనం వేదిక కానుంది. రాష్ట్రపతి వ్యక్తిగత భద్రతాధికారి సీఎస్ఓగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిని వివాహానికి భవన్ లో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇందుకు ప్రత్యేక అనుమతి ఇచ్చారు. దీంతో ఈనెల 12న భవన్ లోని మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్ లో సదరు ఉద్యోగి ని వివాహం జరగనుంది. ఇంతకీ.. రాష్ట్రపతి భవన్ లో పెళ్లిచేసుకోబోయే ఉద్యోగిని ఎవరు.. ఆమెతో పెళ్లిపీటలపై కూర్చునే వ్యక్తి ఎవరు.. ఎందుకని రాష్ట్రపతి ప్రత్యేకంగా ఆ ఉద్యోగిని వివాహాన్ని భవనంలో జరుపుకు నేందుకు అనుమతి ఇచ్చారు.. రాష్ట్రపతి వ్యక్తిగత భద్రతాధికారి (పీఎస్వో)గా విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా రాష్ట్రపతి భవన్ లోని మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్ లో వివాహం చేసుకోనుంది.

జమ్మూకశ్మీర్‌లో సీఆర్పీ ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ గా సేవలందిస్తున్న అవనీశ్ కుమార్ తో పూనమ్ గుప్తా వివాహం జరగనుంది. వరుడు కూడా సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కావడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారి వివాహం రాష్ట్రపతి భవన్ లో జరిగేందుకు ప్రత్యేక అనుమతి ఇచ్చారు.

అయితే, భద్రతాకారణాల దృష్ట్యా ఈనెల 12వ తేదీన జరిగే వారి వివాహానికి కుటుంబ సభ్యులు, కొద్దిమంది బంధువులు, అత్యంత సన్నిహితులకు మాత్రమే ఆహ్వానాలు వెళ్లాయి.

పూనమ్ గుప్తా స్వస్థలం మధ్యప్రదేశ్ రాష్ట్రం శివపురి జిల్లాలోని శ్రీరామ్ కాలనీ. ఆమె తండ్రి రఘువీర్ గుప్తా. ఆయన నవోదయ విద్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్నారు.

పూనమ్ గుప్తా ఆంగ్ల సాహిత్యంలో పోస్టు గ్రాడ్యుయేట్ చేశారు. ఆమె బీఈడీ పూర్తి చేశారు. 2018లో యూపీఎస్సీ నిర్వహించిన సీఏపీఎఫ్ పరీక్షలో 81వ ర్యాంక్ సాధించారు. అనంతరం సీఆర్పీఎఫ్ లో అసిస్టెంట్ కమాండెంట్ గా పోస్టింగ్ లభించింది. విధుల పట్ల పూనమ్ అంకితభావం, వృత్తి నైపుణ్యం, ఆమె ప్రవర్తన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆకట్టుకుంది.

ఆమె పెళ్లి గురించి తెలుసుకున్న ద్రౌపది ముర్ము.. రాష్ట్రపతి భవన్ లో వివాహం చేసుకునేం దుకు ప్రత్యేక అనుమతి ఇచ్చారు.

# నాపై ఫిర్యాదా చేసుకోమనండి..!?



**సత్యమేవ జయతే- హైదరాబాద్ :** ఏం చేశానని నాపై ఫిర్యాదు చేస్తారు..? చేసుకోమనండి.. నేనేమైనా పార్టీ మారుతానని చెప్పానా? లేక వారేమైనా నాతో అన్నారా..? లేక పార్టీలో అన్యాయం జరిగిందని నేనేమైనా చెప్పానా..? ఏం చేశానని నాపై ఫిర్యాదు చేస్తారు.. చేస్తే చేసుకోమనండి..!

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏళ్ల తరబడి కృషి చేస్తున్నా.. ఒక ముఖ్యమంత్రి వచ్చినప్పుడు బాధ్యతగల నాయకుడిగా, ఒక పాఠశాల పూర్వ విద్యార్థిగా, ఎంతో బాధ్యతగా, అనేక సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించాను. ఇది తప్పా..? దీనికే ఫిర్యాదు చేస్తారా..? నా సొంత పని ఏమైనా అడిగానా? పార్టీలో కొందరి బుద్ధి మారాలి ముందు ఒకలా వెనుక మరోలా ఉండడం కరెక్ట్ కాదు అంటూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈ అంశంపై అందే బాబయ్య మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. వెనుకబడిన వర్గాల నుండి రాజకీయంగా 40 ఏళ్లకు పైగా సుదీర్ఘ రాజకీయం చేస్తున్నానని ఎప్పుడు నిబద్ధతగా వ్యవహరిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీగా పోటీ చేసిన సమయంలో తాను ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీలో సేవలు అందించానని ఆ సమయంలో ఇరువురి మధ్య ఉన్న సాన్నిహిత్యం వల్ల తనతో ఆయన స్నేహపూర్వకంగా మాట్లాడడం జరిగిందని, అంతేకాకుండా ఆప్యాయంగా కౌగిలించుకున్నారని దీనికి పరేషాన్ అయితే ఎలా? అంటూ బాబయ్య పేర్కొన్నారు. తను లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణంతో పాటు ముదిరాజ్ సంఘానికి సంబంధించిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాల గురించి సీఎంకు వివరించడం జరిగిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదే సమయంలో తనతో ఉన్న రాజకీయ సానీహిత్యం ద్వారా కొన్ని క్షణాలు హాస్య భరితంగా అక్కడ సన్నివేశాలు జరిగాయని అంతేతప్ప ఇదేదో పెద్ద ఉపద్రవంలా భావించి తనపై ఢిల్లీకి ఫిర్యాదు చేస్తానని ఊరు పేరు లేనివారు చెబుతున్న వారిని చూస్తే జాలి వేస్తుందని ఆయన మీడియాకు వివరణ ఇచ్చారు.

తను తప్పు చేయను ఎవరితో అనిపించుకోనని.. రాజకీయ జీవితంలో ఎప్పుడు తప్పు చేయనని అన్నారు. పార్టీలో టికెట్ గతంలో తనకు వచ్చిందని రేపు వేరే వారికి కూడా రావచ్చని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుంటే పార్టీలో ఐకమత్యంగా ఒకరి సహకారం మరొకరికి ఉంటుందని ఇలాగే చేసుకుంటూ పోతే చివరికి శూన్యమని బాబయ్య వేదాంత ధోరణిలో మాట్లాడారు. అభివృద్ధిపై బాధ్యతాయుతంగా ప్రతిపక్ష పార్టీగా అదేవిధంగా పాఠశాల పూర్వ విద్యార్థిగా తనపై బాధ్యత ఉందని అందుకే సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడడం జరిగిందని బాబయ్య స్పష్టం చేశారు.

- నేను తప్పు చేయనప్పుడు "ఐ డోంట్ కేర్.."
- హుందాగా కనిపించడం కాదు వ్యవహరించాలి
- ఇంకా బుద్ధి మారకపోతే ఎలా..?
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు "అందె బాబయ్య" షాకింగ్ కామెంట్స్
- కొందరు పార్టీని బ్రష్టు పట్టించడానికి ప్రయత్నిస్తున్నారులి.

కొందరు పార్టీని బ్రష్టు పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని మండలాల అధ్యక్షులు ఎంపికలో కూడా కొంత రాజకీయం చేసినట్టు సూచన ప్రాయంగా అందే బాబయ్య చెప్పడం గమనార్హం. ఎవరేమనుకున్నా ఎలాంటి ఫిర్యాదు చేసినా తాను తప్పు చేయనప్పుడు ఎవరికి భయపడలేదని ఐ డోంట్ కేర్ అంటూ సెలవిచ్చారు..

# గుండె భద్రంగా వుంటేనే ఆరోగ్యం

- పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దాసరి ప్రసాద్ రావు - కేరళ హెల్త్ పాలసీ అమలు పరచాలి - నున్నా నాగేశ్వరరావు
- కాలుష్యం ద్వారా పెరుగుతున్న స్కిన్ ఎలర్జీలు - ప్రముఖ చర్మ వ్యాదుల డాక్టర్ కందుల రాధిక రాణి...






**సత్యమేవ జయతే -ఖమ్మం :** ప్రతి వ్యక్తి తన ఆరోగ్యం కాపాడుకోవాలంటే ముందు అత్యంత కీలకమైన గుండె ఆరోగ్యకరంగా వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిమ్స్ హాస్పిటల్ మాజీ డైరెక్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్, ప్రముఖ హార్ట్ డాక్టర్ దాసరి ప్రసాద్ రావు సూచించారు.గత ఎనిమిది సంవత్సరాలుగా బోడిపూడి విజ్ఞాన కేంద్రం, మరియు సిపిఎం పార్టీ ఖమ్మం టూ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నడుస్తున్న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా శనివారం మంచికంటి ఫంక్షన్ హాల్ ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. మెడికల్ క్యాంపులో 200 మంది పేషెంట్లకు హార్ట్ కు సంబంధించిన %జుజ+% ఉచితంగా తీయించి డాక్టర్ దాసరి ప్రసాద్ రావు సూచనలు సలహాలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హార్ట్ ఎటాక్ వస్తే ఖరీదైన ఆపరేషన్ గా భావించారని ఇప్పుడు ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ వైద్యం ద్వారా తక్కువ ఖర్చుతో ఆపరేషన్ లు చేయడానికి వీలు ఏర్పడింది అని పేర్కొన్నారు. పేదలకు పూర్తిగా వైద్యం అందించాలని కోరికతో తాను నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ గా వున్నపుడు పేషెంట్లు కోసం మౌలికమైన సౌకర్యాలు కోసం ప్రయత్నం చేశాను అని తెలిపారు. ప్రతి వ్యక్తి ఆహారం తీసుకొన్న తర్వాత కచ్చితంగా ఆహారం జీర్ణం కావడానికి వ్యాయామం చేయాలని కోరారు. రోజూ వారీ పనిలో భాగంగా వ్పిపిఎం వుండే విధంగా చూసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కరోనా సందర్భంలో అయినా లేదా మరే వేరే కొత్త వైరస్ రోగాలు వచ్చినా వాటిని సమర్ధవంతంగా తిప్పికొట్టడంలో గత పది సంవత్సరాలుగా కేరళ ముఖ్యమంత్రి విజయన్ లెఫ్ట్ ప్రభుత్వం ముందు వుంది అని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ హెల్త్ కేంద్రం వుంటుంది అని, జనరల్ డాక్టర్ తో ఉచితంగా టెస్ట్ లు కూడా గ్రామ పంచాయతీ హెల్త్ కేంద్రంలో వుంటాయని తద్వారా పేదలకు కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్ళాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ముఖ్యమైన నగరాల్లో ఆధునిక వైద్యం కూడా ఉచితంగా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని, ప్రధానంగా వైద్యుల కొరత, మందుల కొరత అక్కడ లేకుండా హెల్త్ రంగానికి తగిన నిధులు కేటాయించారు అని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు భర్తీ చేసి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని కోరారు.ఈ మెడికల్ క్యాంపు కు మరో ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ స్కిన్ డాక్టర్ కందుల రాధిక రాణి మాట్లాడుతూ సమాజం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో చర్మ వ్యాదులు ఎదుర్కొనే వారి సంఖ్య బాగా పెరిగింది అని, రానున్న కాలంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే ఒత్తిడికి దూరంగా ఉండాలని సూచించారు. నగరాల్లో కాలుష్యం పెరగటం వల్ల కూడా శరీరంపై చర్మ వ్యాదుల ప్రభావం పడుతుందని, సరైన ఆహారం తీసుకోవడం ద్వారా స్కిన్ ఎలర్జీలను ఎదుర్కోవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ తదితర అనారోగ్య సమస్యలకు డాక్టర్ లు పరిక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. మరియు కంటి, చెవి,ముక్కు గొంతు, అలాగే చర్మవ్యాధులకు పరిక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ చీకటి భారవి , డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ జి.రాజేష్, పార్టీ ఖమ్మం, పాలేరు డివిజన్ కార్యదర్శిలు వై.విక్రమ్, బండి రమేష్,నాయకులు వై.శ్రీనివాసరావు, పి ఝాన్సీ, పారుపల్లి అరుణ, %వీ% సుబ్బారావు , %ూఖ% అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బోడపట్ల సుదర్శన్, పగడాల నాగేశ్వరరావు, శ్రీదేవి , నర్రా రమేష్, శివనారాయణ, పామర్తి వాసు, కళ్యాణం నాగేశ్వరరావు , పి కృష్ణ రావు, పి వాసు , స్వామి, జె వెంకన్న బాబు, %ఎష్ట్ర% భద్రం, డి వీరబాబు, నాగరాజు , తదితరులు పాల్గొన్నారు




# 'నిర్మలమ్మ బడ్జెట్‌పై

## - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అసంతృప్తి



**సత్యమేవ జయతే -కామారెడ్డి :** దేశంలో మైనార్టీలు దళితులు మహిళలు తమ భద్రతపై ఆందోళన చెందుతున్నారని, కానీ బడ్జెట్‌లో మహిళల భద్రత ఊసెత్తలేదని అన్నారు.ఆంధ్ర, బీహార్ కు ప్రకటించిన దాంట్లో తెలంగాణకు 25 శాతం కూడా ప్రకటించలేదు. వారికి ఎందుకిచ్చారు అని మేము అడగటం లేదు మాకు కూడా న్యాయం చేసి సమానంగా నిధులు ప్రకటించి వుంటే బాగుండేది ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణను మరోసారి విస్మరించారని మండిపడ్డారు.

రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, ట్రిపుల్ ఐటీ సంస్థలను కేటయించాలని ఎప్పటినుంచో అడుగుతున్నా ఈ బడ్జెట్‌లో కూడా కేటాయించలేదన్నారు.

జిల్లాకో నవోదయ విద్యాలయం కేటయించాలన్న మా వినతిని పెడచెవినపెట్టారని ఆరోపించారు.

అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూల్స్ ఉన్నాయి.. తెలంగాణ ఈ బడ్జెట్‌లో కూడా సైనిక్ స్కూల్‌కు నోచుకోలేదన్నారు.

తెలంగాణలో బీజేపీ నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి 8 మంది ఎంపీలున్నా రాష్ట్రానికి దక్కిందేమీ లేదన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు లోక్‌సభలో కేంద్రాన్ని నిలదీయాలి

రాజ్యసభలో మా సభ్యులు తెలంగాణకు దక్కాల్సిన ప్రయోజనాలపై కేంద్రంపై పోరాడుతున్నారు త్వరలో ఎన్నికలు జరిగే బీహార్ రాష్ట్రానికి వరాలు ప్రకటించారని ఆరోపించారు.

ఎన్నికలుంటేనే రాష్ట్రాలను పట్టించుకుంటామన్న వైఖరి సరికాదని, మోడీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంటారు. కానీ అన్ని రాష్ట్రాలను ఒకేలా చూడడం లేదని ఆరోపించారు. మధ్యతరగతి ప్రజలకు ఇన్‌కమ్ టాక్స్‌లో ఊరటనివ్వడాన్ని ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయానికి గతంతో పోలిస్తే కొంత తోడ్పాటు లభించిందని, అయినా ఇది సరిపోదన్నారు.

పదేళ్లుగా మోడీ పేద, మధ్యతరగతి ప్రజలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం, కొంతమంది దగ్గరే సంపద కేంద్రీకృతమైన ధోరణి పెరుగుతోందని వెల్లడించారు.

బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు.

# ఎప్పటి మాదిరే తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగింది

## - కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**సత్యమేవ జయతే -కూకట్ పల్లి :** మోడీ దేశానికి ప్రధానమంత్రి లా కాకుండా ఇంకా ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అనే భావిస్తున్నారని రమేష్ గారు ధ్వజమెత్తారు ప్రత్యర్థి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ప్రతిసారి మొండి చేయి చూపటం మోడీకి అలవాటుగా మారిందన్నారు. మోడీ చేతుల్లో కీలు బొమ్మగా మారిన నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కనీస స్థాయిలో కూడా నిధులు విదల్చలేదని విమర్శించారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేసి పోయిందని అలాంటి పరిస్థితుల్లో మోడీ రాష్ట్రానికి పెద్దన్నలా ఉండి నిధులు కేటాయించి ఆదుకోవాల్సింది పోయి పెద్ద మొండి చేయి చూపించారని రమేష్ గారు తీవ్రంగా విమర్శించారు. భవిష్యత్తులోనైనా మోడీ ఇలాంటి పక్షపాత ధోరణిని విడనాడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఈ బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకుందని ఆశలన్నీ అడియాసల య్యాయన్నారు. ఏ ఒక్క శాఖకు కనీస స్థాయిలో నిధులు కేటాయింపు జరగలేదని పేర్కొన్నారు.

# ఆలయం కనిపిస్తే విలయం.. బరితెగించిన బంగ్లాదేశ్



**బంగ్లాదేశ్:** నోబెల్ శాంతి బహుమతి అందుకున్న ప్రముఖుడి సారధ్యంలోని సర్కారు.. పిచ్చోడి చేతిలో రాయిగా మారిపోయింది. అక్కడి అల్పసంఖ్యాక వర్గాలపై మత విద్వేషం బుసలు కొడుతోంది. సనాతన ధర్మ ప్రచారకుడిపై దేశద్రోహి ముద్రవేసింది. ఆయనకు న్యాయం జరగనివ్వకుండా.. లాయర్ల రక్తం కళ్లచూస్తోంది. ఆలయం కనిపిస్తే చాలు.. విలయం సృష్టిస్తోంది. చివరికి మన మువ్వన్నెల జెండాని కూడా భరించలేకపోతోంది. బంగ్లాదేశ్‌లో సిట్యువేషన్ ఔటాఫ్ కంట్రోల్. ఇప్పుడేం చేయబోతోంది కేంద్రంహిందూధర్మంపై మాట్లాడటమే ఆయన నేరం. బాధితులపక్షాన పోరాడటమే ఆయన చేసిన ద్రోహం. చిన్మయ్ కృష్ణదాస్‌కోసం వచ్చిన లాయర్.. ఐసీయూలో చావుబతుకుల్లో ఉన్నారు. వాదించేందుకు ఒక్క లాయర్ కూడా ముందుకు రాలేనంత.. భీతావహ వాతావరణాన్ని సృష్టించింది బంగ్లాదేశ్. ఇస్కాన్ ఎకౌంట్లను ఫ్రీజ్‌చేసింది. జర్నలిస్టులు, టూరిస్టులను కూడా టార్గెట్ చేసుకుంటోంది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నా.. చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లే ఉంది. చిన్నసాయం చేస్తేనే ఎవరికైనా జీవితాంతం ఆ కృతజ్ఞత ఉంటుంది. కానీ స్వేచ్ఛావాయువులు ప్రసాదించిన భారత్‌పైనే పొరుగుదేశం విషం కక్కుతోంది. దేశంలో మైనారిటీలుగా ఉన్న హిందువులపై మత విద్వేషంతో విరుచుకుపడుతోంది. పరమపవిత్రంగా భావించే ఆలయాలపైనా దాడులకు తెగబడుతోంది. భారత జాతీయపతాకాన్ని అవమానిస్తోంది. హిందువుల రక్షణకు గొంతెత్తిన చిన్మయ్ కృష్ణదాస్‌ని దేశద్రోహి ముద్రవేసి జైల్లోవేసిన ప్రభుత్వం..చివరికి న్యాయ సహాయం కూడా అందకుండా చేస్తోంది.చిన్మయ్ కృష్ణదాస్ బెయిల్ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరగాల్సి ఉంది. కానీ చిన్మయ్‌కోసం వచ్చిన లాయర్ చావుబతుకుల మధ్య ఐసీయూలో ఉన్నారు. ప్రభుత్వ ప్రేరేపిత విద్వేషంలో కన్నూమిన్నూగనని అల్లరి మూకలు ఆ లాయర్‌పై దాడిచేశాయి. దీంతో బంగ్లాదేశ్ కోర్టులో చిన్మయ్ తరపున వాదించేందుకు ఎవరూ సాహసించలేకపోయారు. ప్రభుత్వం సమయం కోరటంతో చిన్మయ్ బెయిల్ పిటిషన్ విచారణని జనవరి 2కి వాయిదా వేసింది న్యాయస్థానం. చిన్మయ్ కృష్ణదాస్ బెయిల్ పిటిషన్‌ని కొందరు లాయర్లు వ్యతిరేకించారు. గతవారం దేశద్రోహం నేరంమోపి చిన్మయ్ కృషదాస్‌ని అరెస్ట్‌చేసింది బంగ్లాదేశ్ ప్రభుత్వం. ఇస్కాన్ సంస్థ దూరంపెట్టినా.. బంగ్లాదేశ్‌లో హిందూసమాజానికి అండగా నిలుస్తున్నారు చిన్మయ్. యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వానికి ఇది కంటగింపైంది.చిన్మయ్‌దాస్‌ని విచారణ కోసం మొదటిసారి కోర్టుకు తీసుకువచ్చినప్పుడు ఆయన మద్దతుదారులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా జరిగిన హింసలో ప్రభుత్వ న్యాయవాది మరణించారు. దీంతో ఈ ఘర్షణలను అడ్డుపెట్టుకుని పదులసంఖ్యలో భారతీయులపై కేసులు పెట్టింది బంగ్లాదేశ్ ప్రభుత్వం. చిన్మయ్ కృష్ణదాస్ తరపున వాదించేందుకు వచ్చిన న్యాయవాది రామెన్‌రాయ్ దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. చిన్మయ్ బెయిల్ పిటిషన్ విచారణకు రావడానికి 24గంటల ముందు ఆయనతో పాటు 71 మందిపై మరో కేసు పెట్టారు. నాన్ బెయిలబుల్ సెక్షన్‌తో పాటు పేలుడు పదార్థాల చట్టం కింద అభియోగాలు మోపారు. చిన్మయ్‌పై కొత్త కేసుతో.. ఆయన్ని జైలు నుంచి విడుదల చేసే ఆలోచన బంగ్లాదేశ్‌కి లేనట్లే కనిపిస్తోంది.

షేక్ హసీనా ప్రభుత్వంపై తిరుగుబాటు సమయంలో హిందువులతో పాటు, ఆలయాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడ్డాయి అల్లరిమూకలు. మధ్యంతర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హిందువులపై, ఆలయాలపై వరుస దాడులు జరుగుతూనే ఉన్నాయి. మైనారిటీలపై దాడులు, గృహ దహనాలు, అఘాయిత్యాలు, ఆకృత్యాలకు అంతు లేకుండా పోతోంది. మరోవైపు హిందూ సన్యాసులను అరెస్ట్ చేసి జైలుకు తరలిస్తున్నారు. చిన్మయ్ అరెస్ట్‌పై భారత్‌లో కూడా నిరసనలు పెల్లుబుకుతున్నా.. మతమౌఢ్యం తలకెక్కిన బంగ్లాదేశ్ మూరంగా ముందుకెళ్తోంది.న్మయ్‌పై కొత్త కేసు పెడుతూ కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది బంగ్లా సర్కారు. ఆయన శిష్యుల్ని కూడా నీడలా వెంటాడుతోంది. అదే సమయంలో ఇస్కాన్‌ని లక్ష్యంగా చేసుకుంది. ఇస్కాన్‌తో అనుసంధానమైన 17 బ్యాంకు ఖాతాలను నెలరోజులపాటు ఫ్రీజ్ చేయాలని ఆదేశించారు బంగ్లాదేశ్ అధికారులు. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్‌నెస్‌ని బ్యాన్ చేయాలని దాఖలైన పిటిషన్‌ని బంగ్లాదేశ్ హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఇస్కాన్ బ్యాంక్ ఎకౌంట్లని సీజ్ చేయాలని.. బంగ్లాదేశ్ ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ బ్యాంకులను ఆదేశించింది. హరేకృష్ణ నినాదంతో ప్రపంచమంతా విస్తరించిన ఇస్కాన్‌పై మతతత్వ సంస్థ అనే ముద్రేస్తోంది బంగ్లాదేశ్.హిందూసంస్థలే కాదు భారతీయులంటేనే విషంకక్కేంతగా బంగ్లాదేశ్‌లో ఉన్మాదం పెరిగిపోతోంది. భారతీయ టీవీ ఛానళ్ల ప్రసారాలను తక్షణమే నిషేధించాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై హైకోర్టులో దాఖలైన రిట్ పిటిషన్‌ని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణకు స్వీకరించింది. భారత టీవీ ఛానళ్లు బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయని పిటిషనర్ ఆరోపించారు. మరోవైపు ప్రముఖ హిందూ మహిళా జర్నలిస్టుపై బంగ్లాదేశ్‌లో దాడికి తెగబడింది అల్లరిమూక. సీనియర్ జర్నలిస్టు మున్నీ సాహా భారతీయ ఏజెంట్ అని ఆరోపిస్తూ ఢాకాలో ఓ గుంపు ఆమెపై దాడికి ప్రయత్నించింది. దీంతో పోలీసులు ఆమెను రక్షించారు. సాహా నాలుగు కేసుల్లో నిందితురాలిగా ఉన్నారంటున్న పోలీసులు.. దాడికి దిగినవారిని మాత్రం అరెస్ట్‌చేయలేదు. కొన్నాళ్లక్రితం ఢాకాలో భారత పర్యాటకుడిని స్థానికులు దారుణంగా కొట్టారు. అగర్తలా నుంచి కోల్‌కతా వెళ్తున్న బస్సుపైనా దాడికి తెగబడ్డారు. బంగ్లాదేశ్‌లో దాడులు శృతిమించటంతో భారత్‌లోనూ నిరసనలు పెల్లుబుకుతున్నాయి.

బంగ్లాదేశ్‌లో భారతీయులపై దాడులతో ఈశాన్య రాష్ట్రమైన త్రిపుర సంచలన నిర్ణయం తీసుకుంది. 135 కోట్ల విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలని బంగ్లాదేశ్‌కు అల్టిమేటం ఇచ్చిన త్రిపుర.. తమ ఆస్పత్రుల్లో బంగ్లాదేశ్ రోగులకు చికిత్స నిలిపేస్తున్నట్లు ప్రకటించింది. నిరసన సందర్భంగా అగర్తలాలోని బంగ్లాదేశ్ అసిస్టెంట్ హైకమిషనర్ కార్యాలయంపై కొందరు దాడికి ప్రయత్నించటంతో కేంద్రం అలర్ట్ అయింది. కోల్‌కతాలోని జేఎన్ రాయ్ ఆసుప్రతి కూడా బంగ్లాదేశ్ పేషెంట్లను చేర్చుకోవడం లేదు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై అకృత్యాలు, త్రివర్ణపతాకాన్ని అగౌరవరపచినందుకు నిరసనగా ఆస్పత్రి యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. బంగ్లాలో హిందువులపై దాడులకు నిరసనగా తెలుగురాష్ట్రాల్లోనూ నిరసనలు మొదలయ్యాయి.

షేక్ హసీనాని గద్దెదించేందుకు బంగ్లాదేశ్‌లో ఆగస్టులో భారీ హింస చెలరేగింది. ఆ సమయంలోనే అక్కడి నుంచి దాదాపు 7వేలమందికిపైగా భారతీయ విద్యార్థులు తిరిగొచ్చారు. అక్కడ పరిస్థితి అదుపుతప్పుతుండటంతో మిగిలిన విద్యార్థులు కూడా స్వదేశానికి వచ్చే ప్రయత్నాల్లో ఉన్నారు. బంగ్లాదేశ్ పరిణామాలు ఆ దేశ అంతర్గత వ్యవహారమని భారత్ వ్యాఖ్యానించినా, అక్కడి మైనారిటీల భద్రతపై మొదట్నించీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. అల్పసంఖ్యాక వర్గాల రక్షణ బంగ్లాదేశ్ ప్రభుత్వ బాధ్యతని తాజాగా పార్లమెంటులో భారత ప్రభుత్వం స్పష్టంచేసింది. వాస్తవానికి బంగ్లాలో మైనారిటీల్ని భద్రంగా చూసుకుంటామని యూనస్ స్వయంగా ప్రధానికి ఫోన్ చేసి హామీ ఇచ్చారు. కానీ ఆయన తాత్కాలిక ప్రభుత్వాధినేతగా బాధ్యతలు చేపట్టాకే బంగ్లాలో మతఛాందసవాద శక్తులు బలం పుంజుకుంటున్నాయి.

రాజకీయసంక్షోభం తర్వాత సొంతింటిని చక్కబెట్టుకోలేని బంగ్లాదేశ్ చీటికిమాటికీ మనమీదపడి ఏడుస్తోంది. బంగ్లాదేశ్ హింసపై త్రిపురలో నిరసనలో కొందరు.. అగర్తలాలో బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనపై ఢాకాలోని భారత్ హైకమిషనర్‌కి సమన్లు జారీచేసింది బంగ్లాదేశ్. ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తామని హామీఇచ్చిన భారత్.. చర్యలకు ఉపక్రమించింది. రెండ్నెల్లక్రితం కూడా బంగ్లాదేశ్.. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన వ్యక్తంచేసింది. జారండ్ ప్రచారంలో బంగ్లాదేశీయుల గురించి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఢాకాలోని భారత డిప్యూటీ హైకమిషనర్‌ని పిలిపించి, నిరసన తెలియజేస్తూ లేఖ అందించింది. రెండు దేశాలమధ్య దౌత్యసంబంధాలను దెబ్బతీసేలా ఉన్నాయి బంగ్లా చర్యలు.దేశంలోని మైనారిటీలను దాడులతో భయభ్రాంతులకు గురిచేస్తూ అదేదో తన అంతర్గత వ్యవహారమన్నట్లు సమర్థించుకుంటోంది బంగ్లాదేశ్. మాజీ ప్రధాని హసీనాని తమకు అప్పగించాలని ఒత్తిడితెస్తోంది. దేశం విడిచి పారిపోయిన హసీనాకు భారత్ ఆశ్రయం కల్పించడం బంగ్లాదేశ్‌కి మింగుడుపడటం లేదు. హసీనా అధికారంలో ఉండగా రెండు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాయి. బంగ్లాదేశ్‌లో ఆగస్టు సంక్షోభం తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. తాత్కాలిక ప్రభుత్వాధినేతగా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ యూనస్ అతివాదులు చెప్పినట్లు ఆడుతున్నారు. దీంతో బంగ్లాదేశ్‌లో పరిస్థితులు రోజురోజుకీ దారుణంగా మారుతున్నాయి.

విద్యార్థుల ఆందోళనలతో ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా ఆగస్టు 5 నుంచి భారత్‌లో తలదాచుకుంటున్నారు. నిరసనల సమయంలో అవామీ లీగ్ మద్దతుదారులైన మైనారిటీలు, వారి ప్రార్థనా మందిరాలపై పెద్దఎత్తున దాడులు జరిగాయి. పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వం హసీనాపై హత్య, ఇతర అభియోగాలతో కేసులు నమోదు చేసింది. అమాయకుల ప్రాణాలు పోవద్దనే తాను దేశంవిడిచానన్నారు హసీనా. బంగ్లాదేశ్‌లో అనిశ్చితికి తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనసే కారణమని నిందించారు. చిన్మయ్ అరెస్ట్‌ని తప్పుపట్టిన హసీనా ఆయన విడుదలకు డిమాండ్ చేశారు. దీంతో బంగ్లాదేశ్ పాలకులు అసహనంతో రగిలిపోతున్నారు.

బంగ్లాదేశ్ కొత్త దేశంగా ఏర్పడి ఈ డిసెంబర్ 16 నాటికి 53 ఏళ్లు పూర్తవుతాయి. భారత్ చొరవతోనే పాకిస్తాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్రదేశంగా ఆవిర్భవించింది. కానీ ఇప్పుడదే బంగ్లాదేశ్.. చరిత్రను మరిచి పాకిస్తాన్‌ని ఆదర్శంగా తీసుకుంటోంది. బంగ్లాదేశ్ జాతి పితగా భావించే ముజీబ్ర్ రెహ్మాన్ విగ్రహాన్ని కూల్చివేతతోనే ఆయన ఆశయాలను బంగ్లాదేశ్ కాలరాచింది. భారత్‌పై విషంచిమ్మే పాకిస్తాన్‌తో చేతులు కలిపేందుకు బంగ్లాదేశ్ ప్రయత్నిస్తోంది. 53 ఏళ్ల బంగ్లాదేశ్ చరిత్రలో తొలిసారిగా కరాచీ పోర్టు నుంచి బంగ్లాదేశ్ పోర్టుకు కార్గో నౌక రావడం.. ఆ రెండు దేశాల మధ్య లోపాయికారీ ఒప్పందాలకు నిదర్శనం. మొన్నటిదాకా భారత్‌తో స్నేహపూర్వకంగా ఉంటూ పాకిస్తాన్‌ను హసీనా దూరం పెడితే.. యూనస్ సర్కారు అందుకు విరుద్ధంగా భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతోంది.

బంగ్లాదేశ్‌లో ఈ ఏడాది ఆగస్టు నుంచి అక్కడి మైనారిటీలపై రెండు వేలకు పైగా దాడులు జరిగాయి. దాదాపు డెబ్భైకి పైనే ప్రార్థనా మందిరాలపై అల్లరి మూకలు దాడులకు తెగబడ్డాయి. బంగ్లాదేశ్‌తో 4వేల96 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటోంది భారత్. ఆగస్టులో బంగ్లాదేశ్ సంక్షోభంతో వేలమంది మనదేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. బంగ్లాదేశ్‌లో మత శక్తులు విజృంభిస్తే ఈశాన్య రాష్ట్రాల్లో ఉగ్రవాదం బలపడే ప్రమాదం ఉంది. గుంటనక్కలా కాచుకుని కూర్చున్న చైనా బంగ్లాపై పట్టుసాధిస్తే మనకు కొత్త సవాళ్లు తప్పవు. పాకిస్థాన్‌లాగే బంగ్లాదేశ్ మత ఛాందసత్వంలో కూరుకుపోతే ఆ దేశం పతనం అనివార్యమైనా.. అది మన దేశ భద్రతకు కూడా ప్రమాదమేనన్న ఆందోళన కూడా ఉంది.

బంగ్లాదేశ్ పరిణామాలను భారత్ నిశితంగా గమనిస్తోంది. దౌత్య సంబంధాలు క్షీణించకుండా బంగ్లాదేశ్ వ్యవహారంలో జాగ్రత్తగా అడుగులేస్తోంది భారత ప్రభుత్వం. బంగ్లాదేశ్‌లో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాన్ని మోహరించాలని డిమాండ్ చేస్తున్నారు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ. లోక్‌సభలో బంగ్లాదేశ్ అంశాన్ని లేవనెత్తింది తృణమూల్ కాంగ్రెస్. కేంద్రం మౌనం వీడి బంగ్లాదేశ్ పరిణామాలపై సభలో స్పందించాలన్నారు విపక్ష నేతలు. దేశంలోని మైనార్టీలను రక్షిస్తామని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం గతంలో చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలంటోంది భారత్. హిందువులపై, ఆలయాలపై జరుగుతున్న దాడులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మైనార్టీలతోపాటు పౌరుల ప్రాణాలను, స్వేచ్ఛను కాపాడే బాధ్యత ఢాకాదేనని పార్లమెంట్‌లో స్పష్టంచేశారు విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడేందుకు భారత్ చొరవచూపాలంటున్న బంగ్లాదేశ్.. తన దేశంలో పరిస్థితులను అదుపులో పెట్టే ప్రయత్నం మాత్రం చేయడంలేదు.

# రూ.40 వేల కోట్ల ఆస్తిని వదిలి బౌద్ధ సన్యాసిగా..



కానీ, విలాసాలు క్షణికానందమేనని భావించాడు. బౌద్ధ భిక్షువులను చూసి సరదాగా సన్యాసిగా మారిన అతడికి అందులోనే నిజమైన ఆనందం ఉందని తెలుసుకున్నాడు. దీంతో 40 వేల కోట్ల రూపాయల సామ్రాజ్యాన్ని వదిలి శాశ్వతంగా సన్యాసం స్వీకరించాడు. నిత్యం జోలె పట్టుకుని భిక్షాటన చేస్తున్నాడు. అతడే మలేషియాలో మూడో అతిపెద్ద బిలియనీర్, భారత సంతతికి చెందిన ఆనంద్ కృష్ణన్ ఏకైక కుమారుడు వెన్ అజాన్ సిరిపన్యో. అజాన్ 20 ఏళ్ల కిందట 18 ఏళ్ల వయసులో థాయ్ రాజవంశీకురాలైన తన తల్లి కుటుంబానికి నివాళులర్పించేందుకు థాయిలాండ్ వెళ్లారు. ఆ పర్యటనే అతడి జీవితాన్ని మలుపు తిప్పింది. అక్కడి బౌద్ధ భిక్షువులను చూసి ప్రేరణ పొందాడు. సరదా కోసం తానూ సన్యాసిగా మారాలనుకున్నాడు. కానీ, నిజంగానే సన్యాసం వైపు ఆకర్షితుడై.. ఏకంగా రూ. 40 వేల కోట్ల సామ్రాజ్యాన్ని వదులుకున్నాడు. తన ఆధ్యాత్మిక మార్గానికి ఇవన్నీ అడ్డుగా భావించిన అజాన్ ఇంటి నుంచి దూరంగా వచ్చేశాడు.

## ష్ణ దాస్ కేసు విచారణ.. బెయిల్ అడ్డుకునేలా బిగిస్తున్న ఉచ్చు.. 24 గంటల క్రితం మళ్ళీ నాన్ బెయిలబుల్ కేసు నమోదు..



బంగ్లాదేశ్ లోని హిందూ సన్యాసి చిన్మోయ్ కృష్ణ దాస్ దేశ ద్రోహం సహా పలు ఆరోపణలపై అరెస్టయ్యారు. చిట్టగాంగ్ పోలీసులు అతన్ని గత వారం అరెస్టు చేశారు. మర్నాడు చిన్మోయ్ దాస్ బెయిల్ దరఖాస్తు తిరస్కరించబడింది. బంగ్లాదేశ్ కోర్టు జైలు కస్టడీని ఆదేశించింది. అయితే ఈ రోజు చిన్మోయ్ దాస్ కేసు కోర్టు విచారణకు రానుండగా ఇప్పుడు మళ్ళీ కేసు నమోదైంది.

%బంగ్లాదేశ్ లో మధ్యంతర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హిందువులపై, హిందూ ఆలయాలపై వరస దాడులు జరుగుతూనే ఉన్నాయి. మరోవైపు హిందూ సన్యాసులను అరెస్ట్ చేసి జైలుకు తరలిస్తున్నారు. గత వారంలో అరెస్ట్ అయిన సన్యాసి చిన్మోయ్ కృష్ణ దాస్ బెయిల్ కేసు ఈ రోజు కోర్టులో విచారణ రానుంది. అయితే ఇలా విచారణకు రావడానికి 24 గంటల ముందు సన్యాసి చిన్మోయ్ కృష్ణ దాస్‌పై మళ్లీ కేసు నమోదైంది. ఈసారి కూడా చిన్మోయ్ కృష్ణ దాస్ సహా మొత్తం 71 మందిపై నాన్ బెయిలబుల్ క్లాజ్ కింద కేసు నమోదు చేశారు. చిట్టగాంగ్‌లోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో సోమవారం కొత్తగా కేసు నమోదైంది. ఇనాముల్ హక్ చౌదరి అనే స్థానికుడు నాన్ బెయిలబుల్ సెక్షన్‌తో పాటు పేలుడు పదార్థాల చట్టం కింద కేసు నమోదు చేశాడు. చిన్మోయ్ కృష్ణ దాస్‌తో పాటు ఛత్ర లీగ్, జుబా లీగ్‌లపై కూడా కేసు నమోదైంది.

రెచ్చగొట్టే ప్రసంగాలు, విధ్వంసకర ఘటనలను చార్జిషీట్‌లో ప్రస్తావించారు. చిన్మోయ్ కృష్ణ దాస్ బెయిల్ కేసు ఈరోజు మంగళవారం విచారణకు రానుంది. అయిత సరిగ్గా 24 గంటల ముందు చిన్మోయ్ దాస్ సహా పలువురిపై కొత్త కేసు నమోదు కావడంతో సనాతన వాసులు కదిలారు. చిన్మోయ్ కృష్ణ దాస్‌కు బెయిల్‌పై ఎట్టిపరిస్థితుల్లోనూ ఇవ్వాలని అనుకోవడం లేదని.. జైలు నుంచి ఆయని బయటకు విడుదల చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని.. అందుకనే పరిపాలన అధికారులు పలు కారణాలు చూపిస్తున్నారని ఆ దేశంలోని హిందువులు భావిస్తున్నారు.

చిన్మోయ్ కృష్ణ దాస్ జాతీయ జెండాను అపవిత్రం చేయడంతో సహా పలు ఆరోపణలపై అరెస్టయ్యారు. చిట్టగాంగ్ పోలీసులు రాజధాని ఢాకా సమీపంలో గత వారం అరెస్టు చేశారు. బెయిల్ తిరస్కరణకు గురి కావడమే కాదు బంగ్లాదేశ్ కోర్టు జైలు కస్టడీని ఆదేశించింది. దీంతో బంగ్లాదేశ్‌లోని మైనారిటీ హిందువులు నిరసనలకు దిగారు. ప్రపంచవ్యాప్తంగా చిన్మోయ్ కృష్ణ దాస్ విడుదల చేయాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నాయి. అందువల్ల అంతర్జాతీయ సమాజం కూడా మంగళవారం రోజున జరగనున్న విచారణపై దృష్టి సారించింది. ఆ దేశంలో జరుగుతున్న సంఘటనలను పరిశీలిస్తోంది.బంగ్లాదేశ్‌లోని హిందూ వర్గ సంప్రదాయవాదులు చిన్మోయ్ కృష్ణ దాస్‌ను విడుదల చేయరని భయపడుతున్నారు. అందుకనే బంగ్లాదేశ్‌లో పెద్ద ఎత్తున ఉద్యమాలు, నిరసనలు వెల్లువెత్తే అవకాశం ఉంది. కాగా బెయిల్ కేసుకు ముందు చిన్మోయ్ కృష్ణ దాస్ న్యాయవాదిపై దాడి జరిగిందని ఇస్కాన్ పేర్కొంది. లాయర్ తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో ఐసియులో చికిత్స పొందుతున్నట్లు ఇస్కాన్ ప్రతినిధి తెలిపారు.

## హ్యారీపోటర్ క్రేజ్ ఇంకా తగ్గలేదు.. అధిక ధరకు అమ్ముడైన ఈ బుక్కే సాక్ష్యం !!

క్రిస్టీన్ మెక్‌కల్లోచ్ తన కుమారుడు ఆడమ్ కోసం 1997లో స్ట్రాట్‌ఫోర్డ్-అపాన్-అవాన్ పుస్తక దుకాణం నుంచి ఈ అరుదైన మొదటి ఎడిషన్ కాపీని కొనుగోలు చేశారు. హాన్సన్స్ ఆక్షనీర్స్ ప్రకారం 1997లో తొలిసారిగా బ్రిటిష్ రచయిత జేకే రౌలింగ్ రచించిన ఈ ఫస్ట్ ఎడిషన్ బుక్‌ను కేవలం 500 హార్డ్‌బ్యాక్ కాపీలు మాత్రమే ముద్రించారు. అందులో ఈ పుస్తకం ఒకటి. డెర్బీషైర్‌లోని టాన్స్లీకి చెందిన ఆడమ్ మెక్‌కల్లోచ్%ొ% ఈ కాపీని తన ఇంటి మెట్ల క్రింద ఉన్న అల్మారాలో భద్రపరిచారు. 2020 లాక్‌డౌన్ సమయంలో ఈ మొదటి ఎడిషన్‌ల విక్రయాల గురించి తెలిసింది. తాజాగా దానిని వేలానికి పెట్టడంతో ఓ బిడ్డర్ 36వేల పౌండ్లు చెల్లించి కొనుగోలు చేశాడు.

## చెత్త సంచిలో రూ.5900 కోట్లు పడేసిన మహిళ.. చివరికి ??

ఎందుకంటే హార్డ్‌డ్రైవ్ ఉన్న ఆ బ్యాగ్ వేల్స్‌లోని న్యూపోర్ట్‌లో చెత్త డంపింగ్ యార్డ్‌లో లక్ష టన్నుల చెత్త కింద ఉందట. అయినప్పటికీ దానిని తీసుకునే తీరుతానంటున్నాడు ఆమె మాజీ పార్ట్‌నర్. ఆమె పేరు హాల్‌ఫినా ఎడ్డీ ఇవాన్స్. ఒకప్పుడు జేమ్స్ హెూవెల్స్‌తో కలిసి జీవించేది. ఈ క్రమంలో ఒకరోజు ఇంటిని శుభ్రం చేస్తూ చెత్తనంతా ఓ సంచిలో వేసి జేమ్స్ చేతికి ఇచ్చి పడేయమన్నాడు. అతడు చెప్పాడు కదా అని దానిని తీసుకెళ్లి బయటపడేసింది. అయితే, ఆ చెత్త సంచిలోకి పొరపాటున హార్డ్‌డ్రైవ్ కూడా వెళ్లిపోయింది. ఆ విషయాన్ని ఇద్దరూ గుర్తించలేకపోయారు. అసలు విషయం తెలిశాక ఇప్పుడు ఇద్దరూ గుండెలు బాదుకుంటున్నారు. అయితే, ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. లక్ష టన్నుల చెత్తకిందకు అది చేరుకుంది. అయితే, ఈ విషయంలో తన తప్పేమీ లేదని ఇవాన్స్ చెబుతోంది.




ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోను చూస్తే షాక్‌తో కళ్లు బైర్లు కమ్మాల్సిందే. ఆ వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఓ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో ఆ వీడియో షేర్ అయింది. వైరల్ అవుతున్న ఆ వీడియో ప్రకారం.. అమెరికాలోని ఉటా రాష్ట్రం సాల్ట్ లేక్ సిటీలో ఓ యువతి ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి హల్‌చల్ చేస్తోంది. ఎలక్ట్రిక్ వైర్లపై పాకింది. ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి ఫోజులిచ్చింది. ఆమెను గమనించిన వారు వెంటనే ఎలక్ట్రిక్ డిపార్ట్‌మెంట్ వారికి ఫిర్యాదు చేశారు. వారు వెంటనే ఆ ప్రాంతంలో విద్యుత్తు సరఫరాను నిలిపివేశారు. సిబ్బంది అక్కడకు చేరుకుని ఆ అమ్మాయిని బలవంతంగా కిందకు దించారు. ఆమె చేసిన చర్య వల్ల దాదాపు 800 ఇళ్లకు చాలా సేపు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. స్థానికులు ఆ యువతిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## వినూత్న రీతిలో బడ్జెట్ 2025కి స్వాగతం పలికిన సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్.. అందులోని సందేశం ఏంటంటే..




ఈ ముఖ్యమైన రోజును ఒడిశాకు చెందిన ప్రముఖ చిత్ర కళాకారుడు, సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ తన ప్రత్యేకమైన కళ ద్వారా ఈ రోజు బడ్జెట్‌ను స్వాగతించారు. పూరీ బీచ్‌లో 4 టన్నుల ఇసుకను ఉపయోగించి 2025 బడ్జెట్‌ను వర్ణించే అద్భుతమైన కళాఖండాన్ని అతను రూపొందించాడు. దానిపై 'వెల్‌కమ్ యూనియన్ బడ్జెట్ 2025' అంటూ ఇసుకతో అద్భుతంగా లిఖించాడు. 2025-26 సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి1 శనివారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కేంద్రబడ్జెట్ యావత్ దేశప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. ఈ ముఖ్యమైన రోజును ఒడిశాకు చెందిన ప్రముఖ చిత్ర కళాకారుడు, సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ తన ప్రత్యేకమైన కళ ద్వారా ఈ రోజు బడ్జెట్‌ను స్వాగతించారు. పూరీ బీచ్‌లో 4 టన్నుల ఇసుకను ఉపయోగించి 2025 బడ్జెట్‌ను వర్ణించే అద్భుతమైన కళాఖండాన్ని అతను రూపొందించాడు. దానిపై 'వెల్‌కమ్ యూనియన్ బడ్జెట్ 2025' అంటూ ఇసుకతో అద్భుతంగా లిఖించాడు. భారతదేశానికి చెందిన ప్రఖ్యాత పద్మశ్రీ అవార్డు పొందిన సైకత శిల్పి అయిన పట్నాయక్ ఈ సందర్భంగా వేసిన బడ్జెట్ చిత్రం వెనుక ఓ సందేశం ఉందంటూ తన ఆలోచనను పంచుకున్నారు. అందరూ భారతీయులతో పాటు తాను కూడా యూనియన్ బడ్జెట్ 2025పై ఎన్నో ఆశలు పెట్టుకున్నానని చెప్పాడు. అందుకే తన కళా నైపుణ్యం ద్వారా ఈ బడ్జెట్‌ను స్వాగతించాలనుకున్నట్టుగా చెప్పారు. %పట్నాయక్ తన సృజనాత్మకతను ప్రదర్శించడమే కాకుండా, ఈ ముఖ్యమైన ఆర్థిక బడ్జెట్ వైపు దేశం, ప్రపంచం దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నించాడు. ఈ బడ్జెట్ పన్ను చెల్లింపుదారులకు, వ్యాపారాలకు మాత్రమే ముఖ్యమైనది కాదు, దేశ ఆర్థికాభివృద్ధిలో కొత్త మార్గాన్ని తెరవగలదని కూడా నిరూపించవచ్చు అని తెలియజేసే ప్రయత్నం చేశారు పట్నాయక్.

## చిరుతను పట్టుకుని గొంతునులిమి చంపేసిన గ్రామస్తులు.. షాకింగ్ వీడియో వైరల్

అక్కడున్న కొందరు వ్యక్తులు ఇదంతా తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు. అనంతరం సోషల్ మీడియాలో వీడియోను షేర్ చేయటంతో అది కాస్త వైరల్‌గా మారింది. చిరుతను గొంతు నొక్కి చంపడంపై నెటిజన్లు మండిపడ్డారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పలువురిపై దాడి చేసి గాయపరిచిన చిరుతపులిని స్థానికులు పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి గొంతుకోసి చంపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో అటవీశాఖ అధికారులు వారిపై చర్యలకు సిద్ధమయ్యారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని మహరాజ్‌గంజ్ జిల్లాలో చోటుచేసుకుంది. నౌతన్వా పోలీస్ స్టేషన్ పరిధిలోని చక్డా తోలా లాల్‌పూర్ గ్రామ సమీపంలో డిసెంబర్3న చిరుతపులి కనిపించగా, దానిని కొందరు యువకులు వెంబడించారు. దీంతో ఆ చిరుత రోహిన్ నదిలోకి దూకింది. కాగా, కొందరు యువకులు ఆ నదిలోకి దూకారు. వృద్ధాప్యం వల్ల అనారోగ్యంతో ఉన్న ఆ చిరుతను పట్టుకున్నారు. దానిని బయటకు తీసుకువచ్చారు. ఆ తర్వాత కొందరు యువకులు ఆ చిరుత గొంతు నొక్కి చంపేశారు.. అక్కడున్న కొందరు వ్యక్తులు ఇదంతా తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు. అనంతరం సోషల్ మీడియాలో వీడియోను షేర్ చేయటంతో అది కాస్త వైరల్‌గా మారింది. చిరుతను గొంతు నొక్కి చంపడంపై నెటిజన్లు మండిపడ్డారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో అటవీశాఖ అధికారులు స్పందించారు.

## పుణ్య స్నానానికి వెళ్లివస్తుండగా ఘోర ప్రమాదం.. ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు..!

అతివేగం ఐదుగురి ప్రాణాలు తీసింది. మరో నలుగురు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ముజఫర్‌పూర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. సదర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మధుబనిలోని నాలుగు లేన్ల జాతీయ రహదారిలో శనివారం ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ రైడర్‌ను కాపాడే క్రమంలో అతివేగంతో వెళ్తున్న స్కార్పియో కారు రోడ్డు డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది.

అతివేగం కారణంగా ఘోర ప్రమాదం జరిగింది. మహాకుంభం నుంచి తిరిగి వస్తున్న స్కార్పియో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం చెందారు. కాగా నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. స్కార్పియోలో మొత్తం తొమ్మిది మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లో స్కార్పియో బైక్ రైడర్‌ను కాపాడుతుండగా ప్రమాదానికి గురైంది. స్కార్పియో వాహనంలో ప్రయాణిస్తున్న వారందరూ నేపాల్ నివాసితులుగా పోలీసులు గుర్తించారు. అతివేగం కారణంగా ముజఫర్‌పూర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. సదర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మధుబనిలోని నాలుగు లేన్లలో శనివారం(ఫిబ్రవరి 1) ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ రైడర్‌ను కాపాడే క్రమంలో అతివేగంతో వెళ్తున్న స్కార్పియో కారు సడన్ బ్రేక్ వేయడంతో రోడ్డుపై బోల్తా పడింది. ఈ ఘటనలో 5 మంది అక్కడికక్కడే మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆ ప్రాంతమంతా రక్తసిక్తంగా మారిపోయింది. ప్రమాద బాధితులు నేపాల్‌కు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటన అనంతరం ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు స్థానికులతో కలసి సహాయకచర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎస్‌కేఎంసిహెచ్‌కు తరలించారు. ఎస్పీ రూరల్ విద్యాసాగర్, డీఎస్పీ నగర్ 2 వినీతా సిన్హా తమ బృందంతో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదంలో స్కార్పియో ధ్వంసమైంది. పోలీసుల సమాచారం ప్రకారం, నేపాల్‌లోని మోహతారి ప్రాంతానికి చెందిన తొమ్మిది మంది మహాకుంభంలో స్నానం చేసి ఇంటికి తిరిగి వస్తున్నారు. ఈ సమయంలో ఘటన జరిగినప్పుడు కొందరు బాలురు నాలుగు లేన్లలో బైక్‌లపై విన్యాసాలు చేస్తున్నారని స్థానికులు తెలిపారు. అదే సమయంలో, స్కార్పియో అతి వేగంతో ఎదురుగా వచ్చింది. బైక్‌పై వెళ్తున్న బాలురను కాపాడే క్రమంలో స్కార్పియో ముందుగా డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఇది చూసి స్టంట్ చేస్తున్న యువకుడు పారిపోయాడు. స్కార్పియో మూడు నాలుగు సార్లు బోల్తా పడడంతో వాహనంలో ప్రయాణిస్తున్న ఐదుగురు మృతి చెందారు. మృతి చెందిన వారిలో ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. మృతులను అర్చన ఠాకూర్, ఇందూ దేవి, మంతర్ణి దేవి, బాల్ కృష్ణ ఝాగా గుర్తించారు. గాయపడిన వారిలో మనోహర్ ఠాకూర్, సృష్టి ఠాకూర్, కామినీ ఝా, దేవతరణ్ దేవి ఉన్నారు.

నాలుగు లేన్ల జాతీయ రహదారిలో స్కార్పియో ప్రమాదానికి గురైందని డీఎస్పీ వినీతా సిన్హా తెలిపారు. వాహనంలో తొమ్మిది మంది ఉన్నారు. వారిలో ఐదుగురు మరణించారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన తర్వాత శబ్దం విని చుట్టుపక్కల ప్రజలు భయభ్రాంతులకు గురై పోలీసులకు సమాచారం అందించారు. క్షతగాత్రులను తరలించి ఆస్పత్రికి తరలించేందుకు ప్రజలు సహకరించారు. %ాఖవీజ౧%లో చేరిన నలుగురిలో ఒక చిన్నారి కూడా ఉంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ప్రమాదం సమయంలో వాహనంలోని ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోకపోవడంతో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని పోలీసులు చెబుతున్నారు.

# గృహాలకు ఉచిత విద్యుత్ పథకానికి విశేష స్పందన.. 1.45 కోట్ల మంది రిజిస్ట్రేషన్..

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి విశేష స్పందన లభిస్తోంది. మన దేశంలోని పౌరుల ఇళ్ళకు ఉచిత విద్యుత్ ను అందించేందుకు ప్రవేశ పెట్టిన పథకం. ఈ పథకాన్ని ఫిబ్రవరి 15, 2024న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ పథకంతో దేశంలో కోటి ఇళ్లలో సౌర ఫలకాలను అమర్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. అప్పుడు ప్రభుత్వం విద్యుత్ కోసం చేస్తున్న ఖర్చు ఏడాదికి సుమారు 75,000 కోట్ల రూపాయలు అదా అవుతుందని కేంద్ర మంత్రి శ్రీపాద్ నాయక్ వెల్లడించారు. %ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఇళ్ళపై, తమ పైకప్పులపై సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీ అందించనున్నారు. సోలార్ ప్యానెళ్ల ఖర్చులో 40% వరకు సబ్సిడీ ఇస్తున్నారు. ఈ పథకం గురించి కేంద్ర మంత్రి శ్రీపాద్ నాయక్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ దేశంలో దాదాపు 1.45 కోట్ల రిజిస్ట్రేషన్‌లు జరిగాయని, 6.34 లక్షల ఇన్‌స్టాలేషన్‌లు పూర్తయ్యాయని పార్లమెంటులో ఒక ప్రకటనలో తెలిపారు. 75,021 కోట్ల బడ్జెట్‌తో 2027 ఆర్థిక సంవత్సరం నాటికి రెసిడెన్షియల్ సెక్టార్‌లో 1 కోటి రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టలేషన్‌లను సాధించడం ఈ పథకం లక్ష్యమని వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ పథకం మొదలు పెట్టగా..కేవలం పది నెలల్లోనే ఏకంగా 1.45 కోట్ల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ పార్లమెంటుకు తెలిపారు. ఇలా రిజిస్ట్రేషన్ చేసుకున్న ధరఖాస్తుల్లో 26.38 లక్షల పరిశీలించినట్లు 6.34 లక్షల రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్‌లను పూర్తి చేసినట్లు కేంద్ర మంత్రి శ్రీపాద్ నాయక్ తెలిపారు. 3.66 లక్షల మంది దరఖాస్తుదారులకు సబ్సిడీ ఇచ్చారు. అంతేకాదు ఇక నుంచి క్రమం తప్పకుండా 15 నుంచి 21 రోజులలోపు విడుదల చేస్తామని కొత్త , పునరుత్పాదక ఇంధనం.. విద్యుత్ శాఖ మంత్రి తెలిపారు. అధికారిక సమాచారం



ప్రకారం, ఈ కార్యక్రమం కింద గుజరాత్‌లో గరిష్టంగా 2,86,545 సోలార్ ఇన్‌స్టాలేషన్‌లు జరిగాయి. 1,26,344 ఇన్‌స్టాలేషన్‌లతో మహారాష్ట్ర తర్వాతి స్థానంలో ఉండగా, 53,423 ఇన్‌స్టాలేషన్‌లతో ఉత్తరప్రదేశ్ మూడో స్థానంలో ఉంది. ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేసే మార్గంలో ఏవైనా సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో మంత్రిత్వ శాఖ %=జుజ%, డిస్కమ్‌లు , విక్రేతలతో సహా అన్ని వాటాదారులతో భాగస్వామ్యం కలిగి ఉందని నాయక్ చెప్పారు. ఈ పథకం కింద కేంద్రం ఒక్కో కిలోవాట్ కు రూ. 30 వేలు సబ్సిడీని ఇస్తుంది. రెండు కిలోవాట్లకు రూ. 60 వేలు, 3 కిలోవాట్లకు రూ. 78 వేలు రాయితీ ఇస్తుంది. అంటే 3 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ లను ఏర్పాటు చేసుకుంటే రూ. 1.45 లక్షలు ఖర్చు అవుతుంది. ఈ మొత్తంలో కేంద్ర ప్రభుత్వం రూ. 78 వేలు ఇస్తుంది.. మిగిలిన డబ్బులను బ్యాంకులు రుణంగా ఇస్తాయి.

# ప్రతి సంవత్సరం టిక్కెట్లపై రైల్వే ఎంత సబ్సిడీ ఇస్తుందో తెలుసా..


## లోక్‌సభలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటన

**న్యూఢిల్లీ:** ప్రతి టికెట్‌పై 46 శాతం రాయితీతో భారతీయ రైల్వే అన్ని వర్గాల ప్రయాణికులకు ప్రతి సంవత్సరం రూ. 56,993 కోట్ల మొత్తం సబ్సిడీని ఇస్తుందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. %భారతీయ రైల్వేలు ప్రతి సంవత్సరం అన్ని వర్గాల ప్రయాణికులకు మొత్తం రూ. 56,993 కోట్ల సబ్సిడీని అందజేస్తున్నాయి. ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పార్లమెంట్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రతి టికెట్‌పై రైల్వే దాదాపు 46 శాతం రాయితీ ఇస్తోందని తెలిపారు. రైల్వే టిక్కెట్లలో తగ్గింపుకు సంబంధించిన ప్రశ్నకు సమాధానంగా, అశ్విని వైష్ణవ్ సభలో మాట్లాడుతూ, భారతీయ రైల్వే ప్రతి సంవత్సరం అన్ని వర్గాల ప్రయాణీకులకు మొత్తం రూ. 56,993 కోట్ల సబ్సిడీని ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో ప్రతి టికెట్‌పై 46 శాతం తగ్గింపు ఇస్తారు. లోక్‌సభలో ఆయన సమాధానం ఇస్తూ.. టికెట్ ధర రూ. 100 అయితే రైల్వే శాఖ మాత్రం రూ. 54 మాత్రమే వసూలు చేస్తుందన్నారు. అంటే ప్రయాణీకుడికి 46 శాతం తగ్గింపు లభిస్తుందని స్పష్టం చేశారు. వేగవంతమైన రైలు సేవలకు సంబంధించిన మరో ప్రశ్నకు అశ్వని వైష్ణవ్ స్పందిస్తూ, రైల్వే ఇప్పటికే భుజ్ %-% అహ్మదాబాద్ మధ్య నమో భారత్ ర్యాపిడ్ రైల్ సేవను ప్రారంభించిందని, దాని మెరుగైన సేవ కారణంగా ప్రయాణీకులలో సంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. నమో భారత్ ర్యాపిడ్ రైలు భుజ్ %-% అహ్మదాబాద్ మధ్య 359 కిలోమీటర్ల దూరాన్ని 5 గంటల 45 నిమిషాల్లో అధిగమించడం ద్వారా ఇంటర్‌సిటీ కనెక్టివిటీని మెరుగుపరిచిందని రైల్వే మంత్రి తెలిపారు. నేటి అధునిక యుగంలో భారతీయ రైల్వే ఎలాంటి జాప్యం లేకుండా మెరుగైన సేవలు అందించడంతోపాటు ప్రజలకు మంచి సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తోందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్



తెలిపారు. సరసమైన ధరలో సులభమైన ప్రయాణాన్ని అందించడం ప్రభుత్వ మొదటి ప్రయత్నం అన్న ఆయన, అందుకే భారతీయ ప్రజలకు 46 శాతం సబ్సిడీతో సేవలు అందిస్తోందని వెల్లడించారు. అంతకుముందు, కేరళలో రైల్వే ప్రాజెక్టు కోసం భూసేకరణ నిరసిస్తూ ధర్నాకు కూర్చోవాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ భావించారు. థరూర్ నియోజకవర్గం తిరువనంతపురంలోని నెమోమ్ రైల్వే టెర్మినల్ ప్రాజెక్టుపై ఓ ప్రశ్నకు సమాధానంగా మంత్రి వైష్ణవ్ ఈ ప్రకటన చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో శశిథరూర్ ప్రాజెక్టు జాప్యం, నిధులు సరిపోవడంపై మాట్లాడారు. వైష్ణవ్ స్పందిస్తూ, పెద్ద నగరాలు, జంక్షన్‌లలో రద్దీని తగ్గించడం, కొత్త టెర్మినల్స్ నిర్మించడం, రాబోయే 50 ఏళ్ల డిమాండ్‌లు, అవసరాలకు అనుగుణంగా వాటి రూపకల్పనపై ఎక్కువ దృష్టి పెట్టడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని వైష్ణవ్ చెప్పారు.

# హరిద్వార్ వెళ్తున్నారా..? గంగాలో మునిగితే అంతే సంగతి..! పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏం చెబుతుందంటే..



కేవలం గంగాజలంతో స్నానం చేయడం వల్ల మన శరీరంలోని రోగాలు నయమవుతాయి.. క్యాన్సర్ వంటి వ్యాధులు కూడా నయమవుతాయని అన్నారు. అలాంటిది గంగాజలం తీసుకుని 10 ఏళ్ల తర్వాత తనిఖీ చేస్తే అందులో ఎలాంటి కల్మషం కనిపించదని చెబుతుంటారు. గంగాజలాల స్వచ్ఛతకు సంబంధించి బయటకు వస్తున్నదంతా..హరిద్వార్‌లోని గంగా జలం తాగడానికి పనికి రాదని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ) తెలిపింది. హరిద్వార్‌లోని గంగా నది నీటి నాణ్యత కేటగిరీ 'బి' స్థాయికి పడిపోయిందని ఉత్తరాఖండ్ కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. భక్తులు స్నానానికి మాత్రమే ఆ నీటిని వినియోగించుకోవచ్చని సూచించింది. ప్రతి నెల 8 ప్రాంతాల్లో పీసీబీ నీటి పరీక్షలు నిర్వహిస్తోంది. %ఖఖూజదీ% ప్రాంతీయ అధికారి రాజేంద్ర సింగ్ తెలిపిన వివరాల మేరకు.. ఉత్తరాఖండ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రతి నెలా ఉత్తరప్రదేశ్ సరిహద్దులో హరిద్వార్ చుట్టూ ఎనిమిది ప్రదేశాలలో గంగా జలాన్ని పరీక్షిస్తుంది. ఇటీవలి పరీక్షల్లో నవంబర్ నెలకు సంబంధించిన గంగా నది నీరు 'బి' కేటగిరీగా తేలింది. నది నీటిని ఐదు కేటగిరీలుగా విభజిస్తారు.

ఇందులో 'ఏ' అతి తక్కువ విషపూరితమైనది. అంటే క్రిమిసంహారక తర్వాత నీటిని తాగడానికి వనరుగా ఉపయోగించవచ్చు. ఇక 'ఇ' అత్యంత విషపూరితమైనది.

అధికారులు తెలిపిన వివరాల మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నీటి నాణ్యతను 5 కేటగిరీలుగా విభజించింది. నాలుగు పారామితుల కరిగిన ఆక్సిజన్, బయోలాజికల్ ఆక్సిజన్ మొత్తం కోలిఫాం బ్యాక్టీరియా) ఆధారంగా గంగా నది నీటి నాణ్యత 'బి' కేటగిరీలో ఉన్నట్లు గుర్తించారు. అంటే గంగా జలం స్నానానికి అనుకూలంగా ఉంటుంది. నీటి కాలుష్యంపై స్థానిక పూజారి ఉజ్వల్ పండిట్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. మానవ వ్యర్థాల వల్ల గంగాజల స్వచ్ఛత దెబ్బతింటుందని అన్నారు. కేవలం గంగాజలంతో స్నానం చేయడం వల్ల మన శరీరంలోని రోగాలు నయమవుతాయి.. క్యాన్సర్ వంటి వ్యాధులు కూడా నయమవుతాయని అన్నారు. అలాంటిది గంగాజలం తీసుకుని 10 ఏళ్ల తర్వాత తనిఖీ చేస్తే అందులో ఎలాంటి కల్మషం కనిపించదని చెబుతుంటారు. గంగాజలాల స్వచ్ఛతకు సంబంధించి బయటకు వస్తున్నదంతా మానవ వ్యర్థాల వల్లేనని, దానిని మనం మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# ఆఫీస్ స్పేస్‌లో రీట్స్‌దే హవా

- 526 మిలియన్ చదరపు అడుగులు సొంతం
- విలువ రూ.4.5 లక్షల కోట్లు: వెస్టియన్ తాజా నివేదిక



**న్యూఢిల్లీ :** దేశంలోని 7 ప్రధాన నగరాల్లో రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రీట్)లకు చెందిన ఆఫీస్ స్పేస్ 526 మిలియన్ చదరపు అడుగులుగా ఉన్నదని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ మంగళవారం తెలిపింది. 'రీట్స్: రీషేపింగ్ ఇండియాస్ కమర్షియల్ స్పేస్' పేరిట విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు వెల్లడించింది.
ఈ స్టాక్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్లుగా ప్రకటించింది. హైదరాబాద్, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, బెంగళూరు, చెన్నై, పుణె, కోల్‌కతా నగరాల్లో మొత్తం 884.1 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్-ఏ కార్యాలయ స్థలాలున్నాయని వెస్టియన్ డాటా చెప్తున్నది. ఇందులో రీట్స్‌కు చెందినదే 526.3 మిలియన్ చదరపు అడుగులని, దీని విలువ రూ.4.5 లక్షల కోట్లు అని స్పష్టం చేసింది. దీనిలో స్టాక్ మార్కెట్లలో నమోదైన రీట్స్‌ల్లో మూడింటికి చెందినదే 110.7 మిలియన్ చదరపు అడుగులుగా ఉందని వివరించింది.

**హైదరాబాద్ టాప్**

ఆయా నగరాలపరంగా చూస్తే.. హైదరాబాద్‌లోని మొత్తం ఆఫీస్ స్పేస్‌లో దాదాపు 74 శాతం రీట్స్ ఆధ్వర్యంలోని ఆఫీస్ స్పేసే కావడం గమనార్హం. అలాగే ముంబై, పుణెల్లోగల ఆఫీస్ స్పేస్‌లో రీట్స్‌కు చెందినదే 50 శాతం. అయితే ఈ విషయంలో 24 శాతంతో కోల్‌కతా ఆఖర్లో ఉన్నట్టు వెస్టియన్ తెలియజేసింది. ఇక ఈ ఏడు ప్రధాన నగరాల్లో రీట్స్‌కున్న ఆఫీస్ స్పేస్‌లో 60 శాతానికిపైగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లలోనే ఉన్నది. ఇదిలావుంటే భారతీయ రీట్ సంస్థల్లో 4 మాత్రమే స్టాక్ మార్కెట్లలో నమోదయ్యాయని, వీటి ఆధ్వర్యంలో అటు రిటైల్, ఇటు ఆఫీస్ మార్కెట్లలోని స్పేస్ 125 మిలియన్ చదరపు అడుగులని వెస్టియన్ ఈ సందర్భంగా తెలిపింది.
2014లో రీట్స్ మొదలు.
2019లో స్టాక్ మార్కెట్లలోకి.
ప్రస్తుతం 4 రీట్స్ ట్రేడ్ అవుతుండగా, వాటిలో బ్రూక్‌ఫీల్డ్ ఇండియా రియల్ ఎస్టేట్ ట్రస్ట్, ఎంబసీ ఆఫీస్ పార్క్స్ రీట్, మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్ రీట్, నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ ఉన్నాయి.
నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్‌కు రియల్ ఎస్టేట్ అసెట్స్ మాత్రమే ఉన్నాయి.

## వ్యాపారం


# వరుసగా నాలుగో రోజు.. లాభాల్లో ముగిసిన సూచీలు..



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, రియల్టీ స్టాక్స్ కొనుగోళ్లతో మార్కెట్లు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,036.22 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు ఒక్కసారిగా పడిపోయింది. తిరిగి కోలుకొని చివరకు లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 80,630.53 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 81,245.39 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 110.58 పాయింట్ల లాభంతో 80,956.33 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 10.30 పాయింట్లు పెరిగి 24,467.45 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,307 షేర్లు పురోగమించగా, 1,507 షేర్లు పతనమయ్యాయి. మరో 95 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. సెక్టోరల్ ఫ్రంట్‌లో ఆటో, ఎఫ్ఎంసీసీ ఒక్కొక్కటి 0.7శాతం క్షీణించగా.. ఐటీ, మీడియా ఒక్కొక్కటి 0.5 శాతం, రియాల్టీ, పీయూఎస్ బ్యాంక్ రంగాల షేర్లు 2శాతానికి పైగా లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం లాభపడగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది.

## క్రీడలు

# అడిలైడ్‌లో టీమిండియాను ఎదుర్కొనేందుకు సిద్ధం : ఆసిస్ స్పిన్నర్ నాథన్ లియాన్



ఆస్ట్రేలియాతో ఈ నెల 6 నుంచి అడిలైడ్ వేదికగా టీమిండియా రెండో టెస్ట్‌లో తలపడబోతున్నది. బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా ఇప్పటికే.. టీమిండియా 1-0 ఆధిక్యంలో నిలిచింది. పెర్త్ టెస్ట్‌లో టీమిండియా 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. డే నైట్ టెస్ట్‌కు ముందు సీనియర్ స్పిన్నర్ నాథన్ లియాన్ మాట్లాడాడు. టీమిండియాలో అందరూ స్టార్ ఆటగాళ్లే ఉన్నారన్నారని చెప్పాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు జస్ప్రీత్ బుమ్రా, విరాట్ కోహ్లీపై మాత్రమే కాకుండా భారత ఆటగాళ్లందరినీ ఎదుర్కొనేందుకు జట్టు సిద్ధమవుతుందని తెలిపాడు. భారత జట్టును చూస్తుంటే సూపర్ స్టార్ల సమూహంగా కనిపిస్తుందని.. క్రికెట్ జట్టుగా ఆడాల్సిన క్రీడ అని.. ఇందులో గెలవాలంటే అందరూ రాణించాల్సిందేనని చెప్పాడు. భారత్‌లో బుమ్రాతో పాటు మరికొందరు అసాధారణ ఆటగాళ్లు ఉన్నారన్నాడు. భారత జట్టును ప్రశంసిస్తూ.. భారత్‌లోని మిగతా ఆటగాళ్లు సైతం అద్భుతమైన ప్రతిభావంతులని.. జట్టు గొప్పగా ఉందని పేర్కొన్నాడు. తాము ఏ ఒక్క ఆటగాడిపై దృష్టి పెట్టబోడవడం లేదన్నాడు. మైదానంలోకి దిగబోయే ప్రతి భారతీయ ఆటగాడిపై గౌరవం ఉంటుందని.. దాని అర్థం తాము పోటీ ఇవ్వమని అర్థం కాదని.. కానీ, మా పద్ధతిలో క్రికెట్ ఆడాలని అనుకుంటున్నామని.. గొప్ప జట్టుకు గట్టి పోటీ ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పాడు. తొలి టెస్ట్‌లో ఆఫ్ స్పిన్నర్‌కు తుది జట్టులో చోటు దక్కలేదు. అతని స్థానంలో వాషింగ్టన్ సుందర్‌కు తాత్కాలిక కెప్టెన్ బుమ్రా అవకాశం ఇచ్చాడు. ఈ నిర్ణయంపై తనకు షాక్ ఇచ్చిందని ఆస్ట్రేలియా స్పిన్నర్ చెప్పాడు. ఎవరు మైదానంలోకి వచ్చిన అది మంచి సవాల్‌గానే ఉంటుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్‌రెడ్డి గురించి మాట్లాడుతూ.. లియాన్ బౌలింగ్‌ను నితీశ్ రెడ్డి ఎదుర్కొన్నాడు. అయితే, అతని బ్యాటింగ్ చూసి ఆశ్చర్య పోలేదని.. అతను ఫోర్లు బాదేందుకు ప్రయత్నిస్తున్నాడని.. దాంతో తనకు వికెట్లు తీసేందుకు అవకాశం ఉందని చెప్పాడు. భవిష్యత్‌లోనే ఇలాంటి అవకాశాలు మరిన్ని వస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చాడు.

# దిగజారిన జైస్వాల్, విరాట్ కోహ్లీ ర్యాంకులు.. నెంబర్ వన్ బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా..!







ఐసీసీ టెస్ట్ ర్యాంకులను బుధవారం ప్రకటించింది. ఆస్ట్రేలియాపై సెంచరీలు చేసిన యశస్వీ జైస్వాల్‌తో పాటు విరాట్ కోహ్లీ ర్యాంకులు దిగజారాయి. జైస్వాల్ ర్యాంక్ నాల్గో స్థానానికి చేరగా.. విరాట్ కోహ్లీ ర్యాంక్ 14వ స్థానానికి పడిపోయింది. ఇక మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ నెంబర్ వన్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 1-0 తేడాతో ఆధిక్యంలో ఉన్నది. పెర్త్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. పెర్త్ టెస్ట్‌లో యశస్వీ జైస్వాల్ సెంచరీతో కదం తొక్కాడు. 22 ఏళ్ల బ్యాట్స్‌మెన్ రెండో ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, మూడు సిక్సర్ల సాయంతో 161 పరుగులు చేశాడు. టెస్ట్ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో జైస్వాల్ 825 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం సెకండ్ ప్లేస్‌కి హ్యారీ బ్రూక్ చేరుకున్నాడు. ఇక విరాట్ కోహ్లీ పెర్త్ టెస్ట్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 100 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 689 రేటింగ్ పాయింట్లతో 14వ స్థానానికి చేరుకున్నాడు.
పెర్త్ టెస్టులో రిషబ్ పంత్ బ్యాట్ రాణించలేకపోయాడు. తొలి ఇన్నింగ్స్‌లో 37 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం ఒక పరుగు మాత్రమే చేశాడు. అయితే, ర్యాంకింగ్‌లో ఎలాంటి ప్రభావం కనిపించలేదు. ప్రస్తుతం 736 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం టాప్-10లో కేవలం కేవలం పంత్, జైస్వాల్ మాత్రమే ఉన్నారు.
ప్రస్తుతం టెస్ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ 895 పాయింట్లతో ఉన్నాడు. టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా నెంబర్ వన్‌గా కొనసాగుతుండగా.. రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా టాప్ 10లో ఉన్నారు. ఆస్ట్రేలియాతో ఆడిన తొలిమ్యాచ్‌లో బుమ్రా మొత్తం ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో అశ్విన్‌కు విశ్రాంతినిచ్చారు. అశ్విన్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. స్పిన్నర్ రవీంద్ర జడేజా ఒక స్థానం మెరుగుపరుచుకొని ఆరో స్థానానికి చేరుకున్నాడు.

# బాబోయ్.. ఇదేం భయంకర అడవిరా సామీ.. పుష్ప టీం కూడా కనిపెట్టలేని రహస్యాలేన్నో..!





ప్రపంచంలోనే అత్యంత రహస్యమైన, అంతుచిక్కని అరుపులు వినిపిస్తున్న ఈ అడవిలోంచి రాత్రుళ్లు భయంకరమైన అరుపులు, కేకలు వినిపిస్తాయట. కేవలం అరుపులు మాత్రమే కాదు..ఈ అడవిలోకి వెళ్లినవారు.. తమంతటే తామే ఆత్మహత్య చేసుకుని చనిపోతారని కూడా చెబుతుంటారు. బహుషా పుష్ప సినిమా బృందానికి కూడా ఈ అడవి గురించి తెలియదనుకుంటా.. అలాంటి అడవి గురించి ఇక్కడ తెలుసుకుందాం..

%ప్రపంచ వ్యాప్తంగా ఆధునీకరణ పేరిట అడవులు అంతరించి పోతున్నాయి. అయినప్పటికీ, ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అడవులు ఉన్నాయి. వాటిలో కొన్ని వింతైనవిగా ఉంటే, కొన్ని భయంకరమైన అడవులుగా ప్రసిద్ధి చెందాయి. కొన్ని అడవుల్లో అంతుచిక్కని మిస్టరీ దాగివుంటుంది. అలాంటిదే ప్రపంచంలోనే అతి భయంకరమైన, అత్యంత మిస్టీయస్ అడవి ఒకటి ఉంది. ఇది ఎంత భయంకరమైనది అంటే..ఈ అడవిలోకి వెళ్లినవారు.. తమంతటే తామే ఆత్మహత్య చేసుకుని చనిపోతారని కూడా చెబుతుంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఆధునీకరణ పేరిట అడవులు అంతరించి పోతున్నాయి. అయినప్పటికీ, ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అడవులు ఉన్నాయి. వాటిలో కొన్ని వింతైనవిగా ఉంటే, కొన్ని భయంకరమైన అడవులుగా ప్రసిద్ధి చెందాయి. కొన్ని అడవుల్లో అంతుచిక్కని మిస్టరీ దాగివుంటుంది. అలాంటిదే ప్రపంచంలోనే అతి భయంకరమైన, అత్యంత మిస్టీయస్ అడవి ఒకటి ఉంది. ఇది ఎంత భయంకరమైనది అంటే..ఈ అడవిలోకి వెళ్లినవారు.. తమంతటే తామే ఆత్మహత్య చేసుకుని చనిపోతారని కూడా చెబుతుంటారు.ఈ రహస్యమైన అడవిని ఆత్మాహుతి అడవి అంటారు. ఈ అడవి జపాన్‌లో ఉంది. ఈ అడవిలో తరచూ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఈ పచ్చటి అడవి చూసేందుకు అంతులేనిదిగా విస్తరించి ఉంది.. అడవిలోని నిశ్శబ్దం కూడా ఒక రకంగా భయపెడుతుంది.ఈ రహస్యమైన అడవిని ఆత్మాహుతి అడవి అంటారు. ఈ అడవి జపాన్‌లో ఉంది. ఈ అడవిలో తరచూ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఈ పచ్చటి అడవి చూసేందుకు అంతులేనిదిగా విస్తరించి ఉంది.. అడవిలోని నిశ్శబ్దం కూడా ఒక రకంగా భయపెడుతుంది.ఈ అడవికి వచ్చిన వేలాది మంది ఆత్మహత్యలు చేసుకున్నారని సమాచారం. అందుకే ఈ అడవిని దెయ్యాల అడవిగా పిలుస్తారు. ఈ అడవి టోక్యో నుండి రెండు గంటల దూరంలో ఉంది. ఈ అడవిలో దయ్యాలు ఉంటాయని చెబుతారు. ఈ దెయ్యాలు ఆత్మహత్యకు ప్రేరేపిస్తాయని చాలా మంది నమ్ముతారు. అందుకే ఈ అడవి సమీపంలోకి వెళ్లాలంటే కూడా భయంతో వణికిపోతారు.

ఈ అడవికి వచ్చిన వేలాది మంది ఆత్మహత్యలు చేసుకున్నారని సమాచారం. అందుకే ఈ అడవిని దెయ్యాల అడవిగా పిలుస్తారు. ఈ అడవి టోక్యో నుండి రెండు గంటల దూరంలో ఉంది. ఈ అడవిలో దయ్యాలు ఉంటాయని చెబుతారు. ఈ దెయ్యాలు ఆత్మహత్యకు ప్రేరేపిస్తాయని చాలా మంది నమ్ముతారు. అందుకే ఈ అడవి సమీపంలోకి వెళ్లాలంటే కూడా భయంతో వణికిపోతారు.మెక్సికో నగరానికి సమీపంలో ఉన్న ఈ ద్వీపంలోని చెట్లు వందలాది బొమ్మలు వేలాడదీసి ఉంటాయి. అక్కడి దృశ్యాలు చూసేందుకు గగుర్పాటు కలిగించేవిగా ఉంటాయి. ఈ ద్వీపంలో నివసించే..ఏకైక వ్యక్తి.. డాన్ జూలియన్ సంటానా కొన్ని సంవత్సరాల క్రితం అక్కడి కాలువలో ఒక అమ్మాయి మృతదేహాన్ని చూశాడట. అతను అదే నీటిలో తేలుతున్న ఒక బొమ్మను కూడా చూశాడట. ఇక 001లో తను కూడా చనిపోయాడని సమాచారం. మెక్సికో నగరానికి సమీపంలో ఉన్న ఈ ద్వీపంలోని చెట్లు వందలాది బొమ్మలు వేలాడదీసి ఉంటాయి. అక్కడి దృశ్యాలు చూసేందుకు గగుర్పాటు కలిగించేవిగా ఉంటాయి. ఈ ద్వీపంలో నివసించే..ఏకైక వ్యక్తి.. డాన్ జూలియన్ సంటానా కొన్ని సంవత్సరాల క్రితం అక్కడి కాలువలో ఒక అమ్మాయి మృతదేహాన్ని చూశాడట. అతను అదే నీటిలో తేలుతున్న ఒక బొమ్మను కూడా చూశాడట. ఇక 2001లో తను కూడా చనిపోయాడని సమాచారం.

ప్రపంచంలోని ఈ అత్యంత రహస్యమైన, భయానకమైన అడవిలోకి వెళ్లిన ప్రజలు తమంతట తామే ఆత్మహత్యలు చేసుకుంటారని చెబుతారు. ఇలాంటి మిస్టీరియస్ అడవి వెనుక రహస్యం ఇంకా వెలుగులోకి రాలేదు. అందుకే దీన్ని ప్రపంచంలోనే అత్యంత భయంకరమైన సూసైడ్ పాయింట్‌గా కూడా పిలుస్తారు. ఈ అడవి గురించి నిరంతరం పరిశోధనలు జరుపుతూనే ఉన్నారు పరిశోధకులు.

ప్రపంచంలోని ఈ అత్యంత రహస్యమైన, భయానకమైన అడవిలోకి వెళ్లిన ప్రజలు తమంతట తామే ఆత్మహత్యలు చేసుకుంటారని చెబుతారు. ఇలాంటి మిస్టీరియస్ అడవి వెనుక రహస్యం ఇంకా వెలుగులోకి రాలేదు. అందుకే దీన్ని ప్రపంచంలోనే అత్యంత భయంకరమైన సూసైడ్ పాయింట్‌గా కూడా పిలుస్తారు. ఈ అడవి గురించి నిరంతరం పరిశోధనలు జరుపుతూనే ఉన్నారు పరిశోధకులు.

# ట్రంప్ రాకతో దూసుకుపోతున్న క్రిప్టోకరెన్సీ.. లక్ష డాలర్లు దాటిన బిట్‌కాయిన్ విలువ



ట్రంప్ రాకతో దూసుకుపోతున్న క్రిప్టోకరెన్సీ.. లక్ష డాలర్లు దాటిన బిట్‌కాయిన్ విలువ100,000 పైన చేరుకుంది. అమెరికా కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక కావడం వల్ల బిట్ కాయిన్ బలం పుంజుకుంది.%దేశవ్యాప్తంగానే కాదు.. ప్రపంచవ్యాప్తంగా పుష్ప-2 సినీ ప్రపంచాన్ని దున్నేస్తూ దూసుకుపోతోంది. పుష్ప-2 ను 'ది రూలర్' క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన విషయం తెలిసిందే..! సినీ ప్రపంచంలో ఇది రూల్ చేస్తుంటే.. సరిగ్గా ఇదే సమయంలో 'క్రిప్టో' ప్రపంచంలో బిట్‌కాయిన్ రూల్ చేస్తోంది..! క్రిప్టో కరెన్సీలో రారాజుగా వెలుగొందుతున్న బిట్‌కాయిన్ విలువ తాజాగా లక్ష డాలర్ల స్థాయిని దాటి రికార్డు సృష్టించింది. క్రిప్టో ప్రపంచంలో 'ది రూలర్'గా ఎవరికీ అందనంత ఎత్తుకు చేరుకుంది.

క్రిప్టో కరెన్సీకి పూర్తి మద్దతు ప్రకటించిన డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోక ముందే ఇంత భారీగా పెరుగుదల నమోదు చేసుకున్న బిట్ కాయిన్, జనవరిలో ఆయన అధ్యక్ష బాధ్యతలు చేపట్టే సమయానికి 1.25 లక్షల డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది జూలై చివర్లో, డొనాల్డ్ ట్రంప్ నాష్‌విల్లే బిట్‌కాయిన్ కాన్ఫరెన్స్‌కు చేరుకున్నప్పుడు ప్రపంచానికి ఓ సందేశం ఇచ్చారు. తాను అధికారంలోకి రాగానే అమెరికాను ప్రపంచానికి క్రిప్టో రాజధానిగా మారుస్తానని చెప్పారు. ఆ ఒక్క రోజే బిట్‌కాయిన్ ధరలో 4 శాతం కంటే ఎక్కువ పెరిగి ధర 67 వేల డాలర్లకు చేరుకుంది.నవంబర్ మొదటి వారంలో అమెరికన్ ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పుడు, బిట్‌కాయిన్ ధర 67 నుండి 68 వేల డాలర్ల మధ్య ఉంది. అయితే ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ ధర ఇంత త్వరగా లక్ష డాలర్లు దాటుతుందని నాష్‌విల్లే సదస్సులోగానీ, అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన తర్వాత గానీ ఊహించలేదు. నవంబర్ 5 నుండి బిట్‌కాయిన్ ధర 50 శాతానికి పైగా పెరిగింది. ఏడాది క్రితం నాటి ధరతో పోల్చితే.. బిట్‌కాయిన్‌లో ఇన్వెస్ట్ చేసినవారు 145 శాతానికి పైగా సంపాదించారు. 7 శాతం కంటే ఎక్కువ పెరుగుదలతోవద్ద ప్రస్తుతం ట్రేడవుతోంది. ట్రేడింగ్ సెషన్‌లో బిట్‌కాయిన్ ధరలు గరిష్టంగా %వి%103,900.47కి చేరుకుంది. ఈ ట్రెండ్ చూస్తుంటే ఏ రకంగా చూసినా దీని ధర మరింత పెరిగే అవకాశం ఉందని క్రిప్టో మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. బిట్‌కాయిన్ ధర త్వరలో 1.25 లక్షల డాలర్లకు చేరుకోవచ్చని భావిస్తున్నారు. వచ్చే ఏడటాది జనవరి 20 తర్వాత బిట్‌కాయిన్ ఈ ధరకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. అప్పటికి డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. అలాగే క్రిప్టోకరెన్సీ, దాని మార్కెట్‌కు సంబంధించి కొన్ని సానుకూల ప్రకటనలు, నిర్ణయాలు కూడా తీసుకునే అవకాశం ఉంది. యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ కమిషన్ (%ూజుజ%)కు అధిపతిగా పాల్ ఆట్కిన్స్‌ను నియమించనున్నట్టు ట్రంప్ ఇప్పటికే సంకేతం ఇచ్చారు. ఆయన గతంలో %ూజుజ% కమిషనర్‌గా క్రిప్టో పాలసీ రూపకల్పనకు నాయకత్వం వహించారు. ప్రస్తుతం యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ కమిషన్‌కు నేతృత్వం వహిస్తున్న గ్యారీ గెన్స్‌లర్ కఠినమైన నిబంధనలు, స్క్రూటినీ అమలు చేస్తున్నారు. ట్రంప్ నాయకత్వం సరళీకృత విధానాలతో ముందుకెళ్లనుంది. అందుకే క్రిప్టో మార్కెట్ సానుకూలంగా స్పందిస్తోంది.డోనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి క్రిప్టో కరెన్సీకి అనుకూలంగా లేరు. ఆయన మొదటి పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో క్రిప్టో కరెన్సీని ఒక 'స్కామ్'గా అభివర్ణించారు. అయితే ట్రంప్ హయాంలో కార్పొరేట్ ట్యాక్స్ తగ్గించడం వల్ల మార్కెట్లో లిక్విడిటీ పెరిగి అది క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులను ప్రోత్సహించింది. తర్వాత క్రిప్టో ప్రపంచం సామర్థ్యాన్ని గ్రహించిన ట్రంప్.. తాజా ఎన్నికల ప్రచారంలో తనను తాను "క్రిప్టో-ఫ్రెండ్లీ"గా ప్రకటించుకోవడంతో పాటు అమెరికాను క్రిప్టో కరెన్సీకి రాజధానిగా మార్చుతానని ప్రకటించారు.

# బంగ్లాదేశ్ మరో ఆఫ్ఘనిస్తాన్ గా మారనుందా.. హసీనా స్వస్థలంలో ఫత్వా జారీ.. మహిళలు

బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం నుంచి మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి ఆ దేశంలో మైనారిటీలపై ముఖ్యంగా హిందువులపై జరుగుతున్న దాడుల ప్రతి ఒక్కరినీ దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయి. అయితే తాజా సంఘటనలతో బంగ్లాదేశ్ కూడా ఆఫ్ఘనిస్తాన్ బాటలో పనిస్తోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గోపాల్‌గంజ్ జిల్లాలోని గహర్దంగా ప్రాంతంలో మహిళలపై ఫత్వా జారీ చేశారు.

బంగ్లాదేశ్ మరో ఆఫ్ఘనిస్తాన్ గా మారనుందా.. హసీనా స్వస్థలంలో అఫ్ఘానిస్థాన్ బాటలో బంగ్లాదేశ్ పయనిస్తోందా? ఛాందసవాదుల చర్యలతో.. ఇటీవలి దాడులతో ఇప్పటికే ఆ ప్రశ్నను అనేక మంది లేవనెత్తారు. అందుకు సమాధానం ఇదితో అందు బంగ్లాదేశ్ గోపాల్‌గంజ్ జిల్లాలోని గహర్దంగా ప్రాంతంలో మహిళలపై ఫత్వా జారీ చేశారు చాందసవాదులు. అది కూడా గోపాల్‌గంజ్‌లోని షేక్ హసీనా ఇల్లు ఉన్న పరిసర ప్రాంతంలోనే.. బంగ్లాదేశ్‌కు



స్వాతంత్ర్యం తెచ్చి బంగాబంధుగా పిలువ బడే షేక్ ముజిబుర్ రెహమాన్ స్వస్థలంలో ఈ ఫత్వా జారీ అయింది.

బంగ్లాదేశ్‌లోని కరడుగట్టిన మత ఛాందస వాదులు మహిళలపై ఫత్వా జారీ చేశారు. ఈరోజు అంటే గురువారం నుంచి మహిళలు మార్కెట్‌కి వెళ్లవద్దు అంటూ నిషేధం విధించారు. అంతేకాదు బురఖా లేని స్త్రీలకు వస్తువులు అమ్మడం నిషేధం అని.. ఈ ప్రాంతంలో షరియా చట్టం అమలు కానుందని ప్రకటించారు. ప్రస్తుతం ఈ ఫత్వా ప్రస్తుతం సంచలనంగా మారింది.

బజార్‌లోకి వచ్చిన మత చాందసవాదులు బజార్‌లోకి మహిళలకు ప్రవేశం లేదని మైకులతో ప్రకటనలు చేస్తున్నారు. ఇక నుంచి మహిళ మార్కెట్‌కు వెళ్లి వస్తువులు కొనలేరు. మార్కెట్‌లోకి మహిళల ప్రవేశంపై నిషేధించబడింది. ఏదైనా అవసరమైతే బజారుకు ఇంటి మగవాళ్లే వెళ్ళాలని సూచించారు. మహిళలకు ఎటువంటి వస్తువులు విక్రయించవద్దని దుకాణదారులను కూడా హెచ్చరించారు. ఇప్పటికి ఈ గ్రామంలో మాత్రమే ఫత్వా జారీ చేసినట్టు.. క్రమంగా బంగ్లాదేశ్ మొత్తానికి ఫత్వానికి జారీ చేస్తామని కరడుగట్టినవారు హెచ్చరించారు

## అమెరికాలోని అట్లాంటాలో వెలసిన మహాలక్ష్మి అమ్మవారికి.. వేమూరు నుండి బ్రహ్మకమలాలు



%ఇందులో భాగంగానే అమెరికాలోని అట్లాంటాలో మహాలక్ష్మీ ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే అట్లాంటాలో వెలసిన అమ్మవారికి బాపట్ల జిల్లా నుంచి బ్రహ్మకమలాలు తరలించారు. పూర్తి వివరాల్లోకి వెళితే..అమెరికాలోని అట్లాంటాలో వెలసిన మహాలక్ష్మి అమ్మవారికి.. వేమూరు నుండి బ్రహ్మకమలాలు...గత కొంతకాలంగా విదేశాల్లో హిందూ దేవాలయాల నిర్మాణాలు శర వేగంగా జరుగుతున్నాయి. అమెరికాతో పాటు ఇతర దేశాల్లోనూ మన దేవుళ్లు, గుళ్లు పెద్ద సంఖ్యలో వెలుస్తున్నాయి. అమెరికాలోనే వివిధ రాష్ట్రాల్లోనూ మన సంస్కృతీ, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆలయాల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగానే అమెరికాలోని అట్లాంటాలో మహాలక్ష్మీ ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే అట్లాంటాలో వెలసిన అమ్మవారికి బాపట్ల జిల్లా నుంచి బ్రహ్మకమలాలు తరలించారు. పూర్తి వివరాల్లోకి వెళితే..అమెరికాలోని అట్లాంటాలో వెలసిన మహాలక్ష్మి అమ్మవారి అష్టోత్తరం చేసేందుకు బంగారు కమలం పూలు కావాలని దేవస్థానం ట్రస్ట్ నిర్ణయించింది. అయితే, వాటిని ఎక్కడ చేయించాలనే ఆలోచన వచ్చినప్పుడు బాపట్ల జిల్లా వేమూరులోని శిల్పుల చేత చేయిస్తే బాగుంటుందని అక్కడి వారు సలహా ఇచ్చారు. దీంతో దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు వేమూరులోని దేవమయాచార్య, నాగమయ్య నారాయణ శిల్పులు నిర్వహిస్తున్న సత్య శిల్పశాలకు వచ్చారు. 108 బ్రహ్మ కమలాలు తయారు చేయాలని ఆర్డర్ ఇచ్చారు. దీంతో ఇద్దరూ అత్యంత్య సుందరంగా 108 బ్రహ్మకమలాలను తయారు చేసి అట్లాంటా పంపించారు.ఒక్కోక్క పువ్వు 33 గ్రాముల చొప్పున మూడు కిలోల ఆరువందల గ్రాముల బంగారంతో 108 కమలం పువ్వులను తయారు చేశారు. ఇందుకోసం రెండు కోట్ల 25 లక్షల రూపాయలను ఖర్చు చేశారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుల సలహా మేరకు వాటిని అట్లాంటా పంపించారు. దేవాలయాల్లో బంగారు ఆభరణాలతో పాటు శిల్పాలను చెక్కడానికి అనేక శిల్ప శాలలు, ఎంతో కళనైపుణ్యం కలిగిన శిల్పకాళాకారులు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్నారు. వివిధ దేశాలకు ఇక్కడ నుండే ఆభరణాలను తయారు చేసి పంపిస్తుంటారు. తెనాలి అక్కల బ్రదర్స్ కూడా బంగారు ఆభరణాల తయారీలో ఎంతో ప్రసిద్ధి చెందారు. ఇందులో భాగంగానే సత్య శిల్పశాల మరోసారి అమ్మవారి బంగారు కమలాలను అత్యంత్య సుందరంగా చేసి ఈ ప్రాంతం పేరును సార్ధకం చేసుకున్నారని పలువురు అభినందనలు కురపిస్తున్నారు.

## యూనివర్సిటీ వీసీ రాజీనామా చేయాలని బంగ్లాదేశ్ విద్యార్థులు ఆందోళన.. అతని నేరం ఏమిటంటే..



బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు మాత్రమే హిందూ సన్యాసులను కూడా అరెస్ట్ చేస్తున్నారు. కృష్ణ దాస్ కేసు వాదించడానికి ఎవరినా లాయర్ వస్తే దాడులు తప్పవని ఇప్పటికే లాయర్స్ హెచ్చరిక జారీ చేయగా ఇప్పుడు రాడికల్ విద్యార్థుల వంతు వచ్చింది. యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ రాజీనామా చేయాలనే డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు రాజీమానా చేయమని గడువు ఇచ్చారు. యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థులు బైఠాయించి బైఠాయించారు. రాజీనామా చేయకుంటే యూనివర్సిటీలో చదువుతో పాటు ఎటువంటి కార్యకలాపాలు జరగనివ్వమని హెచ్చరించారు.బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న హింసకు యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి చెందుతోంది. ఇప్పటికే బ్రిటన్ , అమెరికా వంటి దేశాలు ఈ దాడులను ఖండిస్తున్నాయి. తమ దేశ పౌరులకు అనేక సూచనలు చేస్తున్నాయి. అయితే ఇప్పుడు కొంతమంది స్టూడెంట్స్ యూనివర్సిటీలో విధులను నిర్వహిస్తున్న వ్యక్తిని హిందువుగా పేర్కొంటూ.. వెంటనే రాజీనామా చేసి కళాశాలను విడిచి వెళ్ళమని డిమాండ్ చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా హిందువులను కొట్టడం, హిందూ ఆస్తులను ధ్వంసం చేయడం. దహనం వంటి అనేక సంఘటలు తెరపైకి వస్తున్నాయి. ఇప్పుడు విద్యార్థులంతా వైస్ ఛాన్సలర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అతని నేరం ఏమిటంటే అతను సనాతన ధర్మాన్ని ఆచరించే హిందువు.చిట్టగాంగ్‌లోని ప్రీమియర్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ రాజీనామా డిమాండ్ చేశారు. వైస్-ఛాన్సలర్ హిందూ మతం, ఇస్కాన్ ఆదర్శాలకు కట్టుబడి ఉన్నందున వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిట్టగాంగ్‌లోని ప్రీమియర్ యూనివర్శిటీలో వైస్ ఛాన్సలర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ స్టూడెంట్స్ నిరసనలు కొనసాగుతున్నాయి.

ప్రీమియర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అనుపమ్ సేన్. ప్రముఖ విద్యావేత్త. ఆయన రాజీనామాకు సమయం ఇచ్చారు. యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థులు బైఠాయించి.. రాజీనామా చేయకుంటే యూనివర్సిటీలో చదువుతో పాటు పనులన్నీ నిలిపివేస్తామని చెబుతున్నారు.

## అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరండి.. కెనడా ప్రధానికి ట్రంప్ చురకలు

లసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేస్తారా? లేదంటే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరుతారా? అంటూ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడోకు అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చురకలు అంటించారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్టు ట్రంప్ ఇటీవల ప్రకటించారు. దీంతో కలవరపాటుకు గురైన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో వెంటనే అమెరికాలో వాలిపోయి ట్రంప్‌కు చెందిన మార్-ఎ-లాగో రిసార్ట్‌లో ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడం చేయాలని, లేదంటే సుంకాలు పెంచాల్సి వస్తుందని ఈ సందర్భంగా ట్రూడోను ట్రంప్ హెచ్చరించారు. అంతేకాదు, ఈ విషయంలో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలని చురక అంటించారు. కాగా, ఈ భేటీపై ట్రంప్ స్పందిస్తూ.. చర్చలు ఫలవంతమైనట్టు చెప్పారు.